సాక్షి 24|7
కామారెడ్డి
గురువారం 4-1-2018

ఇంకొకరు..

- కామారెడ్డిలో మరో ఫైనాన్స్ వ్యాపారి దివాలా
- రూ. 1.91 కోట్లకు ఐపీ
- ఆందోళనలో బాధితులు
- పక్షం రోజుల్లో పట్టణంలో రెండో ఐపీ కేసు

సాక్షి, కామారెడ్డి:

జిల్లా కేంద్రమైన కామారెడ్డి పట్టణంలో మరో ఫైనాన్స్ వ్యాపారి దివాలా తీశాడు. తాను వ్యాపారాల్లో నష్టపోయానంటూ కామారెడ్డి సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఐపీ పిటిషన్ దాఖలు చేశాడు. 41 మందికి రూ.1.91 కోట్లు బాకీ ఉన్నట్టు పిటిషన్‌లో పేర్కొన్నట్టు తెలుస్తోంది.

భిక్కనూరుకు చెందిన సదరు వ్యాపారి.. కామారెడ్డి పట్టణంలోని జాతీయ రహదారికి సమీపంలో ఓ ఫైనాన్సును నిర్వహిస్తున్నాడు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. అయితే దివాలా తీస్తాడని, ఐపీ పెడతాడని ఎవరూ ఊహించలేదు. చివరకు ఐపీ బాట పట్టడంతో అతడి బాధితులు విస్తుపోతున్నారు. సరిగ్గా పక్షం రోజుల క్రితమే ఓ ఫైనాన్స్ వ్యాపారి రూ. 2.52 కోట్లకు ఐపీ పెట్టిన విషయం తెలిసిందే. ఆయన 57 మందికి బాకీ ఉన్నట్టు పేర్కొనగా.. తాజాగా ఐపీ పెట్టిన వ్యాపారి 41 మందికి రూ.1.91 కోట్లు ఇవ్వాల్సి ఉందని పేర్కొనడంతో స్థానికంగా వ్యాపార వర్గాల్లో ఆందోళన మొదలైంది. వ్యాపారులు వందలాది

- మిగతా 2లో.. ▸

సంతసం


పిల్లం అంగట్లో కలిసిన ఆత్మీయుల ముచ్చట్లు

ఆత్మీయతను పంచే అంగళ్లు

- ఆధునిక కాలంలోనూ తగ్గని ఆదరణ
- వస్తువుల కొనుగోలుకు సంతలకు వస్తున్న సమీప గ్రామాల ప్రజలు
- ఆత్మీయులను కలుసుకుని ముచ్చట్లు

గతంలో సరైన రవాణా సౌకర్యాలు లేని కాలంలో ఆత్మీయ కేంద్రాలుగా అంగళ్లు నిలిచేవి. సంతలకు వచ్చే జనం.. తమ వారి కోసం వేయి కళ్లతో వెతికేవారు. బంధువులు, స్నేహితులు కనిపించగానే ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని కుశల సమాచారం తెలుసుకునేవారు. కబుర్లు చెప్పుకుని, కాసేపటి తర్వాత భారమైన హృదయాలతో ఎవరి దారిన వారు వెళ్లిపోయేవారు.. కాలం మారింది.. ఆధునికత ప్రవేశించింది. ఈ ఆధునిక కాలంలోనూ సంతల ప్రాధాన్యత తగ్గలేదు. సరుకుల కోసం చుట్టు పక్కల గ్రామాలనుంచి సంతలకు వచ్చే ప్రజలు.. స్నేహితులు, బంధువులను కలుసుకుని కాసేపు సంతోషంగా గడుపుతున్నారు. అంగళ్లలో ముచ్చట్లపై ప్రత్యేక కథనం.. - సాక్షి, కామారెడ్డి

- వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో

సర్కారు బడి.. ఇక హైఫై

- ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వాలని నిర్ణయం
- జిల్లాలో 191 స్కూళ్ల ఎంపిక



సర్కారు బడులను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే డిజిటల్ తరగతులు ప్రారంభించిన విద్యాశాఖ.. ఇంటర్నెట్ సౌకర్యమూ కల్పించాలని నిర్ణయించింది. జిల్లాలో తొలివిడతలో 191 పాఠశాలల్లో వైఫై రూటర్ల ఏర్పాటు దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కో పాఠశాలకు సంబంధించి రూ. 2 వేల విలువైన వైఫై రూటర్లు డీఈవో కార్యాలయం నుంచి ఎంఈవో కార్యాలయాలకు చేరాయి. త్వరలోనే పాఠశాలల్లో సేవలు ప్రారంభించనున్నారు. - బీర్కూర్

- వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో ▸



ఇక ప్రభుత్వ బంకులు..!

- జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు
- శాఖ ఆర్థికస్థితి మెరుగు కోసం పెట్రోల్, డీజిల్ అమ్మకాలు
- మొదటగా జిల్లాకేంద్రంలో ఏర్పాటుకు నిర్ణయం
- కసరత్తు చేస్తున్న ఆ శాఖ అధికారులు


- ఇందూరు(నిజామాబాద్ అర్బన్)

- వివరాలు 2లో ▸

వక్ఫ్ భూముల పరిరక్షణకు చర్యలు

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశం

బోర్డులు తయారు చేయిస్తున్న అధికారులు


బాన్సువాడ సమీపంలోని వక్ఫ్‌భూమి

కబ్జా కోరల్లో ఉన్న వక్ఫ్ భూములను పరిరక్షించేందుకు సర్కారు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కామారెడ్డి జిల్లాలో వక్ఫ్‌భూముల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సత్యనారాయణ ఆదేశించారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

బాన్సువాడ:

రెవెన్యూ అధికారుల సర్వే ప్రకారం జిల్లాలో 1,080 ఎకరాల వక్ఫ్ భూమి ఉంది. అయితే వక్ఫ్ గెజిట్‌లో 1,192.24 ఎకరాల భూమి పేర్కొన్నారు. గెజిట్‌లో ఉన్న భూములకు, రెవెన్యూ సర్వేకు మధ్య 112.24 ఎకరాల తేడా రాగా.. దానిపై ప్రస్తుతం విచారణ

- మిగతా 2లో.. ▸

మనీ FOCUS
ఉపాధి కల్పన

- వివరాలు 11లో ▸

ఇక ప్రభుత్వ బంకులు..!

ఇందూరు(నిజామాబాద్ అర్బన్):

మనం ఇప్పటివరకు ప్రైవేట్ పెట్రోల్ బంకులనే చూశాం.. జిల్లాలో త్వర లోనే ప్రభుత్వ పెట్రోల్ బంకులు కూడా ఏర్పాటు కానున్నాయి. జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ ఆధ్వర్యంలో వీటిని ఏర్పాటు చేయనున్నారు. మొదటగా జిల్లా కేంద్రంలో ప్రారంభించి, ఇది విజయవంతమైతే డివిజన్ వారీగా ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు అధికారులు జిల్లాకేంద్రంలో స్థలాన్ని గుర్తించారు.

ప్రభుత్వ ఆదేశాలతో నాణ్యతతో కూడిన పెట్రోల్, డీజిల్ అందించడంతో పాటు తమ శాఖ ఆర్థికస్థితిని మెరుగు పర్చుకునేందుకు జిల్లా సివిల్ సప్లయి అధికారులు చర్యలు ప్రారంభించారు. ఈ మేరకు ఆ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో పెట్రోల్ బంకులను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఆ కసరత్తు ప్రారంభించారు. ఇండియన్ ఆయిల్ కంపెనీ సమన్వయంతో ఒప్పందం కూడా కుదుర్చుకున్నారు. మొదటగా జిల్లా కేంద్రంలో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన అధికారులు, దీనికి సంబంధించిన ఫైలును సిద్ధం చేసి ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి నుంచి అనుమతి కూడా తీసుకున్నారు. పెట్రోల్ బంకును ఏర్పాటు చేయడానికి జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ రూరల్ మండల కార్యాలయం దగ్గర్లోని ఇరిగేషన్‌కు చెందిన స్థలం అనువైనదిగా గుర్తించారు. ఈ మేరకు స్థలం ఇవ్వాలని ఇన్‌చార్జి కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు కొన్ని రోజుల క్రితం లేఖ రాసినప్పటికీ స్పందన రాలేదు. దీంతో బైపాస్ రోడ్డులో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ వద్ద స్థలం కేటాయిస్తే బాగుంటుందని, స్థలం విలువను కూడా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఇన్‌చార్జి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్థల ఎంపిక పూర్తి చేస్తే పనులు కూడా ప్రారంభించనున్నారు. రెండు నెలల్లో జిల్లా కేంద్రంలో ఒక ప్రభుత్వ పెట్రోల్ బంక్‌ను ప్రారంభించి, ఇది విజయవంతమైతే డివిజన్ వారీగా కూడా పెట్రోల్ బంకులను ప్రారంభించే ఆలోచనలో ఉన్నారు. 20వేల లీటర్ల కెపాసిటీతో ఈ పెట్రోల్ బంకులను స్థాపించనున్నారు.

ఆర్థిక బలోపేతం కోసం..

పౌర సరఫరాల కార్పొరేషన్‌ను ఆర్థికంగా బలోపేతం చేయడానికి జిల్లాలో ప్రభుత్వ పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ఆ శాఖాధికారులు నిర్ణయానికి వచ్చారు. ఇండియన్ ఆయిల్ కంపెనీ సహకారంతో ఏర్పాటు చేస్తుండగా, అందులో సిబ్బందిని కార్పొరేషన్ అధికారులే నియమించనున్నారు. పెట్రోల్, డీజిల్ అమ్మకాలపై వచ్చిన లాభాలతో శాఖను బలోపేతం చేసుకుంటే సిబ్బంది జీతభత్యాలు, ఇతర ఖర్చులు సులువుగా చెల్లించడానికి అవకాశంగా ఉంటుందని పెట్రోల్ బంకుల ఏర్పాటు చేయాలని భావించి నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ పెట్రోల్ బంకులు అందుబాటులోకి వస్తే తమకు కూడా నాణ్యమైన ఇంధనం లభిస్తుందని జిల్లా వాసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

త్వరలో ఏర్పాటు చేస్తాం...

శాఖ తరపున త్వరలో జిల్లాలో పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయ నున్నాం. ఇందుకు సంబంధించిన కసరత్తు జరుగుతోంది. ముందుగా జిల్లా కేంద్రంలో ఒక పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలిస్తున్నాం. స్థల ఎంపిక పూర్తి కాగానే పెట్రోల్ బంకును ప్రారంభించడానికి చర్యలు చేపడుతాం.

– హరికృష్ణ, డీఎం, సివిల్ సప్లయి కార్పొరేషన్

వక్ఫ్ భూముల పరిరక్షణకు చర్యలు

▸మొదటిపేజీ తరువాయి

జరుపుతున్నారు. రెవెన్యూ యంత్రాంగం చేసిన సర్వేలో జిల్లాలో 291 ఎకరాల భూమి ఇప్పటికే కబ్జాలో ఉన్నట్లు తేలింది. కామారెడ్డి డివిజన్‌లో 193 ఎకరాల వక్ఫ్ భూమి ఉండగా.. అందులో 127ఎకరాల భూమి కబ్జాకు గురైంది. బాన్సువాడ డివిజన్‌లో 643 ఎకరాల భూమి ఉండగా.. అందులో 155 ఎకరాలు, ఎల్లారెడ్డి డివిజన్‌లో 253 ఎకరాల భూమి ఉండగా.. అందులో 16 ఎకరాల భూమి కబ్జాకు గురైనట్లు సర్వేలో గుర్తించారు. వక్ఫ్ భూముల కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదులు రావడంతో ఆయన పూర్తిస్థాయి విచారణకు ఆదేశించారు. కొందరు ముతవల్లీలు రెవెన్యూ అధికారుల కళ్లు గప్పి సర్వే నెంబర్లను మార్చి, ఆ నెంబర్లకు అదనపు సంఖ్యలను జతపర్చి వక్ఫ్ భూమిని విక్రయించుకున్నట్లు తెలిసింది. బాన్సువాడ పట్టణంలోను సర్వే నెంబర్లను మార్చి, ప్లాట్లుగా తయారు చేస్తున్నట్లు తెలడంతో కలెక్టర్ స్పందించారు. ప్రస్తుతం వక్ఫ్ బోర్డు ఆధీనంలో ఉన్న భూములను పరిరక్షించేందుకు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 'ఈ భూమి వక్ఫ్ బోర్డుకు చెందినది' అంటూ హెచ్చరిక బోర్డులను తయారు చేయిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 418 హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో బాన్సువాడ డివిజన్‌లో 142, ఎల్లారెడ్డి డివిజన్‌లో 124, కామారెడ్డి డివిజన్‌లో 152 బోర్డులను ఏర్పాటు చేయనున్నారు. కలెక్టర్ ప్రత్యేక నిధుల ద్వారా వీటిని తయారు చేస్తున్నారు. కబ్జాదారులకు హెచ్చరిక నోటీసులను సైతం పంపనున్నారు.

అమ్మినా, కొన్నా శిక్షార్హులే..

వక్ఫ్‌బోర్డు భూములను పరిరక్షించడానికి చర్యలు తీసుకుంటున్నాం. దర్గాలు, మసీదులు, ఆషూర్‌ఖానాలు, శ్మశానవాటికలు, ఛిల్లాలకు సంబంధించిన భూములను వినియోగించుకోవడానికే ముతవల్లీలకు అధికారం ఉంది. అమ్ముకోవడానికి ఎలాంటి అధికారం లేదు. ఈ భూములను ఎవరైనా కొనుగోలు చేసినా శిక్షార్హులే.. వక్ఫ్ భూముల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం.

– ఎంఏ సాజిద్, జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్

ఇంకొకరు..

▸మొదటిపేజీ తరువాయి

ఫైనాన్సులతో కామారెడ్డిలో రికార్డు స్థాయిలో వ్యాపారం నిర్వహించారు. ఫైనాన్సు దందాకు తోడుగా రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్ ఇతరత రంగాల్లోనూ పెట్టుబడులు పెట్టినవారున్నారు. కొందరు ఉన్నత స్థాయికి ఎదగగా, మరికొందరు మధ్యలో బోల్తాపడుతున్నారు. ఫైనాన్సు మేనేజర్లు దివాలా తీస్తుండడంతో అందులో పెట్టుబడులు పెట్టిన వారు రోడ్డున పడాల్సి వస్తోంది. కొందరు వడ్డీ ఆశకు పోయి ఫైనాన్సుల్లో పెట్టుబడులు పెట్టి నష్టపోయి బోరుమంటున్నారు. కామారెడ్డి పట్టణంలో ఫైనాన్సు, చిట్టీలంటేనే వణికిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఫైనాన్స్ వ్యాపారాల్లో భాగస్వాములుగా ఉన్నవారు తమ వాటాలను ఇచ్చేయాలంటూ మేనేజర్ల వెంట పడుతున్నట్లు తెలిసింది.

కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడమే లక్ష్యం

• ఎల్లారెడ్డి నియోజకవర్గ నేత సుభాష్‌రెడ్డి

సాక్షి, కామారెడ్డి: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా తామంతా ఐక్యంగా పనిచేస్తామని ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం 'సాక్షి'తో మాట్లాడారు. తాను ఇప్పటి వరకు ఏ ఎన్నికల్లో పోటీ చేయలేదన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్టు ఇచ్చినా అందరం కలిసి పార్టీని గెలిపించుకుంటామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతల్లో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

పేకాడుతున్న ఏడుగురి అరెస్టు

భిక్కనూరు: జంగంపల్లి గ్రామంలో పేకాడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై రాజుగౌడ్ బుధవారం తెలిపారు. గ్రామ శివారులో పేకాడుతున్నట్లు సమాచారం అందిందని, అక్కడికి వెళ్లి దాడి చేయగా పేకాడుతూ ఏడుగురు పట్టుబడ్డారని పేర్కొన్నారు. వారి వద్దనుంచి రూ.7,760 నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

7న పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక



సమావేశంలో మాట్లాడుతున్న పద్మశాలి సంఘం ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం(నిజామాబాద్ అర్బన్): జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో గల విజయలక్ష్మి గార్డెన్స్‌లో ఈనెల 7న పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు త్రివేణి గంగాధర్ తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడా రు. వధూవరుల పరిచయ వేదికకు అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు సుంకర్ వార్ ఎం.శ్రీధర్, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, రాష్ట్ర అధ్యక్షుడు మ్యాడం బాబురావు, డాక్టర్ కేశవులు ముఖ్యఅతిథులు హాజరవుతున్నారని తెలిపారు. పరిచయ వేదికలో అబ్బాయి, అమ్మాయిల పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు రవికుమార్, గంట్యాల గణేశ్, ఆడెపు రాజన్న, మద్ద అబ్బన్న, రాంబత్రి భూమయ్య, శ్వేర్ల దయానంద్ పాల్గొన్నారు.

మంత్రికి టీఎన్జీవోస్ నాయకుల సన్మానం



మంత్రి పోచారంను సన్మానిస్తున్న నాయకులు

నిజామాబాద్‌నాగారం (నిజామాబాద్‌అర్బన్): రాష్ట్ర ప్రభుత్వం జనవరి ఒకటి నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వ్యవసాయ రం గానికి నిరంతర విద్యుత్ సరఫరాను హర్షిస్తూ బుధవారం జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించారు. జిల్లా కేంద్రంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి చేతుల మీదుగా టీఎన్జీవోస్ డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. అనంతరం మంత్రిని వారు సన్మానించారు.

ఫీజుల పెంపుపై రాద్ధాంతం సరికాదు

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్): ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను పది శాతం పెంచుకునే అవకాశాన్ని ప్రొఫెసర్ తిరుపతిరావు కమిషన్ కల్పించడంపై కొందరు రాద్ధాంతం చేస్తున్నారని, అది సరికాదని ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్ రావు పేర్కొన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఇరవై శాతం పెంచుకునే అవకాశం ఇవ్వాలని కోరగా పది శాతానికే కమిషన్ అంగీకరించిందన్నారు. సమావేశంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు జయసింహాగౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్, నర్సింహారావు, క్రాంతి, ధర్మరాజు పాల్గొన్నారు.

పద్మాజీవాడి పంచాయతీ కార్యదర్శిపై వేటు

సదాశివనగర్(ఎల్లారెడ్డి):

పద్మాజీవాడి పంచాయతీ కార్యదర్శి ఆర్.సౌజన్యపై బుధవారం సస్పెన్షన్ వేటు పడింది. పద్మాజీవాడి చౌరస్తా వద్ద డీటీసీపీ అనుమతి లేకుండా నేరుగా కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతి ఇవ్వడం, అలాగే ఇన్‌చార్జీగా పని చేస్తున్న కన్నాపూర్ గ్రామ పంచాయతీకి సంబంధించిన రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, పంచాయతీకి సంబంధించిన లెక్కలు తప్పుగా చూపడం వల్ల ఆమెను సస్పెండ్ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి రాములు తెలిపారు. మరోవైపు, ఆమెపై విధించిన సస్పెన్షన్ నుంచి తొలగించేందుకు అధికార పార్టీ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇప్పటికే కన్నాపూర్ సర్పంచ్ చెన్యా నాయక్ చెక్‌పవర్‌ను రద్దు చేసిన విషయం తెలిసిందే.

హాస్టల్ పైనుంచి దూకిన బాలిక


పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్సై

- త్రుటిలో తప్పిన ప్రమాదం
- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని
- ఘటనపై సిబ్బంది భిన్నాభిప్రాయాలు

రెంజల్(బోధన్): ఉపాధ్యాయులు ఇంటికి పంపడం లేదని మనస్తాపం చెందిన ఓ విద్యార్థిని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం భవనం పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటన బుధవారం రెంజల్‌లోని కేజీబీవీలో చోటు చేసుకుంది. వివరాలు.. ఎడపల్లి మండలం బాపూనగర్‌కు చెందిన శ్వేత రెంజల్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఏడో తరగతి చదువుతోంది. క్రిస్మస్ సెలవులకు ఇంటికి వెళ్లి గత నెల 29న పాఠశాలకు వచ్చిన శ్వేత.. మళ్లీ ఇంటికి వెళ్లేందుకు అనుమతి కోరింది. అందుకు ఉపాధ్యాయులు నిరాకరించారు. దీంతో ఆమె బుధవారం ఉదయం పాఠశాలకు వెళ్లకుండా హాస్టల్‌లోనే ఉండిపోయింది. శ్వేత తరగతి గదిలో లేని విషయాన్ని గమనించిన ఉపాధ్యాయులు డ్యూటీలో ఉన్న ఆయాను హాస్టల్‌కు పంపించారు. ఆయా వెళ్లే సరికి శ్వేత హాస్టల్ భవనం పైఅంతస్తుకి చేరుకుంది. గమనించిన ఆయా టీచర్లకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న ఉపాధ్యాయులు హాస్టల్ భవనం పైకి వెళ్లగానే శ్వేత రెండంతస్తుల భవనం పై నుంచి కిందకు దూకింది. కాలు విరగడంతో ఉపాధ్యాయులు 108 అంబులెన్స్‌లో జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆర్థోపెడిక్ విభాగంలో ఆమె చికిత్స పొందుతోంది. ఆస్పత్రి సూపరింటెండెంట్ రాములు బాలికకు స్కానింగ్, ఎక్స్‌రేలు చేయించి, ప్రమాదమేమీ లేదని నిర్ధారించారు. రెంజల్ ఇన్‌చార్జి ఎస్సై టాటాబాబు పాఠశాలకు చేరుకుని సీసీ పుటేజీలను పరిశీలించారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేపడతామన్నారు.

అనుమానాలెన్నో?

హాస్టల్ పైనుంచి బాలిక దూకిన వ్యవహారంపై భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే, బాలిక ఆత్మహత్య ప్రయత్నం చేసిందా.. లేక ఇంటికి వెళ్లిపోయే క్రమంలో భవనం పైనుంచి దూకిందా..? అనేది సందిగ్ధంగా మారింది. మూడ్రోజుల క్రితమే ఇంటి నుంచి వచ్చిన శ్వేత.. ఇంత తొందరగా తిరిగి ఇంటికి వెళ్తుందనే ప్రశ్న తలెత్తుతోంది. మరోవైపు, సిబ్బంది భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తుండడం అనుమానాలకు తావిస్తోంది. చలి జ్వరం వచ్చిందని ఎండలో కూర్చునేందుకు డాబా పైకి ఎక్కి ప్రమాదవశాత్తు జారి కింద పడిందని ఒకసారి.. ఇంటికి వెళతానంటే పంపక పోవడంతో బంగ్లాపై నుంచి దూకి పరారయ్యేందుకు యత్నించినట్లు మరోసారి చెప్పడంతో అసలేం జరిగిందనే దానిపై సందిగ్ధత నెలకొంది.

ఇది రెండో ఘటన..

కేజీబీవీలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేయడం ఇది రెండోసారి. శ్వేత భవనం పైనుంచి దూకడం స్థానికంగా కలకలం రేపింది. అయితే, గతంలోనూ ఇలాగే జరిగింది. మూడున్నరేళ్ల క్రితం ఇదే పాఠశాలలో చదువుతున్న ఓ బాలిక ఆత్మహత్యాయత్నం చేయగా, సిబ్బంది అసలు విషయం బయటకు పొక్కనీయలేదు. తాజాగా మరో ఘటన చోటు చేసుకోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు, పాఠశాలపై అధికారుల పర్యవేక్షణ కరువవడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వచ్చామా.. వెళ్లామా అనే ధోరణిలో పని చేస్తున్నారనే విమర్శలు అధికమవుతున్నాయి.

పై అధికారి మందలించాడని..

- కాంట్రాక్ట్ ఆపరేటర్ ఆత్మహత్య


మహేందర్ మృతదేహం

నిజాంసాగర్(జుక్కల్): పై అధికారి మందలించాడని మనస్తాపం చెందిన ఓ కాంట్రాక్ట్ ఆపరేటర్ మంగళవారం రాత్రి తన ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నిజాంసాగర్ ఇన్‌చార్జి ఎస్సై అంతిరెడ్డి కథనం మేరకు.. మండలంలోని అచ్చంపేట గ్రామానికి చెందిన బోయిని మహేందర్ (36), నిజామాబాద్ జిల్లా వర్ని మండలం కునిపూర్ సబ్‌స్టేషన్‌లో కాంట్రాక్ట్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే, విధులు సక్రమంగా నిర్వహించాలని ట్రాన్స్‌కో ఏఈ గోపి నాయక్ మంగళవారం గట్టిగా మందలించాడు. దీంతో కలత చెందిన మహేదర్ ఇంటికి వచ్చి అర్ధరాత్రి వేళ ఇంట్లోని దూలానికి ఉరేసుకున్నాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం బాన్సువాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పదో తరగతి విద్యార్థిని బలవన్మరణం

- కడుపు నొప్పి తాళలేక..


హారిక మృతదేహం

మాచారెడ్డి: కడుపునొప్పి భరించలేక పదో తరగతి విద్యార్థిని బలవన్మారణానికి పాల్పడింది. ఈ ఘటన మండలంలోని ఎల్లంపేటలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై కృష్ణమూర్తి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బుక్య హారిక (15) ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. కొంతకాలంగా ఆమె కడుపునొప్పితో బాధపడుతోంది. అయితే, నొప్పి మరింత ఎక్కువ కావడంతో బాధ భరించలేక తమ సొంత పొలంలోని చెట్టుకు చున్నీతో ఉరి వేసుకుంది. మృతదేహాన్ని కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించిన పోలీసులు.. కేసు నమోదు చేశారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఒకరికి రెండ్రోజుల జైలు

కామారెడ్డి క్రైం: డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన నిందితుడికి కామారెడ్డి కోర్టు రెండ్రోజుల జైలు, రూ.2 వేల జరిమానా విధించింది. వాహన తనిఖీలు చేస్తుండగా కామారెడ్డికి చెందిన సయ్యద్ అజీం మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడని ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్ తెలిపారు. దీంతో ఆయనను అదుపులోకి తీసుకొని మొబైల్ కోర్టు మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా, అతనికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించారు. వాహన తనిఖీలు విస్తృతంగా చేస్తున్నామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్ తెలిపారు.

విద్యుత్ స్తంభం పైనుంచి పడి ఒకరి మృతి


మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): భూంపల్లి శివారులోని విద్యుత్ స్తంభం పైనుంచి పడి ఓ యువకుడు మరణించాడు. స్థానికుల కథనం ప్రకారం.. కృష్ణా జిల్లాకు చెందిన సత్యనారాయణ(26) భూంపల్లిలో నివసిస్తూ కూలీగా పనిచేస్తున్నాడు. బుధవారం భూంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌కు సంబంధించిన విద్యుత్ వైర్లను సరిచేస్తుండగా స్తంభం పైనుంచి కింద పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే మరణించాడు. విద్యుదాఘాతానికి గురై కింద పడ్డాడా, పట్టుజారి కిందపడ్డాడా అన్నది తెలియాల్సి ఉందని ఎస్సై నాగరాజు తెలిపారు.

తప్పుడు ధ్రువపత్రాలతో పింఛన్ పొందుతున్న వ్యక్తి అరెస్టు

కామారెడ్డి క్రైం: తప్పుడు ధ్రువపత్రాలను సమర్పించి గీత కార్మిక పెన్షన్ తీసుకుంటున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించిన కామారెడ్డి రూరల్ సీఐ భిక్షపతి బుధవారం విలేకరులకు వెల్లడించారు. కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ భర్త కుమార్‌గౌడ్ ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తూ, తన వయస్సు ఎక్కువగా చూపించే ధ్రువపత్రాలు సమర్పించి పింఛన్ పొందుతున్నాడు. దీనిపై ఫిర్యాదులు రాగా దర్యాప్తు చేసి, నిందితుడిపై చీటింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు అతడ్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఘరానా మోసగాడి ఆటకట్టు!


వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై, వెనుక నిందితుడు

- ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు టోకరా
- పలువురి నుంచి డబ్బు వసూలు
- తర్వాత ముఖం చాటేసిన నిందితుడు
- ఆపదలో ఆదుకున్న వారినీ వదలని వైనం

రామారెడ్డి(ఎల్లారెడ్డి): ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసగిస్తున్న ఘరానా మోసగాడ్ని రామారెడ్డి పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఎస్సై వినయ్‌కుమార్ కథనం ప్రకారం.. రామారెడ్డి మండలం రెడ్డిపేట గ్రామానికి చెందిన గడ్డిల భైరయ్య (30) ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుంచి డబ్బు వసూలు చేసి, టోకరా వేస్తున్నాడు. తనకు రాజకీయ నాయకులు, అధికారులతో పరిచయాలు ఉన్నాయంటూ నిరుద్యోగులను మోసగిస్తున్నాడు. ఇలాగే, ఉద్యోగం పేరిట రామారెడ్డికి చెందిన మొరె విజయ్‌కుమార్ నుంచి రూ.25 వేలు వసూలు చేశాడు. మూడు నెలల తర్వాత మరో రూ.25 వేలు తన ఖాతాలో వేయాలని చెప్పడంతో అనుమానం వచ్చిన విజయ్‌కుమార్ రామారెడ్డి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడ్ని పట్టుకొని, ఆరా తీశారు.

పలు కేసుల్లో నిందితుడు..

భైరయ్య గతంలో ఇలాగే పలు మోసాలకు పాల్పడినట్లుగా తెలిసింది. తన సోదరి ఆపదలో ఉన్నప్పుడు రక్తదానం చేసిన కాపాడిన ఇద్దరు యువకులను కూడా ఇలాగే మోసగించాడు. రక్తదానం చేసిన మీ రుణం తీర్చుకుంటానని చెప్పి, ఉద్యోగాల పేరిట వారి నుంచి రూ.10 వేల చొప్పున వసూలు చేసి ముఖం చాటేశాడు. కామారెడ్డిలో పోలీసుగా నటించి డబ్బులు వసూలు చేసిన కేసులో భైరయ్య నిందితుడు. భిక్కనూర్, మాచారెడ్డి పోలీసుస్టేషన్‌లో అతడిపై ఆరు కేసులున్నాయి.

తాతే హంతకుడు


కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ

రాజంపేట: అల్లారుముద్దుగా ఆడించి, నీతి కథలు చెప్పిన తాతే.. క్షణికావేశంలో మనుమడిని దారుణంగా హతమార్చాడు. రాజంపేట మండలం ఆర్గొండ గ్రామంలో గత నెలలో జరిగిన విద్యార్థి అనుమానాస్పద మృతి కేసును ఛేదించిన పోలీసులు.. తాత వెంకట్ హంతకుడని తేల్చారు. భిక్కనూరు సీఐ కోటేశ్వర్ రావు, రాజంపేట ఎస్సై రవిగౌడ్ కథనం ప్రకారం.. ఆర్గొండలో గత నెల వడ్ల దేవేంద్రస్వామి (12) ఇంట్లో అనుమానాస్పద స్థితిలో ఉరేసుకొని మృతి చెందిన సంగతి తెలిసిందే. మృతదేహం నేలకు తాకుతూ ఉండగా, అది ఆత్మహత్యా, హత్యా అన్న కోణంలో పోలీసులు విచారించారు. పొలానికి వెళ్లిన దేవేంద్ర స్వామి హోంవర్క్ ఉందని ఇంటికి వచ్చాడు. అనంతరం టీవీ చూస్తూ కూర్చోగా తాత మందలించాడు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య గొడవకు దారి తీసింది. దీంతో తాత ఆవేశంతో దాడి చేయగా బాలుడు మృతి చెందాడు. దీంతో తాత ఉరి వేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు యత్నించి దొరికిపోయాడు. నిందితుడ్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

కారు బోల్తా.. ఒకరికి స్వల్ప గాయాలు



బోల్తా పడ్డ కారు

ఇందల్‌వాయి(నిజామాబాద్ రూరల్): జాతీయ రహదారిపై కారు బోల్తా పడిన ఘటనలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. బోధన్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఇందల్వాయి మండలం ఎత్తు తండా వద్ద బుధవారం ఉదయం బోల్తాపడింది. ఈ ఘటనలో కారు నడుపుతున్న బోధన్‌కు చెందిన నర్సరాజు స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డాడని స్థానికులు తెలిపారు.

58 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత


పట్టుకున్న బియ్యం, నిందితులతో పోలీసులు

బోధన్ టౌన్ (బోధన్): అక్రమంగా తరలిస్తున్న 58 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని బోధన్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. సీఐ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. హైదరాబాద్, నిజామాబాద్‌కు చెందిన రెండు బొలేరో వాహనాల్లో పీడీఎస్ బియ్యాన్ని బోధన్ మీదుగా మహారాష్ట్రలోని బిలోలికి తరలిస్తున్నారని పోలీసులకు సమాచారమందింది. దీంతో పట్టణంలోని బెల్లాల్ రోడ్డులో గల రైల్వేగేట్ వద్ద మాటు వేసిన పోలీసులు ఆ వాహనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. సివిల్ సప్లై అధికారులు శశిభూషణ్, వసంత సమక్షంలో పంచనామా చేసి, బియ్యాన్ని తరలిస్తున్న ఎస్కే సాజిద్, ముస్తాక్, సోమ మోహన్, జాఫర్‌లపై కేసు నమోదు చేశారు. పట్టుకున్న బియ్యాన్ని సీజ్ చేశామని తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

గుంటూరు వాతావరణం
గరిష్ఠం కనిష్ఠం
31.8/16.0°

నిజామాబాద్ వాతావరణం
గరిష్ఠం కనిష్ఠం
30.4° 14.9°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 డేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

ఫొటో, వీడియోగ్రఫీ

కామారెడ్డి	ఫోన్ నెంబర్
ఉమా	9848055488
సరస్వతి	9849324250
నవీన్	9397312123
ప్రశాంత్	9963584001
న్యూ జ్యోతి	8500401614
వాసు	9440378807
సాయి	9849207348
సాయిప్రభు	9849232620
శ్రీ సాయి	9866261699
మంజూ	9866262131
నితీన్	9951659594
వెన్నెల	9440024483
వాణి	9440828110
నటరాజ్	9989275581
ఇండియన్	9848923830
ఉదయ్	9440104047
సుస్వాగతం	9704275038
అనిల్	9397310334
జీనియస్	9908225065
ఓం సాయి	9866824959
వరలక్ష్మి	9441202939
తిరుమల	9000666577
అక్షయ్	9200008328
లహరి	9912383246
శ్రీనివాస	9440414247
న్యూ ఫ్యాషన్	9989173607
వైకేకే	9000003117
సాయి ప్రణీత్	9848590105
సిరివెన్నెల	9948780506
విజయలక్ష్మి	9603263225
వాసవీ	9949730386
మహావీర్	9440606177
రాజ్	9866516539
వెంకటేశ్వర	9032595702

ఎల్లారెడ్డి

భీమ్‌రావు	9441027884
వాసవి	9440573679
అక్బర్	9949871509
త్యార్ల ప్రసాద్	9440551545
కార్తీక్	9959504067

నందిపేట

సుధా	9912157590
శివమ్	9666788080
సెవన్ స్టార్	9912770070
రాజు	9059233386
రాము	9948930403
పాపులర్	9989814143
నవీన	9063912052
గణేష్	9030509431
బజ్జు	9666961138
జ్యోతి	9866775929

నిజామాబాద్

భవాని	99634 65531
మౌనిక	99495 33321
కలర్ ఫొటోగ్రఫీ	98664 97196
వంశీ స్టూడియో	99491 90000
రెయిన్‌బో	98488 57070
సాయిశ్రీ	94400 38144
జెఎస్ఆర్	94400 38125
జీఎంఎస్	92472 84144
వీడియోలైట్	98480 71715
బృందావన్	98480 16678
పూర్ణ	98660 68123
సతీష్	98669 70735
రాజా	90302 15425
మురళి	98491 05672
శ్రావణ్	98484 89986
నర్సారెడ్డి	90003 77707

బోధన్

రాము	97005 03050
భరత్	97056 96960
సోమ్ శంకర్	96400 12915
శ్రీకాంత్	95509 13885
సాయిలు	77939 28324
మురళి	770261 0556
మీరాబాయి	99599 22039
చంద్రకాంత్	99516 48024
బాలాజీ	98666 93024
భాను	9704742329
ఆశీశ్‌రెడ్డి	96662 30133
రవి	98669 49252
నరేందర్	97044 76692
భాగ్య	94902 09028
శోభన్	99483 15040
అబ్దుల్లా	81213 72848
ఆర్.కే. రుక్మోద్దిన్	96031 67524
ప్రకాష్	83412 20123

కేటరింగ్

నిజామాబాద్

విశ్వనాథ్	9704749552
చంద్రకాంత్	9866423383
మోహన్	9848135537
నరేందర్	9951200247
రాజు	9963991610
తిమ్మన్న	9848530412
తిరుపతి	9849437704
బాలాజీ	9849104870
వినోద్	9848054875
శ్రీవర్ష	9293111000
శ్రీ విజయలక్ష్మి	9949232575
లక్ష్మీకాంత్	9290991421
మహేశ్	9347399477
విజయ్‌కుమార్	9849028434
నాగరాజు	9848951310
సాయి	9989151306
సంతోష్	9297053597

డీజే సౌండ్స్..

నిజామాబాద్

శక్తి సౌండ్స్	9440397601
రాము సౌండ్స్	9705290195
థండర్ డీజే	9030580699
ఆర్ఎస్ సౌండ్	9989378618
అంబికా సౌండ్	9396430004
అల్ఫా సౌండ్	9440702014
శివాణి సౌండ్	9959966663
జ్యోతి ఎలక్ట్రికల్స్	9603712288
రామ్‌జీ డీజే	9032940406
సిటీ సౌండ్	9392534495
ఫైన్ సౌండ్	9848468691
ఫేమస్	9440438817
అఫ్రోజ్ సౌండ్	9440821727
మెగా సౌండ్	9849410400
భారత్ సౌండ్	9948511041
దేవి సౌండ్	9959527360

బోధన్

వాల్మీకి డీజే,	98489 87428
ఓం డీజే, అఖిల్	93933 34155
మాస్టర్ డీజే	93953 83330
సుమన్ డీజే	94403 91357
హనీ డీజే, నరేశ్	99484 38112
భరత్ డీజే	77994 42203
జల్లు డీజే	96667 58533

డిచ్‌పల్లి

ఎస్ఆర్ డీజే	9032713202
రాయల్ డీజే	8519960092
సెవెన్స్‌హిల్స్ డీజే	9908385387
ప్రసాద్ డీజే, ధర్పల్లి	9440899421

బ్యాండ్ మేళాలు, నాదస్వరం

కామారెడ్డి

బాబా	9948554121
నేషనల్	9397323234
హిందూస్తాన్	9848610915
వెంకటేశ్వర	9848307838
వెంకటేశ్వర	9397333369

ఎల్లారెడ్డి

మణికంఠ	8498985108
శ్రీను (గండిమాసానిపేట్)	9666960621

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – 10 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 55 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్ర దీపాలంకరణ – 240 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు..

దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు

సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు


అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....

గదుల కొరకు 08752–255503
ఈవో కార్యాలయం 255550
కార్యనిర్వహణాధికారి 255903
రైల్వేస్టేషన్ 255504
పోలీస్ స్టేషన్ 255120
వైశ్యసత్రం 255521
బ్రాహ్మణ సత్రం 255522






భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు





దోమకొండ: దోమకొండ నుంచి భిక్కనూర్ మండలం జంగంపల్లి వెళ్లే దారిలో బీటీ రోడ్డు పూర్తిగా కంకర తేలి ఉంది. దీంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సబ్‌స్టేషన్ పక్క నుంచి వెళ్లే ఈ దారిలో అధికారులు బీటీ రోడ్డుకు మరమ్మతు చేయాలని మండలవాసులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 94942 60200

పూలే బాటలో నడుద్దాం

- నియోజకవర్గంలో సావిత్రిబాయి పూలే జయంతి
- ఘనంగా నివాళులు అర్పించిన విద్యార్థులు వివిధ సంఘాలు



మున్సిపల్ కార్యాలయం ఎదుట సావిత్రి బాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న మహిళలు



రాజంపేటలో మాట్లాడుతున్న జేసీ సత్తయ్య



ఎస్‌వీవీ కళాశాలలో..



బీబీపేటలో..



భిక్కనూరులోని సౌత్ క్యాంపస్‌లో..



దోమకొండలోని గీర్వాణి కళాశాలలో..

న్యూస్ బాక్స్

అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వవిప్ సహాయం

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మండలం పాతరాజంపేటలో అగ్ని ప్రమాద బాధితులకు బుధవారం ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ తరుపున టీఆర్‌ఎస్ నాయకులు ఆర్థికసాయం అందించారు. రెండురోజుల క్రితం ఘనపురం రాజు, ఘనపురం రమేశ్‌కు చెందిన నివాసపు గుడిసెలు దగ్ధం అయ్యాయి. ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ స్పందించి టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షు డు పిప్పిరి ఆంజనేయులు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున అందజేశారు. సర్పంచ్ షేక్‌హైమద్, ఆత్మ కమిటీ చైర్మన్ బల్వంత్‌రావు, ఉపసర్పంచ్ లక్కాకుల నరేష్, అంజాగౌడ్, కిషన్ పాల్గొన్నారు.

రేపు కస్తూర్బా పాఠశాల ప్రారంభం

భిక్కనూరు: మండలంలోని రామేశ్వర్‌పల్లిలో కస్తూర్బా పాఠశాలను ఈనెల 5న ప్రారంభిస్తున్నట్లు టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బాణాల అమృత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన భిక్కనూరులో మాట్లాడుతూ పాఠశాల ప్రారంభానికి ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ హాజరవుతున్నాడన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



షబ్బీర్‌అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న రెడ్డి సంఘం నేతలు

మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్‌కు చెందిన రెడ్డి సంఘం నేతలు 30 మంది బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ షబ్బీర్‌అలీ నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం నేతలు రాజిరెడ్డి, పాపిరెడ్డి, గోపాల్‌రెడ్డి, మల్లారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ చేస్తున్న అనాలోచిత చర్యలకు విసిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు కిట్టు, మాధవరెడ్డి, మనోహర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, అంజల్‌రెడ్డి, భూంరెడ్డి, దుబ్బారెడ్డిలు ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

అయుత ధర్మదీక్ష పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టీఎస్‌సీపీఎస్ ఈయూ నాయకులు

కామారెడ్డి క్రైం: పాతపెన్షన్ సాధనే ధ్యేయంగా టీఎస్‌సీపీఎస్ ఈయూ ఆధ్వర్యంలో జనవరి 7న సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్‌లో తలపెట్టిన అయుత ధర్మదీక్ష పోస్టర్లను యూనియన్ జిల్లా నాయకులు బుధవారం కలెక్టరేట్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్ ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఎల్లారెడ్డి మాట్లాడుతు పాత పెన్షన్ విధానాన్ని సాధించేంత వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్, బీసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు చక్రధర్, లక్ష్మిపతి, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆదాయ వనరులను పెంపొందించుకోవాలి



మాచారెడ్డి: స్వయం సహాయక ప్రతినిధులు స్వయం ఉపాధితో ఆదాయ వనరులను సమకూర్చుకోవాలని డీఆర్‌డీవో చంద్రమోహన్ రెడ్డి సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సమాఖ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. ఎంపీడీవో లక్ష్మణ్, మహిళా సమాఖ్య ప్రతినిధులు ఉన్నారు.

మరుగుదొడ్డి మరమ్మతులకు చర్యలు



సర్పంచ్‌తో మాట్లాడుతున్న అధికారి రమేశ్‌బాబు

బీబీపేట: మండల కేంద్రంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రంలో మరుగుదొడ్డి లేక అవస్థలు పడుతున్న వైనాన్ని 'సాక్షి'లో గతేడాది డిసెంబర్ 25వ తేదీన ప్రచురించగా జిల్లా పశువైద్యాధికారి రమేశ్‌బాబు స్పందించారు. బుధవారం ఆయన పశువైద్య కేంద్రాన్ని సందర్శించి సర్పంచ్, పంచాయతీ సెక్రటరీతో మాట్లాడారు. వెంటనే మరుగుదొడ్డి నిర్మింపజేయాలని ఆదేశించారు. అలాగే నూతన భవనం కోసం ప్రతిపాదించామని మరో రెండు నెలల్లో పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఏ వెటర్నరీ అధికారి రమేశ్‌బాబు, పశు వైద్యురాలు హేమశ్రీ, బీబీపేట సర్పంచ్ గాడి లింగం, పంచాయతీ సెక్రటరి తిరుపతి రెడ్డి, రాము పాల్గొన్నారు.

సిద్ధరామేశ్వరాలయ హుండీ లెక్కింపు

– రూ.4,64,495 ఆదాయం

భిక్కనూరు: భిక్కనూరు సిద్ధరామేశ్వరాలయ హుండీని బుధవారం లెక్కించారు. హుండీ లెక్కింపులో రూ.4,64,495 ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఈవోలు గంగాధర్, ప్రభు, సిబ్బంది లక్ష్మణ్, సదాశివ మహంత్, ఫౌండర్ ట్రస్టీ ప్రభులింగప్ప, భక్తులు పాల్గొన్నారు.



హుండీ లెక్కింపులో పాల్గొన్న ఉద్యోగులు

టీమాస్ మండల కమిటీ

బీబీపేట: మండలంలోని బుధవారం నాడు టిమాస్ రాష్ట్ర వర్కింగ్ కమిటి సభ్యులు నాగేశ్వర్‌రావు, సిద్ధరాంల ఆధ్వర్యంలో బీబీపేట మండల కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. టీమాస్ సలహాదారులుగా నాగరాజుగౌడ్, కన్వీనర్‌గా సబిత, కో కన్వీనర్‌గా ప్రభాకర్, నాయకులుగా రాములు, జనార్ధన్, వెంకటస్వామి, శివానందం, భరత్ కుమార్, రాజు, లక్ష్మణ్, బాబు తదితరులను ఎన్నుకున్నామన్నారు.

యూజీసీ ఫెలోషిప్‌కు ఎల్లారెడ్డి విద్యార్థి ఎంపిక


యశోద

ఎల్లారెడ్డి: యూజీసీ నిర్వహించిన జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (జేఆర్ఎఫ్)కు ఎల్లారెడ్డికి చెందిన మంద్రు యశోద్ ఎంపికైందని ఆమె తల్లిదండ్రులు బుధవారం తెలిపారు. ప్రస్తుతం సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ తెలుగు చదువుతున్న యశోద.. యూజీసీ నెట్‌లో మెరుగైన ర్యాంకు సాధించిందని పేర్కొన్నారు. దీంతో ఆమె అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి అర్హత పొందడంతో పాటు ఫెలోషిప్‌లో రీసెర్చ్ చేసేందుకు గాను ప్రతి నెల రూ.30 వేల చొప్పున ఐదేళ్లు పొందేందుకు అర్హత సాధించినట్లు తెలిపారు. ఫెలోషిప్ సాధించిన యశోదను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, తెలుగు అధ్యాపకుడు అశోక్ మోరే అభినందనలు తెలిపారు.

మహిళలు ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవాలి

పెర్కిట్(ఆర్మూర్):

నేటి సమాజంలో మహిళలు ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందని డీఈవో నాంపల్లి రాజేశ్ పేర్కొన్నారు. మండలంలోని పెర్కిట్‌లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎంపిక చేసిన విద్యార్థినులకు, పీఈటీలకు తెలంగాణ షీ టీం ఆధ్వర్యంలో బుధవారం మార్షల్ ఆర్ట్స్‌పై శిక్షణ తరగతులను ప్రారంభించారు. డీఈవో మాట్లాడుతూ ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవడం ద్వారా మహిళలు దాడులను ప్రతిఘటించి తమను తాము రక్షించుకోవచ్చన్నారు. జిల్లాలోని 25 కేజీబీవీల నుంచి నలుగురు చొప్పున ఎంపిక చేసిన విద్యార్థినులకు, పీఈటీలకు మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణనిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మూడు రోజుల పాటు శిక్ష ణ తరగతులు కొనసాగుతాయని, శిక్షణ పొందిన వారు పాఠశాలలో మిగతా విద్యార్థులకు మెలకువలు నేర్పుతారని చెప్పారు. మున్సిపల్ చైర్ పర్సన్ స్వాతి సింగ్ బబ్లూ, వైస్ చైర్మన్ లింగా గౌడ్, గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి స్వర్ణలత, ఎంఈవో రాజ గంగారాం, కేజీబీవీ ప్రత్యేక అధికారి గంగామణి తదితరులు పాల్గొన్నారు.


మార్షల్ ఆర్ట్స్‌ను ప్రదర్శిస్తున్న షీ టీం సభ్యులు


పాఠశాలను పరిశీలిస్తున్న డీఈవో రాజేశ్

ఆవాసేతర పని ప్రాంత పాఠశాల ప్రారంభం

ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామంలో ఆవాసేతర పని ప్రాంత పాఠశాలను డీఈవో నాంపల్లి రాజేశ్ బుధవారం ప్రారంభించారు. గ్రామ పరిధిలో గల ఇటుక బట్టీలలో పని చేసే 72 మంది కార్మికుల పిల్లల కోసం పాఠశాలను ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రారంభం అనంతరం డీఈవో మాట్లాడుతూ విద్యా సంవత్సరం ముగింపు వరకు పాఠశాల నిరంతరంగా కొనసాగేలా చూడాలని ఎంఈవోను ఆదేశించారు. అనంతరం పిల్లలకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, పలకలు, పెన్నులు, నోటు పుస్తకాలను అందజేశారు. జీసీడీవో స్వర్ణలత, సర్పంచ్ మెట్టు నరేశ్, ఎంఈవో రాజ గంగారం, ఇస్సాపల్లి, రాంపూర్ పీఎస్ హెచ్‌ఎంలు లక్ష్మారెడ్డి, రాజ్‌కుమార్, ఇటుక బట్టీ నిర్వాహకులు బుజ్జి, లింగం, మల్లయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీలో మహిళా అధ్యాపకులకు సన్మానం

తెయూ(డిచ్‌పల్లి): సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని తెలంగాణ యూనివర్సిటీలో మహిళా అధ్యాపకులను బుధవారం బీసీ స్టేట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్ బోయపాటి శిరీష, ప్రొఫెసర్ నసీం, డాక్టర్ శోభలను వీసీ సాంబయ్య, రిజిస్ట్రార్ శివశంకర్ సత్కరించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ.. ఆధునిక భారతంలో ధ్రువతార సావిత్రిబాయి పూలే అని, చదువే అన్ని సమస్యలకు పరిష్కారమని చాటి చెప్పిన త్యాగశీలి అని కొనియాడారు. జేఏసీ కన్వీనర్ యెండల ప్రదీప్, అధ్యాపకులు పాల్గొన్నారు.


మహిళా అధ్యాపకులను సన్మానిస్తున్న వీసీ, రిజిస్ట్రార్

నీటి వాడకంపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్): 'నీటిని అత్యంత జాగ్రత్తగా వాడండి – మన భావితరాలను రక్షించండి' అంశంపై విద్యార్థులకు గురువారం నుంచి 10వ తేదీ లోపు చిత్రలేఖన పోటీలను నిర్వహించాలని డీఈవో రాజేశ్ ఆదేశించారు. పాఠశాల చిత్రలేఖన పోటీ–2017 కేవలం 6, 7, 8తరగతుల విద్యార్థులకు మాత్రమే నిర్వహించాలన్నారు. విద్యార్థికి ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఏ3, ఏ4 పేపర్ సైజులో రంగు పెన్సిళ్లు, వాటర్ కలర్స్‌ను ఉపయోగించవచ్చన్నారు. చిత్రం వేసిన పేపర్ వెనక భాగంలో విద్యార్థి పేరు, రూల్ నెంబర్, పాఠశాల పేరు, తల్లిదండ్రుల పేర్లు, జిల్లా పేరు, పాఠశాల ప్రధానోపాధ్యాయుని పేరు, టెలిఫోన్‌నెంబర్ ఉండాలని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి మూడు ఉత్తమ చిత్రలేఖనాలను సంబంధిత హెచ్‌ఎం ఎంపిక చేయాలని సూచించారు. అందరి పేర్లు, తరగతితో కూడిన పట్టికతో సహా ప్రాంతీయ సంచాలకులు, కేంద్రీయ భూగర్భ జలబోర్డు, జలవనరుల మంత్రిత్వశాఖ, బండ్లగూడ, హైదరాబాద్–50068కు 11వ తేదీలోపు పంపించాలని ఆయన కోరారు. మరింత సమాచారం కోసం www.cgwb.gov.inను సంప్రదించవచ్చు.

కామారెడ్డి జిల్లా జట్టు విజయం

కామారెడ్డిటౌన్/నిజామాబాద్ స్పోర్ట్స్: నిజామాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్‌సీఏ టీటీఎల్ రామాస్వామి వెంకటస్వామి మెమోరియల్ టీ–20 క్రికెట్ టోర్నీ బుధవారం నగరంలోని రాజారాం స్టేడియంలో ప్రారంభమైంది. తొలిరోజు కామారెడ్డి–సిద్దిపేట జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కామారెడ్డి విజయం సాధించింది. 20 ఓవర్లలో సిద్దిపేట 162 పరుగులు చేయగా, కామారెడ్డి జట్టు 19.2 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. అరవింద్ (62 బంతుల్లో 93 నాటౌట్) జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. అతడికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కింద అతడికి రూ.వెయ్యి చెక్కును నిర్వాహకులు అందజేశారు. తర్వాత జరిగే లీగ్ మ్యాచ్‌లో మేడ్చల్ జిల్లా కామారెడ్డి టుతో తలపడుతుందని ఆ జిల్లా సమన్వయకర్త మోజాంఅలీఖాన్, కోచ్ రామకృష్ణ తెలిపారు.


మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అందజేస్తున్న నిర్వాహకులు

బీసీ బాలుర హాస్టల్ తనిఖీ



బీర్కూర్: మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతీ గృహాన్ని ఢిల్లీకి చెందిన డెవలప్‌మెంట్ రీసెర్చ్ సర్వీస్ ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్‌రెడ్డి తనిఖీ చేశారు. వసతీ గృహంలోని మౌలిక సౌకర్యాల వివరాలు నమోదు చేసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు అవుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఇంకా ఎలాంటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తే బాగుంటుందనే దానిపై ఆరా తీశారు. గాంధారి బీసీ బాలుర, బీర్కూర్, డిచ్‌పల్లి బీసీ బాలికల హాస్టళ్లను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. వార్డెన్ రాములు ఆయన వెంట ఉన్నారు.

నిజామాబాద్ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలి

నిజామాబాద్‌కల్చరల్(నిజామాబాద్‌అర్బన్): పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిజామాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి నోచుకోవడం లేదని దక్షిణ మధ్య రైల్వే జోనల్ అడ్వయిజరీ కమిటీ మెంబర్ జి.మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఇకనైన రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని ఆయన రాష్ట్రపత్రి, కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి శుక్రవారం నడిపే ముంబై–నిజామాబాద్ లోకమన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైలును కరీంనగర్ వరకు పొడిగించాలని ఆయన ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ నుంచి మన్మాడ్ వరకు ఎలక్ట్రికల్ లైను మంజూరైనా ఇంత వరకు పనుల ఊసే లేదన్నారు.

24న రైల్వే జీఎం రాక

ఈ నెల 24న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ నిజామాబాద్ రైల్వే స్టేషన్‌కు రానున్నట్లు మనోహర్‌రెడ్డి తెలిపారు. వార్షిక తనిఖీ కోసం రావాలని ఆయనను కోరగా, సానుకూలంగా స్పందించి స్టేషన్ తనిఖీకి వస్తున్నారని పేర్కొన్నారు. స్టేషన్‌లో వసతులతో పాటు కొత్త రైళ్లను నడపాలని కోరనున్నట్లు తెలిపారు.

ప్రిన్సిపల్స్ అసోసియేషన్ రాష్ట్ర పబ్లిసిటీ కార్యదర్శిగా షేక్ సలామ్

కామారెడ్డి క్రైం: ప్రిన్సిపల్స్ అసోసియేషన్ రాష్ట్ర పబ్లిసిటీ కార్యదర్శిగా కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల షేక్ సలామ్ నియమితులయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన జీజేఎల్‌ఏ సమావేశంలో ప్రిన్సిపల్‌తో పాటు కళాశాలకు చెందిన మరో లెక్చరర్ అలీమ్‌ను జీజేఎల్‌ఏ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నారని లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి తెలిపారు.

పింఛన్ల కోసం పోరాటం

దోమకొండలో..

దోమకొండ: మండలంలోని గొట్టిముక్కుల గ్రామస్తులు బుధవా రం పింఛన్ల కోసం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్ట డించారు. మూడు నెలలుగా తమకు పింఛన్లు అందడంలేదని వారు ఆ రోపించారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న ఎవరు పట్టించుకోవ డం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో పోస్టల్ అధికారు లు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. వెంటనే గ్రామంలోని అర్హులందరికి పింఛన్లు అం దించాలని డిమాండ్ చేస్తు ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్‌కు వినతిపత్రాన్ని అందించారు. వారికి సీఐ టీయూ నాయకులు నాగరపు ఎల్లయ్య మద్దతు తెలిపారు.



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న గొట్టిముక్కల గ్రామస్తులు

చింతమాన్‌పల్లిలో..

దోమకొండ(కామారెడ్డి): మండలంలోని చింతామాన్‌పల్లిలో బుధవారం ఆసరా పింఛన్‌ల కోసం వృద్ధులు ఆందోళన చేశారు. మూడు నెలల నుండి పింఛన్లు అందక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి నుండి పోస్ట్‌మాస్టర్ గ్రామానికి ఆలస్యంగా వస్తున్నాడని, సిగ్నల్స్ రావడం లేదంటు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది లకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయంలో జిల్లా అధికారులు గ్రామానికి మరొక పోస్టల్ అధికారిని పంపించి డబ్బులు అందేలా చూడాలని వారు ఈ సందర్భంగా కోరారు.


చింతమాన్ పల్లిలో ఆందోళన చేస్తున్న వృద్ధులు

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న డీఐవో చంద్రశేఖర్

తాడ్వాయి: ఎర్రపహాడ్ గ్రామంలో గల ప్రాథమి ఆరోగ్యకేంద్రాన్ని బుధవారం డీఐవో చంద్రశేఖర్ తనిఖీ చేశారు. ఆయన మాట్లాడు తూ హాస్పిటల్‌ను ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. గదులు శుభ్రంగా ఉంచడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది సకా లంలో వస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సకాలం లో హాజరై రోగులకు వైద్యసేవలను అందించాలన్నారు. అనంత రం హాస్పిటల్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆ యన వెంట ఎల్లారెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీందర్‌గౌడ్, రమే శ్, ఫార్మసిస్టు ప్రమోద్‌కుమార్, వైద్యసిబ్బంది ఉన్నారు.

డప్పు,చెప్పు వృత్తిదారులకు జీవనభృతి ఇవ్వాలి


పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న టీఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

కామారెడ్డిటౌన్(కామారెడ్డి): డప్పు,చెప్పు వృత్తిదారులకు జీవన భృతి రూ.2వేలు పెన్షన్ ఇవ్వాలని, ఎస్సీ వర్గీకరణ చేయాలని డి మాండ్ చేస్తూ టీఎమ్మార్పీఎస్ బుధవారం కామారెడ్డిలో ర్యాలీ ని ర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి కలెక్టర్ ధర్నా చౌక్‌కు చేరుకుని అక్కడ ధర్నా చేశారు. ఈ సందర్భం గా టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బలరాం మాట్లాడుతూ ఏబీసీ డీ వర్గీకరణ కోసం 20ఏళ్లుగా పోరాడుతున్న ప్రభుత్వాలు మోసా లు చేస్తున్నాయన్నారు. అలాగే డప్పు కొట్టుకుంటూ, చెప్పులు కు ట్టుకుంటూ దుర్భర స్థితిలో దళితులు ఉన్నారన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు తుకారం, బాలమణి, చందు, రామస్వా మి, కాశీరాం, శ్రీనివాస్, గంగాధర్, సురేశ్ నాయకులు పాల్గొన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా నాగరాజు

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): నాలుగో తరగతి కేంద్ర ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా కె.నాగరాజు ఎన్నికయ్యారు. ఈ మేరకు సెంట్ర ల్ యూనియన్ అధ్యక్షుడు, ఎలక్షన్ అధికారి ఉ పేందర్‌రెడ్డి నియామకపత్రం అందజేశారు. జి ల్లా వైద్యశాఖలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేస్తు న్న కె.నాగరాజు గతంలో యూనియన్‌లో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పదవి లభించింది.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

ఎడపల్లి(బోధన్): ప్రభుత్వ ఆస్పత్రుల్లో విధులు నిర్వహించే వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి వెంకట్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని ఆయన బుధవారం తనిఖీ చేశారు. వైద్య సిబ్బందికి, ఆస్పత్రికి సంబంధించిన పలు రికార్డులను ఆయన పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. అంతకు ముందు ఆయన మందుల నిల్వల గ ది, రోగుల గదులను పరిశీలించారు. మండలం లోని ఆరోగ్యకేంద్రాలను నిత్యం పర్యవేక్షించాల ని హెచ్‌ఈవో రాములును ఆదేశించారు. ఆస్ప త్రికి వచ్చే రోగులకు సరైన చికిత్సలు, మందుల ను పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రిపై నమ్మకం కల్గించాలన్నారు.

బహుజనులంతా సంఘటితమవ్వాలి

- హక్కుల రక్షణ కోసం పోరాడుదాం
- అంబేద్కర్,పూలే బాటలో నడుద్దాం
- శాతవాహన వర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత


సావిత్రిబాయి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

సాక్షి, కామారెడ్డి: పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో పౌర హక్కులకు రక్షణ లేకుండాపోయిందని, ప్రధానంగా బహు జనులు తీవ్ర అణిచివేతకు, వివక్షతకు గురవుతున్నారని శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత అన్నారు. సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా కా మారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద 60 ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమా నికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మొదట సావిత్రిబాయిపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. సామాజిక, సాంస్కృతిక విప్లవకారిని, రచయిత సావిత్రిబా యిపూలే చరిత్రను ప్రభుత్వాలు తొక్కిపెట్టాయని, ప్రభు త్వ మంత్రివర్గంలో మహిళకు స్థానం కల్పించలేదన్నారు.

ప్రభుత్వాలు విఫలం..

మహిళలపై హింసను నివారించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. స్త్రీలు ఎదుర్కొం టున్న సమస్యలను, హింసను చూసిన జ్యోతిబాపూలే తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి సమా జంలో అణిచివేతకు గురవుతున్న స్త్రీలకు చదువు నేర్పిం చమని ప్రోత్సహించారన్నారు. సమాజంలో అణిచివేతకు గురైన బహుజనులకు చదువు అందకుండా చేయడానికే ప్రభుత్వాలు పాఠశాలలను మూసివేస్తున్నాయని, ప్రైవేటు విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయడానికి ప్రోత్సహిస్తు న్నాయన్నారు. శాతవాహన యూనివర్సిటీలో మనుస్మృ తిని దహనం చేస్తే భారతమాతను దహనం చేసినట్టు తనపై కుట్రలకు తెరలేపారన్నారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ జి.జగన్నాథం, బహుజన ఐక్యవేదిక నాయకుడు క్యాతం సిద్దరాములు, బాంసెఫ్ జాతీయ కార్యవర్గ స భ్యుడు డి.చెన్నయ్య, నేతలు నరేందర్, బాబు, కొత్తపల్లి మల్లయ్య, గంగారాం, టీటీఎఫ్ వ్యవస్థాపకులు టి.హ న్మాండ్లు, సీపీఎం నేతలు చంద్రశేఖర్, సిద్దరాములు, సబిత, రేణుక, సీపీఐ నేతలు వీఎల్ నర్సింహారెడ్డి, దశరత్, బాల్‌రాజు, వీడీదాస్, ఉపాధ్యాయ సంఘాల నేతలు అంబీర్ మనోహర్, రాజన్న, వై.సత్యనారాయణ, విద్యార్థి సంఘాల నేతలు తదితరులున్నారు.

‘రెండున్నర ఎకరాల స్థలంపై హక్కు మాదే’


స్థలం తమదేనంటూ పత్రాలు చూపుతున్న బాధితులు

కామారెడ్డిటౌన్(కామారెడ్డి): కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మై దానంలోని రెండున్నర ఎకరాల భూమి తమదేనని లక్ష్మయ, భూ మయ్య, భారతి, రాజమణి, సులోచన, వెంకటస్వామి, మధుకు మార్, శ్రీనివాస్ తదితరులు తెలిపారు. మంగళవారం వారు ఆర్ అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాలను సృష్టించు కు ని స్థలాన్ని తీసుకోవాలని యత్నిస్తున్నారన్నారు. సర్వే నంబర్ 78 2లో అసలు పట్టాదారులు తామేనని ఆధారాలు ఉన్నాయన్నా రు. తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి ఆస్తులు చేరకూడదని తాము హై కో ర్టును ఆశ్రయించామని, స్టే తీసుకొన్నామన్నారు. తక్షణమే విచార ణ జరిపి న్యాయం చేయాలని కోరారు. స్వామి, లింగం ఉన్నారు.

టీ పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

కామారెడ్డి క్రైం(కా మారెడ్డి): టీ పీఆర్ టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండ ర్లను జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ శ్వేత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేసీ సత్తయ్య, డీఆర్‌డీఏ పీడీ చంద్రమోహన్‌రెడ్డి, సీపీవో శ్రీనివాస్, టీపీఆర్‌టీయూ ప్రతినిధులు అంబీర్ మనోహర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డెయిరీ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి): కామారెడ్డి డెయిరీ టెక్నాలజీ విద్యా ర్థులు 45 మంది వివిధ విభాగాల్లో జరిగిన పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చి 20 ఆటపోటీలు, సాంస్కృ తిక పోటీల్లో పాల్గొని 99 పతకాలు సాధించారు. డిసెంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ వెటర్నరీ కళాశాలలో జరిగిన యూని వర్సిటీ స్థాయి పోటీల్లో కామారెడ్డి డెయిరీ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చారు. బు ధవారం కళాశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.మ హేందర్ మాట్లాడుతూ తమ విద్యార్థుల ప్రతిభ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో ఛాంపియన్‌షిప్ ఎం.నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గాండ్ల తేలికుల సమావేశానికి తరలిరావాలి


మాట్లాడుతున్న కిషన్

సదాశివనగర్(ఎల్లారెడ్డి): బిక్కుంద మండల కేంద్రంలో ఈనెల 7న నిర్వ హించే జిల్లాస్థాయి గాండ్ల తేలికల సంఘం సమావేశానికి గాండ్ల తేలిక లు తరలిరావాలని తెలంగాణ గాం డ్ల తేలికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇందల్‌వాయి కిషన్, జిల్లా కా ర్యదర్శి గాండ్ల శంకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రం లో వారు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా నూ తన కమిటీని ఎన్నుకుంటామన్నారు.

సర్కారు స్కూళ్లకు ఇంటర్నెట్

■ కామారెడ్డి జిల్లాలో 191 బడుల ఎంపిక ■ మెరుగైన విద్యాబోధనకు అవకాశం ■ తీరనున్న వివరాల నమోదు సమస్య



బీర్కూర్: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పటికే డిజిటల్ క్లాసులను ప్రారంభించిన రాష్ట్రం ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి ఉచిత ఇంటర్నెట్ సౌకర్యాన్ని అందు బాటులోకి తెచ్చింది. దీంట్లో భాగంగా ఎంపిక చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు జియో నెట్‌వర్క్‌కు సంబంధించిన ఫ్రీ వైఫై సేవలను అందుబాటులోకి తెచ్చింది. జిల్లా విద్యాశాఖ అధికారులు ఆయా పాఠశాలలకు పంపిణీ చేయడానికి గాను జియోసిమ్, వైఫై రూటర్లను మండల విద్యావనరుల కేంద్రాలకు చేరవేశారు. దీంతో పాఠశాలలో ఆధునిక విద్యాబోధన అందుబాటులో రావడంతో పాటు ఉపాధ్యాయులకు పనిభారం తప్పనుంది.



ఎంఈవో ఆఫీసులో రూటర్ బాక్సులు


జిల్లాలో 191 పాఠశాలలకు..

కామారెడ్డి జిల్లాలోని 19 మండలాల్లో మొత్తం 732 ప్రాథమిక పాఠశాలలు, 222 ప్రాథమికోన్నత పాఠశాలలు, 302 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటితో పాటు 6 మోడల్ స్కూళ్లు, 19 కేజీబీవీలు ఉన్నాయి. అయితే మొదటి విడతగా జిల్లాలోని 302 ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య ఆధారంగా 191 పాఠశాలలను ఎంపిక చేశారు. రూ. 2 వేల విలువైన వైఫై యంత్రాలు డీఈవో కార్యాలయం నుంచి ఎంఈవో కార్యాలయాలకు చేరాయి.

వివరాలన్నీ ఇంటర్నెట్‌లో నిక్షిప్తం

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్ సేవలతో పాలన సులభం కానుంది. వివరాలన్నీ ఇంటర్నెట్‌లో నిక్షిప్తం చేయనున్నారు. పాఠశాలల్లో బోగస్ విద్యార్థుల గుర్తింపునకు విద్యాశాఖ చైల్డ్ ఇన్ఫో, శాలసిద్ధి, కులగణన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తోంది. విద్యార్థుల ఆధార్, సమగ్ర కుటుంబ సమాచారం నమోదు చేయడంలో ప్రధానోపాధ్యాయులు వ్యయప్రయాసలకు గురవుతున్నారు. పాఠశాలల్లో ఇంటర్నెట్ లేకపోవడంతో ప్రయివేట్ ఇంటర్నెట్ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో పనిభారం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయుల జీతభత్యాలు, శిక్షణ తరగతులు, ఫలితాలు, ఇతర ఫైళ్లు ఉన్నతాధికారులకు పంపడంలో ఎన్నో సమస్యలను అధికారులు ఎదుర్కొంటున్నారు. జియో వైఫైతో వీటన్నింటికి పరిష్కారం లభించనుంది.

ఇక డిజిటల్ తరగతులు

గతంలో డిజిటల్ తరగతులు ప్రారంభించినప్పటికీ ఇంటర్నెట్ కనెక్షన్ లేకపోవడంతో ఆశించిన మేరకు విద్యాబోధన జరగలేదు. డీటీహెచ్ ద్వారా మన టీవీ ద్వారా బోధన అందించడంతో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ప్రతి ఒక్కరికి డిజిటల్ ద్వారా బోధన అందించాలనే సదుద్దేశంతో స్కూళ్లలో ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉచిత ఇంటర్నెట్‌తో విద్యార్థులకు డిజిటల్ తరగతులు మరింత చేరువకానున్నాయి. ప్రధానోపాధ్యాయుడు కార్యాలయ నిర్వాహణతో పాటు, ఉపాధ్యాయులు అవసరమైన విద్యా సమాచారం కోసం సెల్‌ఫోన్ ద్వారా ఇంటర్నెట్ సేవలను వినియోగించుకోవచ్చు. నిరంతరం సమగ్ర మూల్యాంకనంలో భాగంగా విద్యార్థులు పరికరాలు, ప్రాజెక్టులు రూపొందించవచ్చు.

గ్రామీణ విద్యార్థులకు వరం



ప్రభుత్వ పాఠశాలలో ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరంలా మారనుంది. పట్టణ ప్రాంత విద్యార్థులతో పోటీగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆధునిక విద్యను అందిపుచ్చుకుంటారు. ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం.

–నాగేశ్వరరావు, ఇన్‌చార్జి మండల విద్యాధికారి, బీర్కూర్

తొలివిడతగా 191 పాఠశాలల్లో..



ప్రభుత్వం తొలి విడతగా జిల్లాలోని 191 పాఠశాలలకు ఉచిత జియో నెట్‌వర్క్‌ను అందుబాటులోకి తెస్తోంది. జియో సిమ్, రూటర్లను మండల విద్యావనరుల కేంద్రాలకు చేరవేశాం. జనవరి మొదటి వారం నుంచి సేవలు అందుబాటులోకి వస్తాయి. ప్రభుత్వ సర్క్యూలర్‌లు, ఇతర విద్యాశాఖ సమాచారాన్ని ఇక క్షణాల్లో సర్క్యులేట్ చేసుకునే అవకాశం కలుగుతుంది.

– మదన్‌మోహన్, జిల్లావిద్యాశాఖాధికారి, కామారెడ్డి

అంధుల ఆశాదీపం ‘బ్రెయిలీ’



నేడు ప్రపంచ బ్రెయిలీ లిపి దినోత్సవం

కామారెడ్డిటౌన్: అంధులకు అక్షరాలు అందించిన మహానీయుడు లూయీ బ్రెయిలీ. తను చదువుకునేందుకు ఎదుర్కొన్న ఇబ్బందులు మరొకరు ఎదుర్కోవద్దనే ఉద్దేశంతో అంధుల కోసం లిపిని కనుగొన్నాడు. చూపు కనబడకున్నా చేతివేళ్లతో తాకుతూ స్పర్శ కలిగే, రాయగలిగే విధంగా అర్థమయ్యేరీతిలో ఒక భాషను కనుగొని ఎంతో మంది అంధులు చదువుకునేందుకు కృషిచేశాడు. 1809 జనవరి 4న పారిస్‌లోని క్రూవే గ్రామంలో జన్మించారు. అందుకే నేడు ప్రపంచ బ్రెయిలీ దినోత్సవంగా జరుపుకుంటారు. అంధులకు అర్థమయ్యేలా ప్రత్యేకమైన భాషను రూపొందించి అందించిన విద్యావేత్త, సృష్టికర్త జయంతిని జరుపుకుంటారు.

లూయీ బ్రెయిలీ తన 4వ యేటా ప్రమాదానికి గురై అంధుడయ్యారు. పారీస్‌లోని వాలైంటైన్ అంధుల పాఠశాలకు చదువుకోడానికి వెళ్లి అక్కడ అప్పటికే అమలులో ఉన్న ‘లైన్ టైపు’ పద్ధతిలో చదువుకుని 17 సంవత్సరాల వయస్సులో అసాధారణ ప్రతిభతో అదే పాఠశాలకు ప్రొఫెసర్‌గా నియమించబడ్డారు. పగలు విద్యార్థులకు బోధిస్తూ రాత్రులు అంధులు తేలికగా చదవగలిగే, రాయగలిగే భాషను కనుగొన్నారు. ఈ లిపి భాషలో నున్నగా కాకుండా చుక్కలు చుక్కలుగా వుండాలని భావించి గీతగా కాకుండా చుక్కలుగా వెంటే తేలికగా అర్థం చేసుకోవచ్చని నిశ్చయానికి వచ్చి ఆ భాషను తయారు చేసిన ఘనత బ్రేయిలీకి దక్కింది. అవసరమైన రీతిలో వాటిని పేర్చుతూ అక్షరాలను, పదాలను, అంకెలను సంగీత చిహ్నాలను రూపొందించారు. ఈ నిరంతర శ్రమ వల్ల క్షయ వ్యాధికి గురై 1852 జనవరి 6న మరణించారు. ఆయన కనుగొన్న లిపిలో ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది అంధులు చదువుకోగలుగుతున్నారు. మన మొబైల్స్, కాలిక్యులేటర్స్, ఏటీఎంలు ఇలా ఎన్నో వస్తువులపై బ్రెయిలీ లిపి ఉండడం మనం గమనిస్తాం. అంధుల కోసం ఆయన చేసిన కృషిని ఎన్నటికీ మరువలేం.



సంతస



అంగడికి దశాబ్దాల

పిట్లం అంగడికి దశాబ్దాల చ
ఇక్కడ దొరకని వస్తువ
ఉండదు. పప్పులు పెద్ద
యిస్తారు. పిట్ల
నిజాంసాగర్ మండల
కాక సంగారెడ్డి జిల్లా
కల్హేర్ తదితర ప్రాంతాల న
ప్రజలు పిట్లం అంగడికి వ
అంగడి రోజు దాదాపు 10 వేల నుం
మంది ప్రజలు వస్తారని అంచనా. ఉ
గంటల నుంచే రాకపోకలు మొదలై చీక
అంగడి కొనసాగుతోంది. ఇక్కడ అంగట్లో కొను
వస్తువులకే కాక, దుకాణాలు, హోటళ్లకూ మ
ఉంటోంది. రావడానికి, పోవడానికి గ్రామీణ ప్రాంతా
బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఆటోల్లోనే
వస్తుంటారు. కొన్ని గ్రామాలకు జీపులు నడుస
పోకలకు ఇబ్బంది ఉన్నప్పటికీ అంగడికి
నికి మాత్రం తప్పకుండా
కేటాయించుకుంటారు. దీ
డికి ఆదరణ ఏవ

పిట్ల
ఎక్క
గుంపులుగ
మాట్లాడు
వాళ్లంతా ఇతర
చెందిన వారని, తమ
కలవడంతో వారితో
పంచుకుంటున్నారని స
పూర్వకాలంలోలాగే ఆధు
లోనూ ప్రజలు అంగట్లో
కనిపిస్తే చాలు వారితో ముచ్చ
గిపోతున్నారు. వాళ్లతో కలిసి చాయ్
బజ్జీలు కొనుక్కుని తింటూ ముచ్చ
డమో చేస్తుండడం కనిపి



ం

- ఆత్మీయతను పంచే అంగళ్లు!
- ఆధునిక కాలంలోనూ తగ్గని ఆదరణ
- కూరగాయలు, నిత్యావసరాల కొనుగోళ్లు
- బాసాన్ల నుంచి బట్టల దాకా అమ్మకాలు

రవాణా సౌకర్యాలు అంతగా లేని రోజుల్లో చాలా మంది అంగళ్లకు వెళితే తమవారు కలుస్తారని అంగడి కోసం ఎదురుచూసేవాళ్లు. అంగట్లో తమ వారి కోసం కళ్లు వెతుకులాడేవి. కనిపించగానే పరుగున దగ్గరికి వెళ్లి ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు తెలుసుకునేవారు. చాలా రోజులకు కనిపిస్తే కంటతడి కూడా పెట్టేవాళ్లు. అందుకే అంగళ్లలో ఆత్మీయత కనిపిస్తుందని చెప్పేవారు. అయితే యాంత్రిక జీవనం, ఆధునికత చొచ్చుకు వచ్చిన తరువాత ఊరూరా సూపర్‌మార్కెట్‌లు, షాపింగ్‌మాల్స్ వస్తున్న రోజులివి. ఇంతటి ఆధునిక వెలుగుల మధ్యన 'అంగళ్లు' కనుమరుగవుతాయని అందరూ అనుకుంటారు. కానీ జిల్లాలో అంగళ్లకు ఏమాత్రం ఆదరణ తగ్గలేదు. ఇందుకు ఉదాహరణ కామారెడ్డి జిల్లాలో మారుమూలన ఉన్న 'పిట్లం' మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం సాగే అంగడి. అక్కడ కూరగాయల నుంచి నిత్యావసరాలదాకా అన్ని వస్తువులు దొరుకుతున్నాయి. స్టీల్ సామాగ్రి నుంచి కట్టుకునే బట్టల దాకా, కోళ్లు, గొర్రెలు, మేకలే కాదు చేపలు, ఎండు చేపలు, రొయ్యలు కూడా ఆ మార్కెట్‌లో అమ్ముతున్నారు. ఇంటి అవసరాలకు కావాల్సిన ప్రతి వస్తువు అక్కడ లభ్యమవుతాయి.

-సాక్షి, కామారెడ్డి:

...ం చరిత్ర

...రిత్ర ఉంది. ...ంటూ ఏదీ ...ఎత్తున విక్ర ...ం, జుక్కల్, ...ాల నుంచే ...లోని కంగ్టి, ...ంచి కూడా ...స్తారు. ప్రతి ...చి 15 వేల ...దయం పది ...టి పడేదాక ...గోలు చేసే ...ంచి గిరాకీ ...లకు సరైన ... ఎక్కువగా ...స్తాయి. రాక ... వెళ్లిరావడా ... ఆ రోజును ...ంతో అంగ ...మాత్రం తగ్గ ...లేదు. ...ం అంగట్లో ...డ చూసినా ...ా కూర్చుని ...కుంటుంటే ...గ్రామాలకు ...ఆత్మీయులు ...ఆనందాన్ని ...స్పష్టమైంది. ...నిక కాలం ... తమ వారు ...ట్లలో ముని ... తాగడమో, ...టించుకోవ ...స్తుంటుంది.

అన్ని వస్తువులు అంగట్లోనే..

ఇంటికి అవసరమైన అన్ని వస్తువులు చాలా మంది అంగట్లోనే కొనుగోలు చేస్తుంటారు. ఉప్పు, పప్పులు, నూనె లు, సబ్బులు, చెప్పులు, బట్టలు, కూరగాయలు.. ఇలా ఒక్కటేమిటి మనిషి తన అవసరాలకు కావాల్సిన అన్ని వస్తువులను అక్కడే కొనడం ఆనవాయితీగా వస్తోంది. అంగడికి కొందరైతే దాదాపు 40 ఏళ్లుగా వస్తున్నట్లు చెబుతున్నారు. కొందరు తనకు బుద్ధితెలియని వయస్సు నుం చి తల్లిదండ్రులతో కలిసి అంగడికి వచ్చే వాళ్లమంటున్నా రు. వంట పాత్రలు కూడా అక్కడ అమ్ముతున్నారు. లేడీస్ ఎంపోరియంలకు వెళ్లే అవసరం లేకుండా బొట్టుబిల్లలు, దువ్వెనల నుంచి పౌడర్లు ఇలా అన్ని కాస్మోటిక్ వస్తువులు కూడా అక్కడ లభ్యమవుతున్నాయి. అంగట్లో తినుబండారాలు కూడా అమ్ముతారు. ఇంటికి వెళ్లేటపుడు పిల్లలకు మిరపకాయ బజ్జీలు, జిలేబీ వంటివి తీసుకెళ్తుంటారు.

వసతులే సమస్య

అంగడికి సరైన వసతులు లేకపోవడమే పెద్ద సమస్య. పిట్లం మం డల కేంద్రంలోని ప్రధాన రోడ్లపైనే అంగడి సా గుతోంది. రోడ్లపై ఇరువైపులా అమ్మేవాళ్లు కూర్చుంటారు. నాలుగైదు రోడ్లలో దారిపొడవునా విక్రయిస్తారు. కొద్ది స్థలం మాత్రమే అంగడికి ఉంది. మిగ తా షాపులన్నీ రోడ్లపైనే ఉంటాయి. రోడ్లపై జనంతో నడవడానికి కూడా ఇ బ్బందికరంగా ఉంటుంది. అంగడికి సరిపడా స్థలం కేటాయిస్తే అంగళ్లకు మరింత ఆదరణ పెరిగే అవకాశం ఉంది.

అంగట్లో ఆత్మీయుల ముచ్చట్లు





చెప్పుల అమ్మకాలు



షర్ట్ సైజ్‌ను చూసుకుంటున్న యువకుడు

చింతపండు విక్రయిస్తున్న వ్యాపారి



ఇరవై ఏండ్ల సంది వస్తున్న..



కూరగాయలు, పప్పుదినుసులు అన్నీ అంగట్లనే కొంటం. నేనైతే ఇరవై ఏండ్ల సంది అంగడికి వస్తున్న. ప్రతివారం అంగడికి వచ్చి వారం దినాల మందం సామాన్లు కొంటం. ఏదన్న పని ఉంటే తప్ప ప్రతి వారం అంగడికి వస్తున్న. ఈడ అంగట్ల అన్ని దొరుకుతయి. మాకు అంగట్ల కొనడమే ఇష్టం. అందుకే ప్రతి వస్తువు ఈడనే కొంటున్నం. ఏ ఇబ్బంది లేదు.

-సాయవ్వ, మొగులూరు

అన్ని వస్తువులు దొర్కుతయి



అంగడికి అస్తే అన్ని సామాన్లు దొర్కుతయి. ధరలు కూడా తక్కువగ ఉంటయి. గందుకే అంగడికి వస్తుంటం. నేను ఏండ్ల సంది వస్తున్న. పప్పులు, కూరగాయలు, ఇంకా ఇంటికి అవసరం ఉన్న అన్ని సామాన్లు ఈడనే కొంటున్నం. మాకైతే మంచిగనే అనిపిస్తది. సుట్టాలు మస్తుమంది కలుస్తరు. ఆళ్లతో మాట్లాడుతం. అందుకే ప్రతీ అంగడికి వస్తున్న.

-శంకర్, కంబాపూర్

నలభై ఏండ్ల సంది..



పిట్లం అంగడికి నలభై ఏండ్ల సంది వస్తున్న. కూరగాయలు, అల్లమెల్లిగడ్డ, పప్పులు, బియ్యం, జొన్నలు కూడా ఈడనే కొంటున్నం. అంగడంగడికీ వస్తుంట. ఏదన్న పని ఉంటే ఇంట్ల ఎవలన్న వస్తరు. అంగడిల వారం, పది దినాల మందం కూరగాయలు, సామాన్లు కొనుక్కని పోతం. అంగడికి అస్తే గంట రెండు గంటలు తిరిగి అన్ని సామాన్లు కొనుక్కుంటం.

-భూమవ్వ, మెగులూరు

ఆకుకూరలు అమ్ముతున్న



మా ఊళ్లె అందరం ఆకు కూరలు పండిస్తం. ప్రతీ అంగడికి ఆకు కూరలు తీసుకువచ్చి అమ్ముతం. నేను 24 ఏండ్ల సంది వస్తున్న. ప్రతి అంగడి రోజు ఆకుకూరలు తీసువస్త. ఇంతకుముందు కన్నా ఇప్పుడు ఆకు కూరలు ఎక్కువగా అమ్ముడుపోతున్నయి. పబ్లిక్ గూడ అంగడికి ఎక్కువగనే అస్తున్నరు. ధరలు పెరుగుతయి, తగ్గుతయి గని పబ్లికైతే వస్తున్నరు.

-గంగారాం, రైతు, వాజిద్‌నగర్

వారంల నాలుగు అంగళ్లు తిరుగుత



వారంల నాలుగు రోజులు అంగళ్లు తిరుగుత. పిట్లం అంగడికైతే ఏండ్ల సంది వస్తున్న. నా చిన్ననాటి నుంచి అంగడికి వచ్చి అమ్ముతున్నం. చాతనైనన్ని రోజులు దందా చేస్త. దందా నడిచినన్ని రోజులు అంగడికి వస్తా. పిట్లం అంగడి మంచిగ అనిపిస్తది. మస్తు జనాలు అస్తరు. ఈడ అన్ని రకాల వస్తువులు, కూరగాయలు దొరుకుతయి. అచ్చెటోల్లు యాడాదియాడాదికి పెరుగుతున్రు.

-సాజిద్, వ్యాపారి, జుక్కల్

ముప్పై ఏండ్ల సంది..




ఒక్కొక్కసారి ఇద్దరం అంగడికి అస్తం. ఒక్కొక్కపారి ఒకళ్లమే అస్తం. ఇంటికి అవసరమున్న సామాన్లన్నీ ఈడనే కొంటం. పండుగలు, పబ్బాలకు, లగ్గాలకు కూడ అన్ని అంగట్లనే కొంటం. ముప్పై ఏండ్ల సంది అంగడికి వస్తున్నం. మాకు అంగడి వస్తుందంటే పైసలు తయారు జేసుకుంటం. అంగడి రోజు ఏ పని వెట్టుకోం. ఆ దినం పొద్దుగల్ల ఇంత తిని పిట్లంకు చేరుకుని అన్ని కొనుక్కుంటం.

-సాయిలు, రామవ్వ, కంబాపూర్



పిట్లం అంగడిలో కూరగాయలు కొంటున్న ప్రజలు

మక్కలో ఆకుమచ్చ తెగులు.. నివారణ


నాగంపేట్‌లో చుంచు దశలో ఉన్న మొక్కజొన్న

బాల్కొండ: ఆరుతడి పంట కింద చాలా చోట్ల మొక్కజొన్న సాగు చేశారు అన్నదాతలు. ఈ పంట 90–100 రోజుల వ్యవధిలో చేతికందుతుంది. ప్రస్తుతం మొక్క జొన్న పంటలు వేసి 60 రోజులు కావొస్తుంది. అయితే, ప్రస్తుతం చుంచు దశలో ఉన్న మొక్కజొన్నకు ఆకుమచ్చ తెగుళ్ల వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉందని బాల్కొండ వ్యవసాయ అధికారి మహేందర్‌రెడ్డి హెచ్చరిస్తున్నారు. ఈ తెగులు లక్షణాలు, నివారణ చర్యలను ఆయన ఇలా వివరించారు. మొక్కజొన్నకు ప్రధానంగా మొగి పురుగు, ఆకు మచ్చ, ఎండు తెగుళ్ల వ్యాపిస్తాయి. ప్రస్తుత సంవత్సరం మొగి పురుగు ఉధృతి ఎక్కువగా ఉంది. ఆకుమచ్చ తెగుళ్ల కూడా అధికంగా వ్యాపించే అవకాశముంది. ఈ తెగుళ్ల సోకిన మొక్కజొన్న ఆకులపై తెలుపు రంగు మచ్చలు ఏర్పడతాయి. తెగుళ్ల ఆకు నుంచి కాండం చేరుకుని, కాండం ద్వారా వేర్లకు చేరుకుంటుంది. ఎంత నీరు పెట్టినా పంట ఎండుతుంది. దీంతో కర్ర నిలువుగానే చనిపోతుంది. మొక్కజొన్న పంట చుంచు దశలో అధికంగా ఆకు మచ్చ తెగుళ్ల వ్యాపించే అవకాశం ఉంది. దీంతో పంట దిగుబడి అమాంతం తగ్గే ప్రమాదం ఉంది. ఆకు మచ్చ తెగుళ్ల వ్యాపిస్తే కార్బండిజమ్, మాంకోజెబ్ లీటర్ చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి తేమ ఉన్నప్పుడు ఎకరానికి పిచికారి చేయాలి. ముందస్తుగా పంట సాగు చేసినా ఎలాంటి తెగుళ్ల సోకకుండా గట్టెక్కవచ్చు.

● జీఎస్టీ ఎఫెక్ట్..

డ్రిప్ ఇరిగేషన్‌పై భారం

- రూ.లక్షకు రూ.18 వేల బాదుడు
- యూనిట్లు మంజూరైనా ముందుకు రాని రైతులు
- పన్నుల భారం భరించలేకే..
- జీఎస్టీ చెల్లించిన వారికే పరికరాలు



మోర్తాడ్(బాల్కొండ):

ఏకీకృత పన్నుల విధానం(జీఎస్టీ)తో వ్యవసాయ రంగం కుదేలవుతోంది. నీటిని పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు ఎరువులు, రసాయనిక మందులను మొక్క అడుగు భాగంలో సక్రమంగా అందించడానికి అవసరమైన సూక్ష్మ సేద్యంపై జీఎస్టీ తీవ్ర ప్రభావం చూపుతోంది. డ్రిప్ ఇరిగేషన్‌పై జీఎస్టీ ఎఫెక్ట్ భారీగా పడడంతో రైతులు డ్రిప్ ఏర్పాటుకు వెనుకడుగు వేస్తున్నారు. 2017–18 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాకు 4 వేల డ్రిప్ యూనిట్లు మంజూరు కాగా, ఇప్పటివరకు వెయ్యి యూనిట్లు మాత్రమే రైతులకు చేరాయి. జీఎస్టీ భారం ఎక్కువగా ఉండడంతో రైతులు ముందుకు రావట్లేదు. మరోవైపు, జీఎస్టీ చెల్లించిన రైతులకే ఉద్యాన శాఖ అధికారులు డ్రిప్ పరికరాలను అందిస్తున్నారు.

డ్రిప్ అవసరం ఉన్నవారు మీ సేవ కేంద్రం ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో నమోదైన దరఖాస్తులను ఉన్నతాధికారులు పరిశీలించి మంజూరు చేస్తారు. అయితే, ఈసారి నాలుగు వేల యూనిట్లకు మంజూరు లభించింది. రబీ సీజన్‌కు గాను రైతులు నువ్వులు, సజ్జ తదితర పంటలను సాగు చేయనున్నారు. ఇప్పుడు డ్రిప్ ఇరిగేషన్‌ను పొందితే రబీ పంటలకు డ్రిప్ ద్వారానే సాగు నీటిని అందించుకోవచ్చు. అయితే, జీఎస్టీ ప్రభావంతో రైతులు ఎక్కువ సొమ్ము చెల్లించాల్సి రావడంతో దీనిని వారు భారంగా భావిస్తున్నారు. డ్రిప్ మంజూరైనా జీఎస్టీ చెల్లించడానికి వెనుకడుగు వేస్తున్నారు.

డ్రిప్ పరికరాలపై కేంద్ర ప్రభుత్వం 18 శాతం జీఎస్టీ విధించింది. దీంతో రూ.లక్ష విలువ చేసే డ్రిప్ పరికరాల కోసం రైతులు రూ.18 వేలను జీఎస్టీ రూపంలో చెల్లించాల్సి వస్తోంది. గతంలో వ్యాట్, సేల్స్ ట్యాక్స్‌లను విధించారు. అయితే, ఈ పన్ను మొత్తం తక్కువగా ఉండటంతో రైతులు రూ.లక్షకు రూ.3–5 వేల వరకు మాత్రమే చెల్లించేవారు. ఇప్పుడు ఏకంగా 18 శాతం జీఎస్టీ భారం ఏర్పడటంతో రైతులు రూ.లక్షకు రూ.18 వేలు చెల్లించాల్సి వస్తుంది. వాటా ధనం రూ.10 వేలతో పాటు జీఎస్టీ రూపంలో రూ.18 వేలు చెల్లించాల్సి రావడంతో రైతులు ఆసక్తి చూపించడం లేదు.

వాస్తవానికి జీఎస్టీ భారాన్ని రైతులపై మోపబోమని రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించింది. కానీ అది అమలు కాలేదు. యథావిధిగా జీఎస్టీ వసూలు కొనసాగుతోంది. జిల్లాలోని రైతాంగానికి 4 వేల డ్రిప్ యూనిట్లు మంజూరైతే, ఇప్పటివరకు వెయ్యి యూనిట్లకు మాత్రమే రైతులు జీఎస్టీ చెల్లించారు. ఇంకా మూడు వేల యూనిట్లకు చెల్లాస్తారా.. లేదా? అన్నది అనుమానమే. జీఎస్టీ భారం తప్పితేనే డ్రిప్ కనెక్షన్ తీసుకుంటామని రైతులు పేర్కొంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకొచ్చి జీఎస్టీ భారాన్ని తప్పించాలని వారు కోరుతున్నారు.

గోపాల మిత్రల గోస

- కష్టానికి తగిన ఫలితం లేదు
- చాలీచాలని వేతనాలతో అవస్థలు


దూడకు టీకా వేస్తున్న గోపాలమిత్ర

కామారెడ్డి రూరల్: పశువుల సంరక్షణలో, వాటికి సేవలందించడంలో గోపాల మిత్రల పాత్ర కీలకం. పశువులకు సకాలంలో వైద్యం అందించి వాటి ప్రాణాలను కాపాడడంలో వారు ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్నారు. పశు వైద్యశాఖలో ఏ పథకం ప్రవేశపెట్టిన ప్రజలకు అవగాహన కల్పించడంలో వారిదే కీలక పాత్ర. ప్రస్తుతం గొల్లకుర్మలకు సబ్సిడీ ద్వారా అందజేస్తున్న పశువులకు రోగాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు వైద్యం అందిస్తున్నారు. అయితే, పశువుల సేవలో తరిస్తున్న వారి బతుకులు మాత్రం మారడం లేదు. చాలీచాలనీ వేతనాలతో జీవితాలను వెల్లదీస్తున్నారు.

17 సంవత్సరాల క్రితం పశు సంవర్ధకశాఖలోని ఒక భాగమైన పశుగణాభివృద్ధి సంస్థలో గోపాల మిత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,255 మందిని నియమించారు. అందులో భాగంగా నిజామాబాద్ జిల్లాలో 46, కామారెడ్డిలో 52 మంది గోపాల మిత్రలు నియమితులయ్యారు. వీరికి ప్రతి నెల రూ.3,500 మాత్రమే చెల్లిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల ఇంటి వద్దకు వెళ్లి పశువులతో పాటు మేలురకం అంబోతుల వీర్యంతో కృత్రిమ గర్భాధారణ చేసి మేలురకం పశువుల అభివృద్ధికి వీరు ఎంతో తోడ్పడుతున్నారు. అలాగే, పశువులకు ప్రథమ చికిత్సలు, నట్టల నివారణ మందులు, పశుగ్రాసాల పెంపకం వంటి విధుల్లో వీరే కీలకంగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని గ్రామీణ ప్రాంత రైతులకు గోపాల మిత్రలు చేరవేస్తున్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలు, మేకలకు వ్యాక్సినేషన్, టీకాలు సరైన సమయంలో నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్నారు. అయితే, గోపాలమిత్రల సమస్యలు పరిష్కరించడంలో మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది.

గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు వైద్యం అందక పోవడమే కాకుండా పశువు ఎదకు వచ్చినప్పుడు కృత్రిమ గర్భధారణ చేయడం ఎంతో కష్టమయ్యేది. ఆవు లేదా గేదే ఎదకు వస్తే కనీసం ఆరు నుంచి పది కిలోమీటర్ల దూరం తీసుకెళ్లి కృత్రిమ గర్భధారణ చేయించేవారు. కానీ గోపాల మిత్రలు వచ్చినప్పటి నుంచి రైతులకు ఆ అగచాట్లు తప్పాయి. గొర్రెలు, మేకలకు, పశువులకు ఎలాంటి రోగాలు వచ్చినా వీరే చికిత్సలు అందిస్తున్నారు. కామారెడ్డి మండలంలో ముగ్గురు గోపాల మిత్రలు పని చేస్తున్నారు. ఏ రైతు ఫోన్ చేసినా వారి గ్రామానికి వెళ్లి పశువుల రోగాలను పరిశీలించి టీకాలు ఇస్తున్నారు. అయితే, పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెరగక పోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనంపై ప్రతి గ్రామానికి వెళ్లి వైద్యం చేసినా కనీస కూలీ కూడా పడటం లేదని, వచ్చే వేతనం పెట్రోల్‌కే సరిపోతుందని గోపాలమిత్రలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి. కనీస వేతనం రూ.16,500 చెల్లించాలి. పశు సంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న ఆఫీస్ సబార్డినేట్ (ఓఎస్) ఉద్యోగాలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించి పశుసంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలలో అర్హత గల గోపాల మిత్రలను నియమించాలి.

– ప్రవీణ్, గోపాలమిత్ర, కామారెడ్డి

బతుకులు మారలేదు



ప్రభుత్వాలు మారినా మా బతుకులు మారడం లేదు. నెలకు రూ.3,500 గౌరవ వేతనంతో దుర్భర జీవితం గడుపుతున్నాం. రోజుకు రూ.300 నుంచి రూ.500 కూలీ పడనిదే కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి. మా శ్రమకు తగిన వేతనాలు అందించాలి.

– శ్రీనివాస్, గోపాలమిత్ర, కామారెడ్డి

సమస్యలు పరిష్కరించాలి



పశు సంవర్ధకశాఖలో కీలకపాత్ర పోషిస్తున్న గోపాల మిత్రల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. పశు సంవర్ధకశాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల్లో అర్హులైన గోపాల మిత్రులను నియమించి, పదోన్నతుల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి.

– రమేశ్, గోపాల మిత్ర, కామారెడ్డి

పుత్ర కామేష్టి యాగం పూర్తి


యాగంలో పాల్గొన్న దంపతులు


యాగం చేయిస్తున్న సత్యవీర్ స్వామీజీ, పక్కన సిద్ధిరాములు

నర్సాపూర్: మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని సువిజ్ఞాన ఆశ్రమంలో బుధవారం వ్యవస్థాపకులు ఆచార్య సత్యవీర్‌స్వామీజీ ఆధ్వర్యంలో పుత్ర కామేష్టి యాగం నిర్వహించారు. పుష్యమాసంలో పుష్యమీ నక్షత్రంనాడు ఈ యాగం చేస్తే, యాగంలో వాడే ఔషధాలు మంచి ఫలితాలను ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. అందుకే ఈ రోజు యాగం చేశామన్నారు. ఇందులో 45 మంది దంపతులు పాల్గొన్నారని చెప్పారు. అనంతరం వారికి యోగాసనాలు, ప్రాణాయామం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. యాగం నిర్వహణలో స్వామీజీతోపాటు, యోగా సిద్ధిరాములు పాల్గొన్నారు. ఇంకా వివరా లు తెలుసుకోవాలనుకుంటున్నవారు 9248828666 నంబరులో సంప్రదించవచ్చని సూచించారు. యాగం మళ్లీ ఈ నెల 31న జరుగుతుందన్నారు.

గుత్ప ఎత్తిపోతల విస్తరణకు శ్రీకారం

ఆర్మూర్: గుత్ప ఎత్తిపోతల పథకం పరిధి విస్తరణ పనులు తిరిగి ప్రారంభించాలని మంత్రి హరీశ్‌రావు ఆదేశాలు జారీ చేసినట్లు ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి బుధవారం తెలిపారు. గుత్ప ఎత్తిపోతలను విస్తరించడానికి రూపొందించిన పథకానికి, కాళేశ్వరం పథకంతో తాత్కాలికంగా అంతరాయం ఏర్పడిన సంగతి తెలిసిందే. అయితే, నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించాలంటూ మంత్రి ఆదేశించారన్నారు. నియోజకవర్గం పరిధిలోని మాక్లూర్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని జక్రాన్‌పల్లి మండలాల రైతుల డిమాండ్ మేరకు ఎత్తిపోతల పథకాన్ని విస్తరించడానికి సీఎం కేసీఆర్ అంగీకరించారన్నారు. సీమాంధ్ర పాలనలో చిన్న చూపునకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ప్రతీ ఎకరానికి పక్కా ప్రణాళికతో సాగునీరందించే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.



'స్వచ్ఛత'పై సర్వే

రాష్ట్రంలో పర్యటించనున్న కేంద్ర బృందం

మున్సిపాలిటీల్లో స్వచ్ఛ భారత్ కింద చేపడుతున్న కార్యక్రమాల ఆధారంగా ర్యాంకులు ఇచ్చేందుకు కేంద్రం నిర్ణయించింది. మెరుగైన ర్యాంకు సాధిస్తే కేంద్రం చేపట్టిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ పథకం'లో చోటు కల్పిస్తారు. జనవరి 4వ తేదీ నుంచి దేశంలోని అన్ని మున్సిపాలిటీలను కేంద్ర బృందాలు పరిశీలించి ర్యాంకులివ్వనున్నాయి. తెలంగాణలో పర్యటించనున్న బృందం 73 మున్సిపాలిటీల్లో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించనుంది.

- వికారాబాద్ నుంచి కొలను దివాకర్‌రెడ్డి

వచ్చేస్తోంది కేంద్ర బృందం..

గతంలో లక్ష జనాభాకుపైగా ఉన్న మున్సిపాలిటీలకే సర్వేక్షణ్ పథకాన్ని పరిమితం చేయాలని భావించారు. కానీ ప్రస్తుతం అన్ని మున్సిపాలిటీలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ జనవరి నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ అమలులోకి వచ్చింది. దేశంలో మొత్తం 4,041 మున్సిపాలిటీలను కేంద్ర అధికారుల బృందం పరిశీలించనుంది. తెలంగాణలో 73 మున్సిపాలిటీలను పరిశీలించనున్న నేపథ్యంలో పారిశుద్ధ్య పనులు జోరుగా సాగుతున్నాయి. పనితీరు మెరుగ్గా కన్పిస్తేనే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చోటు లభించనుంది.

కేంద్రం పర్యటించే మున్సిపాలిటీలు

గ్రేటర్ హైదరాబాద్, ఆదిలాబాద్, భూపాలపల్లి, జనగామ, కాగజ్‌నగర్, కామారెడ్డి, మహబూబాబాద్, మెదక్, వరంగల్ అర్బన్, వనపర్తి, యాదాద్రి భువనగిరి మున్సిపాలిటీలతో పాటు గద్వాల జిల్లాలో రెండు, జగిత్యాలలో నాలుగు, కరీంనగర్ జిల్లాలో మూడు, ఖమ్మం జిల్లాలో మూడు, కొత్తగూడెం జిల్లాలో నాలుగు, మంచిర్యాలలో మూడు, మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు, మేడ్చల్‌లో మూడు, నిర్మల్‌లో రెండు, నాగర్‌కర్నూలు జిల్లాలో నాలుగు, నల్లగొండ జిల్లాలో మూడు, నిజామాబాద్ జిల్లాలో మూడు, పెద్దపల్లిలో రెండు, రంగారెడ్డి జిల్లాలో ఏడు, సిరిసిల్లలో రెండు, సిద్దిపేటలో నాలుగు, సంగారెడ్డిలో ఐదు, సూర్యాపేటలో మూడు, వికారాబాద్‌లో రెండు మున్సిపాలిటీలను కేంద్ర బృందం పరిశీలించనుంది.

స్వచ్ఛత సాధిస్తే నిధులు..


"స్వచ్ఛత సాధిస్తే మున్సిపాలిటీలకు దండిగా నిధులను విడుదల చేసేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలో జాతీయ స్థాయిలో గ్రేటర్ హైదరాబాద్ 18వ ర్యాంకు, వరంగల్ మున్సిపాలిటీ 33వ ర్యాంకు సాధించాయి. ఇదే విధంగా లక్షలోపు జనాభా ఉన్న మున్సిపాలిటీలను స్వచ్ఛ సర్వేక్షణకు ఎంపిక చేస్తారు. దీంతో ఆ మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య, స్వచ్ఛత పనులు, ప్లాస్టిక్ నిషేధం తదితర పనులను బట్టి ర్యాంకులను ప్రకటిస్తారు. అనంతరం నిధులను విడుదల చేస్తారు.

ఊపందుకున్న పనులు..

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు పక్షం రోజులుగా స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. చెత్త తొలగింపుతోపాటు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో మొత్తం 15 అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్కులను కేటాయిస్తారు. ఒక్కో మున్సిపాలిటీకి 4000 మార్కులను కేటాయించారు. 1400 మార్కులు పారిశుద్ధ్యం, 1400 మార్కులు పౌర సేవలు, 1200 మార్కులు రికార్డుల నిర్వహణకు కేటాయించారు.

పరిశీలించే అంశాలు..

మున్సిపాలిటీలలో తడి, పొడి చెత్త వేరు చేస్తున్నారా.., వాణిజ్య ప్రాంతాల నుంచి చెత్తను సేకరిస్తున్నారా.., చెత్త నుంచి కంపోస్టు తయారీపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారా.., పాఠశాలల్లో స్వచ్ఛత కమిటీల పరిస్థితి, బహిరంగ మల, మూత్ర విసర్జన వంటి అంశాలను కేంద్ర బృందం పరిశీలిస్తుంది. పరిశుభ్రత సందేశాల ఏర్పాటు, వ్యర్థాల శుద్ధి, ప్రతి 500 మీ.లకు డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, పెట్రోల్ బంకుల్లో టాయిలెట్ల ఏర్పాటు తదితర అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటారు.




- ❖ ఎంప్లాయ్‌మెంట్ కార్డుపై నిరుద్యోగుల నిరాసక్తి
- ❖ యేటేటా తగ్గిపోతున్న రిజిస్ట్రేషన్ల సంఖ్య
- ❖ రెన్యూవల్ చేసుకోకపోవడంతో లక్షల్లో రిజిస్ట్రేషన్లు తొలగింపు
- ❖ ల్యాప్స్ కార్డుల పునరుద్ధరణకు ముగిసిన గడువు


ఆదిలాబాద్ నుంచి గొడిసెల కృష్ణకాంత్ గౌడ్ :

నోటిఫికేషన్లు లేవు.. కాల్ లెటర్లు రావు.. ఎంప్లాయ్‌మెంట్ కార్డుతో ప్రయోజనం లేదన్న నిరాసక్తత నిరుద్యోగుల్లో కనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి. ఈ శాఖ 'ఉత్తదే' అన్న అభిప్రాయం నిరుద్యోగుల్లో నెలకొంది. కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకునే వారి సంఖ్య రోజురోజుకు తగ్గుతోంది. రెన్యూవల్ చేసుకోకపోవడంతో ఇప్పటివరకు లక్షల్లో రిజిస్ట్రేషన్లను తొలగించారు. ప్రభుత్వం 2000 సంవత్సరం నుంచి ల్యాప్స్ అయిన కార్డుల పునరుద్ధరణకు గత నెల 31 వరకు అవకాశం ఇచ్చింది. అయినా చాలా మంది పునరుద్ధరించుకోలేదు. మొత్తంగా ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ వ్యవస్థపై నమ్మకం సడలుతోంది.

జిల్లాకో ఉపాధి కల్పన శాఖ..

పాత జిల్లాల్లో ఒకట్రెండు ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలుండేవి. జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో నిరుద్యోగుల సమాచారం నిక్షిప్తం చేసేవారు. ఏజెన్సీ, ఐటీడీఏ ప్రాంతాల్లో ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలు ఇప్పటికీ పని చేస్తున్నాయి. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక కార్యాలయం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కొత్త రిజిస్ట్రేషన్లతో పాటు రెన్యూవల్స్ ప్రక్రియ జరుగుతోంది. రెండు, మూడేళ్ల కోర్సులు చేసినవారు జిల్లా శాఖలో, నాలుగేళ్లు పైబడి కోర్సులు చేసిన వారు హైదరాబాద్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేసుకోవాలి. సింగరేణి ఉద్యోగాల నియామకాలు, వారసత్వ ఉద్యోగాలకూ ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ కార్డును పరిగణనలోకి తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇతర ఉద్యోగాలకూ ఈ కార్డును ప్రామాణికంగా తీసుకుంటే తప్ప రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరిగే అవకాశం లేదు.





నామమాత్రంగా ప్లేస్‌మెంట్లు..

ఉపాధి కల్పన శాఖ ద్వారా ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో ప్లేస్‌మెంట్ల కోసం సెప్టెంబర్ వరకు 2107 నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఒక్క పోస్టుకు 1:20 చొప్పున 14,081 మంది నిరుద్యోగుల జాబితాను పంపించగా 158 మందికే ఉద్యోగావకాశాలు దక్కాయి. 2016లో 888 మందికి, 2015లో 503 మందికి ఉద్యోగాలొచ్చాయి. ఇంతకు ముందు 10వ తరగతి కాగానే ఎంప్లాయ్‌మెంట్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేవారు. ఆ తర్వాత విద్యార్హతలు పెరిగిన కొద్దీ ఆ కార్డులో నమోదు చేసుకోవడం, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గడువు ముగియక ముందే రెన్యూవల్ చేసుకోవడం జరిగేది. అప్పట్లో పలు ఉద్యోగాల నోటిఫికేషన్లు ఎంప్లాయ్‌మెంట్ శాఖ ద్వారానే వచ్చేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల సమాచారం, కాల్ లెటర్లు లేకపోవడంతో పరిస్థితులు మారిపోయాయి. మెరిట్ ఆధారంగా నియామకాలు జరుగుతుండడంతో ఈ ప్రక్రియను ఎవరూ పట్టించుకోవడం లేదు.





వెండితెర



ఎంసీఏ
ప్రియా ఏసియన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

హలో
దర్శన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

గంజాయి మొక్క స్వాధీనం



రాజంపేట: మండలంలోని తలమడ్ల పంచాయతీ పరిధిలోని ఉన్న ఆరెపల్లి తండాలో గంజాయి మొక్కను పట్టుకున్నట్లు ఎస్సై రవిగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై రవిగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఆరెపల్లి తండాకు చెందిన కేతావత్ రాంచందర్ అనే వ్యక్తి తన పూరిగుడిసె పక్కనే గంజాయి మొక్కను పెంచుతున్నట్లు గుర్తుతెలియని వ్యక్తి 100కు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకుని మండల తహసీల్దార్ జగదీశ్ ఆధ్వర్యంలో పంచనామా జరిపి కేతావత్ రాంచందర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు.

మహిళల రక్షణకే షీటీంలు



రామారెడ్డి(ఎల్లారెడ్డి): మహిళల రక్షణ కోసమే షీటీంలు పనిచేస్తున్నాయని రామారెడ్డి ఎస్సై వినయ్‌కుమార్ అన్నారు. మండలంలోని అన్నారంలోని హైస్కూల్‌లో మాట్లాడుతూ మహిళలు ఎక్కడైనా వేధింపులకు గురైతే తమకు సమాచారామివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు బాల్‌రాజ్, టీచర్లు లక్ష్మీరాజం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకే 'డబుల్' ఇళ్లు

కామారెడ్డి రూరల్: పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని సర్పంచ్ ధర్మగొని అంజమ్మకిషన్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని లింగాయిపల్లి లో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లకు స్లాబ్ పనులు ప్రారంభించారు. ఉపసర్పంచ్ సోమిశెట్టి రవి, వార్డు సభ్యులు రాజయ్య, కిషన్‌గౌడ్ ఉన్నారు.

అధికారుల్లేని గ్రామ సభలెందుకు..



గర్గుల్‌లో వివరాలు వెల్లడిస్తున్న కార్యదర్శి రామకృష్ణ

కామారెడ్డి రూరల్: అధికారులు రాని గ్రామ సభలెందుకని ఆయా గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కామారెడ్డి మండలం గర్గుల్, పాతరాజంపేట, రామేశ్వర్‌పల్లి, లింగాయిపల్లి గ్రామాల్లో ఆయా సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలపై స్థానికులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చారు. గ్రామస్థాయి అధికారులు అందుబాటులో ఉండడం లేదన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ అధికారుల తీరుపై ఉన్నతాధికారులతో మాట్లాడతామని, అభివృద్ధిలో ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మొగుళ్ల శ్యామల, ధర్మగోని అంజమ్మకిషన్‌గౌడ్, భూపతి, షేక్‌హైమద్, ఉపసర్పంచ్‌లు లింబాద్రి తదితరులున్నారు.

ఉప్పర్‌పల్లిలో..

బీబీపేట: బీబీపేట మండలంలోని బుదవారం ఉప్పర్‌పల్లిలో సర్పంచ్ శోబాబాల్‌రాజగౌడ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు. పరిసరాల పరిశుభ్రత, విద్య, వైద్యం, పౌష్టికాహారం, తదితర అంశాల మీద మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పర్‌పల్లి సర్పంచ్ శోభా బాల్‌రాజ్‌గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

మాచారెడ్డిలో..

మాచారెడ్డి: మండలంలోని అక్కాపూర్, ఎల్లంపేట, బండరామేశ్వర్‌పల్లి, దేవునిపల్లి గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్కాపూర్ సర్పంచ్ లక్ష్మి, ఎల్లంపేట ఉపసర్పంచ్ లక్యానాయక్, బండరామేశ్వర్‌పల్లి సర్పంచ్ శంకర్, దేవునిపల్లి సర్పంచ్ దుర్గయ్యతో పాటు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

దోమకొండలో..

దోమకొండ: మండలంలోని ముత్యంపేట, చింతామాన్‌పల్లి గ్రామాల్లో బుధవారం ఆయా సర్పంచ్‌లు మనోహర్‌రెడ్డి, చికట్ల లహరి అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. గ్రామాల్లో మురికి కాలువలు, సీసీరోడ్లు, త్రాగునీటి వసతి తదితర వాటిపై తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు చంద్రశేఖర్, దుర్గాప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగ లలిత తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప కమిటీ హాల్‌కు నిధులు



కామారెడ్డిటౌన్: జిల్లా కేంద్రంలోని అయ్యప్ప కమిటి హాల్‌లో రూ. 5లక్షలను ఎమ్మెల్సీ నిధుల నుంచి మంజూరి చేసినందుకు ఎమ్మెల్సీ షబ్బీర్ అలీకి ఆయ్యప్ప కమిటి సభ్యులు బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు చీలప్రభాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కైలాస్ శ్రీనివాస్, మామిండ్ల అంజయ్య, బట్టుమోహన్, శ్రీనివాస్ ఎమ్మెల్సీకి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కామారెడ్డిటౌన్: రైతులకు 24గంటల పాటు విద్యుత్ సరఫరాతో పాటు, విద్యుత్ ఉద్యోగులకు కానుకగా ప్రత్యేక ఇంక్రిమెంట్ మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా కామారెడ్డిలోని విద్యుత్ ఉద్యోగులు డివిజనల్ కార్యాలయం ముందు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. టీఆర్ఎస్‌కేవీ నాయకులు గౌస్, మోతిరాం, బాపురెడ్డి, సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాచారెడ్డిలో..

మాచారెడ్డి: మండలంలోని ఫరీదుపేటలో సీఎం కేసిఆర్ చిత్రపటానికి టిఆర్ఎస్ నేతలు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైండ్ల లక్ష్మీనారాయణ మాట్లాడారు. టీఆర్ఎస్ నేతలు బట్ట వెంకట్రాములు, బట్ట ఎల్లయ్య, కటికె రాజు, లింగం, నర్సాగౌడ్, పోచయ్య, రాంచంద్రం, నర్సింలు, రాములు, గంగాగౌడ్ తదితరులు ఉన్నారు.

గస్తీని ముమ్మరం చేయాలి

మాచారెడ్డి: రాత్రి వేళలో గ్రామాల్లో గస్తీని ముమ్మరం చేయాలని కామారెడ్డిరూరల్ సీఐ భిక్షపతి సూచించారు. బుధవారం మాచారెడ్డి పోలీస్‌ఠాణాను సందర్శించిన ఆయన సీఐ పోలీసు సిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణమూర్తి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

అయ్యప్ప ఆలయానికి విరాళం



భిక్కనూరు: మండల కేంద్రంలోని హరిహరసుత, అయ్యప్ప ఆలయానికి రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ విస్తీర్ణాధికారి మన్యూష బంగారు గొలుసు బుధవారం బహుకరించింది. తనకు ఉద్యోగం వస్తే రూ.45వేలతో బంగారు గొలుసు బహూకరిస్తానని ఆమె మొక్కు మొక్కారు. ఈ సందర్భంగా ఉద్యోగం రావడంతో గొలుసును అయ్యప్ప ఆలయ కమిటీకి అందజేశారు. గురుస్వాములు రవీందర్‌రెడ్డి, నర్సారెడ్డి దుబ్బాగౌడ్, మోహన్‌రెడ్డి, లింబాద్రి పాల్గొన్నారు.

వార్షిక నివేదిక సమర్పణ

రాజంపేట: గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని రాజంపేట సర్పంచ్ పుష్పాదుర్గారెడ్డి అన్నారు. బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. ఈ గ్రామసభలో విద్యా, వైద్య, విద్యుత్, ఐకేపీ సిబ్బంది పాల్గొని వివరాలను వెల్లడించారు. సర్పంచ్ పుష్పాదుర్గారెడ్డి, ఎంపీడీవో గోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఆముద నాగరాజు, విండో చైర్మన్ ఇంతియాజ్ అలీ, విద్యుత్ అధికారి ఎల్లయ్య పాల్గొన్నారు.

'సాందీపని'లో జాబ్‌మేళాకు భారీ స్పందన

కామారెడ్డిటౌన్: జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన ఎలికో హెల్త్‌కేర్ సర్వీసెస్ జాబ్‌మేళాకు భారీ స్పందన లభించింది. ఆయా జిల్లాల నుంచి డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులు 500లకు పైగా తరలివచ్చి ఈ మేళాలో పాల్గొన్నారు. ఈ మెళాలో 53 మందిని ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్లు పెంటయ్య, బాలాజీరావులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలను అందించినట్లు తెలిపారు. సంస్థ ప్రతినిధులు శ్రీనాథ్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీన్, సాయిబాబా, మనోజ్ పాల్గొన్నారు.

Zone Guide

ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేయాలి

కామారెడ్డిటౌన్: ఎస్సీ వర్గీకరణ చే సి, 59 ఉ పకులాలకు సమ న్యా యం చేయాలని ఎమ్మార్పీఎస్ ఆ ధ్వర్యంలో బుధవారం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఫిరంగి రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ సామాజికంగా ఉద్యమిస్తున్న మందకృ‌ష్ణ మాదిగను అరెస్టు చేయడం సిగ్గుచేటని, తక్షణమే భేషరతు గా విడుదల చేయాలన్నారు. ఆర్డీవో శ్రీనుకు వినతిపత్రాన్ని అందజేశారు. బాగయ్య, యాదగిరి, బాల్‌రాజు ఉన్నారు.

యోగాతోనే ఆరోగ్యం

రాజంపేట: యో గాతోనే ఆరోగ్యమని పతంజలి కోఆర్డినేటర్ యోగా రాంరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొండాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆహారపదార్థాల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడారు. ప్రతి ఒక్కరూ ఉదయాన్నే యో గా చేయాలన్నారు. అనంతరం రూ.25,300 విలువైన పతం జలి ఆహారపదార్థాల కిట్లను విద్యార్థులకు అందజేశారు. యోగా గురువు శివప్రసాద్, సర్పంచ్ రాములు, ఉపసర్పంచ్ శంకర్, ఎస్ఎంసీ చైర్మన్ వినోద్, డైరెక్టర్ నాగభూషణం, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దేవిసింగ్, బాల్‌రాజ్, సంతోష్, గపూర్‌శిక్షక్, నర్సారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను నిర్మించుకోవాలి

భిక్కనూరు: ప్రతి మహిళ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేయాలని డీపీఎం రమేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రుణాలు తీసుకున్న పొదుపు సంఘాల మహిళలు సకాలంలో రుణాలు చెల్లించాలని ప్రతి ఒక్కరూ స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఎం రాజయ్య, డీఎంజీ రాంచంద్రాగౌడ్, స్త్రీనిధి మేనేజర్ మోహిద్ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో వాహనాల వేలం

భిక్కనూరు: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో కొన్నేళ్లుగా గుర్తుతెలియని ద్విచక్రవాహనాలను బుధవారం వేలం వేశారు. 21 వాహనాలకు రూ.లక్ష 15వేలు వేలంలో వచ్చాయని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రాజుగౌడ్, ఏఎస్సై రవీందర్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



సుభాష్
వీఆర్వో, అంబారిపేట
అంశం : భూముల వివరాలు

దోమకొండ:

- ఎన్ని గ్రామాలకు మీరు వీఆర్‌వోగా పని చేస్తున్నారు?
- దోమకొండ మండలంలోని అంబారిపేట, సంఘమేశ్వర్ రెండు గ్రామాలకు వీఆర్‌వోగా విధులు నిర్వహిస్తున్నాను.
- అంబారిపేట గ్రామంలో ఎన్ని ఎకరాల భూమి సాగులో ఉంది?
- అంబారిపేట గ్రామ పరిధిలో 4445 ఎకరాల్లో సాగు భూమి ఉంది. దీనిలో 902 ఎకరాల్లో అసైన్డ్ భూమి ఉంది.
- గ్రామంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఎంతమంది లబ్ధిదారులకు అందింది?
- గ్రామంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కోసం 13మంది దరఖాస్తు చేసుకోగా ఏడుగురికి అందించాం. మిగితా వారికి రావాల్సి ఉంది.
- భూప్రక్షాళనలో భాగంగా గ్రామంలో ఎన్ని సర్వే నంబర్లను గుర్తించారు?
- గ్రామంలో మొత్తం 4,611 సర్వే నెంబర్లను గుర్తించాం. అన్ని నెంబర్లను భూప్రక్షాళనలో పరిశీలన చేశాం.

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్




విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్ఠశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరూలస్' అంటారు. గ్లామెరూలస్‌లో అధివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.



మూత్రం తయారీ విధానం

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.

5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి


A


B


C


D

జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

‘పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధం’



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

తెలుగు మెథడాలజీ

తెలుగు స్కూల్ అసిస్టెంట్స్ (ఎస్ఏ), లాంగ్వేజ్ పండిట్స్ (ఎల్‌పీ)కి మెథడాలజీ (బోధనాశాస్త్రం) కీలకమైంది. పరీక్షలో ఎక్కువ మార్కులు సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా చదవాలి. తెలుగు కంటెంట్ కంటే మెథడాలజీ కష్టమైన అంశం. ఈ సిలబస్‌లో ఆరు అధ్యాయాలు ఉన్నాయి. వాటిని ఏ విధంగా చదవాలి అనే అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలిద్దాం.

1. భాష-వివిధ భావనలు

ఇది సుదీర్ఘమైన అధ్యాయం. దీనిలో అతి ముఖ్యమైన అంశం ప్రథమ భాషగా తెలుగు బోధనోద్దేశాలు, లక్ష్యాలు, స్పష్టీకరణలతోపాటు కనీస అభ్యసన స్థాయికి సంబంధించిన అంశాలు చదవాలి. ద్వితీయ భాషగా తెలుగును ఎలా బోధించాలో శ్రద్ధగా చదవాలి. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది.

ఉదా: స్వతస్సిద్ధ వాదాన్ని ప్రతిపాదించిన భాషావేత్త ఎవరు?
1) యాస్కాచార్యుడు
2) మాక్స్ ముల్లర్
3) నోమ్ చామ్‌స్కీ 4) బి.ఎఫ్. స్కిన్నర్

సమాధానం: (3) నోమ్ చామ్‌స్కీ

ఉదా: తెలుగును ద్వితీయ భాషగా బోధిస్తున్నప్పుడు మొదట సాధించాల్సిన విలువలు ఏవి?
1) అగణిత విలువలు
2) హృదయ గత విలువలు
3) పరిమిత విలువలు
4) పరోక్ష విలువలు

సమాధానం: (3) పరిమిత విలువులు

2. భాషా నైపుణ్యాలు

ఈ అధ్యాయంలో వ్యక్తిత్వ వికాస సోపానాలైన శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం అనే నాలుగు నైపుణ్యాలను శ్రద్ధగా చదవాలి. వీటి అంతర్గత సంబంధాలను ప్రత్యేకంగా పరిశీలించాలి. దీనిలో ‘భాషణం’లో భాగంగా వాగుత్పత్తి, వాగింద్రియ నిర్మాణం, వర్ణోచ్చారణ స్థానాలు (స్థాన-కరణ, ప్రయత్నాలు), వాటి నివారణోపాయాలను చదవాలి.

3. ప్రణాళిక రచన-పాఠ్యగ్రంథాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా వర్గీకరించి చదవాలి. మొదటి భాగంలో ‘విద్యా ప్రణాళిక, మౌలిక విద్యా ప్రణాళిక, పాఠ్య విషయ ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, యూనిట్ ప్రణాళికతో పాటు పాఠ్యభాగ పథకాన్ని చదవాలి. రెండో భాగంలో పాఠ్య పుస్తకాలైన ప్రధాన వాచకం, నిర్మాణ సూత్రాలు, పాఠ్య పుస్తకాల జాతీయీకరణ, ఉపవాచకం, కృషి పుస్తకం, (Workbook), ఆధ్యాత్మిక దర్శిని లాంటి అంశాలను శ్రద్ధతో అధ్యయనం చేయాలి. ఈ అధ్యాయం నుంచి పాఠ్యాంశాల అన్వయ ప్రశ్నలు అడిగే అవకాశం తక్కువగా ఉంటుంది.

టీఎస్‌పీఎస్సీ టీఆర్‌టీ
ఎస్‌జీటీ - తెలుగు
ప్రత్యేకం

4. విద్యా సాంకేతిక శాస్త్రం-సహ పాఠ్య కార్యక్రమాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా విభజించి చదవాలి. మొదటి భాగంలో బోధనోపకరణాల్లో రకాలైన శ్రవ్య, దృశ్యం, దృశ్య-శ్రవ్య బోధనోపకరణాలను పరిశీలనా దృష్టితో చదవాలి. కొన్నిసార్లు ఈ విభాగం నుంచి అత్యంత కఠినమైన ప్రశ్నలు అడుగుతుంటారు.

రెండో భాగమైన సహ పాఠ్య కార్యక్రమాల్లో భాగంగా భాషా క్రీడలు, వక్తృత్వం, ఉక్త రచన, వ్యాస రచన, పత్రిక నిర్వహణ, భాషా విహార యాత్రలు, సారస్వత సంఘాలు, గ్రంథాలు, పఠనాలయాలు, పరామర్శ గ్రంథాలు, మూల గ్రంథాలకు సంబంధించిన అంశాల గురించి స్థూలమైన అవగాహనతో చదవాలి.

5. సాహిత్య ప్రక్రియలు-బోధనా పద్ధతులు

ఇది మెథడాలజీ సిలబస్‌లో కీలకమైన అధ్యాయం. విస్తృతమైంది. ఎక్కువగా అన్వయ ప్రశ్నలకు అవకాశం ఉన్న అధ్యాయమిది. ఇందులో పద్య బోధన, గద్యబోధన, వ్యాకరణ బోధన, ఉపవాచక బోధన, కథా బోధన, నాటక బోధనలకు సంబంధించి క్షుణ్నంగా అధ్యయనం చేయాలి.

ఆధునిక ధోరణులైన క్రీడా, కిండర్ గార్టెన్, మాంటిస్సోరి, ప్రాజెక్టు, డాల్టన్, కృత్యాధార, నాటకీకరణ పద్ధతులను సూక్ష్మదృష్టితో చదవాలి. ఇందులో భాగంగా కార్యక్రమయుత బోధన, బృంద బోధన, సూక్ష్మ బోధనల గురించి అధ్యయనం చేయాలి. వీటిపై అన్వయాత్మక ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు రావడానికి వీలుంది.

6. మూల్యాంకనం

ఒక పనిని పూర్తి చేసిన తర్వాత అది ఎంతమేరకు ఫలప్రదమైందో తెలుసుకునేందుకు దోహదపడే అంశం మూల్యాంకనం (Evaluation). ఇందులో నిక్షప, పరీక్ష, పరిగణన, మదింపు, మూల్యాంకనం అనే భావనలు, వాటి తారతమ్యాల గురించి సూక్ష్మ దృష్టితో చదవాలి. నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)లో భాగంగా నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలను అధ్యయనం చేయాలి. వ్యాసరూప, లఘుత్తర, అతి లఘుత్తర, లక్ష్యాత్మక ప్రశ్నలపై దృష్టి సారించాలి.

పాటించాల్సిన సూచనలు

- ఆరు అధ్యాయాల సిలబస్‌లో 1, 5 అధ్యాయాలు కీలకమైనవి. వీటి నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.
- గత డీఎస్సీ, టెట్ ప్రశ్నాపత్రాల్లోని మెథడాలజీ ప్రశ్నలను చదవాలి.
- మెథడాలజీ నుంచి డీఎస్సీకి 32 ప్రశ్నలు వస్తాయి. వాటికి 16 మార్కులు. టెట్‌కు 6 ప్రశ్నలుంటాయి. వాటికి 6 మార్కులు. సిలబస్ దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి నోట్స్ తయారు చేసుకోవాలి.
- తెలుగు అకాడమీ డీఎడ్, బీఎడ్ మెథడాలజీ గ్రంథాలు చదవాలి.
- కంటెంట్‌తో అనుసంధానం చేసుకుంటూ మెథడాలజీని చదవాలి.
- పాఠ్య పుస్తక నిర్మాణ సూత్రాలను చదివేటప్పుడు పాఠ్య పుస్తక ఇతివృత్తాలతో అనుసంధానం చేసుకోవాలి.
- ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- మూల్యాంకనంలో వస్తున్న నిత్యనూతన మార్పులను అవగాహన చేసుకుని చదవాలి.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. వక్తృత్వ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో పెంపొందే నైపుణ్యం ఏది? (టెట్-2014)
1) శ్రవణం 2) భాషణం
3) పఠనం 4) లేఖనం

2. భాషా ఉద్దేశాలు ఆరంభాలైతే, అంత్య ఫలితాలు ఏవి? (టెట్-2012)
1) ప్రయోజనాలు 2) పఠన పాటవాలు
3) అభ్యసనం 4) అనువర్తనాలు

3. వాచిక చర్యకు ముఖ్య ఆధారం? (టెట్-2012)
1) అభిప్రాయావళి 2) వైఖరీ నిక్షప
3) పరిపృచ్ఛ 4) ప్రశ్నావళి

4. సాధారణంగా ఉక్త లేఖనాంశాన్ని మూడు సార్లు చెప్పాలి. అలా మొదటిసారి చెప్పినప్పుడు విద్యార్థి చేయవలసింది ఏది? (టెట్-2011)
1) తప్పులు సరిచూసుకోవాలి
2) ఏకాగ్రతతో వినాలి
3) వినాలి - రాయాలి 4) రాయాలి

5. పఠన లేఖనాంశాల్లో పఠనాన్ని ‘స్వభాంశం’ అంటారు. మరి లేఖనాన్ని ఏమంటారు? (టెట్-2011)
1) ప్రేరణాంశం 2) శబ్దాంశం
3) కారకాంశం 4) లక్షణాంశం

6. తరగతి గదిలో విద్యార్థుల శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయుడు దృష్టిసారించాల్సిన ఒక అంశం ఏది? (టెట్-2012)
1) క్షుణ్నంగా పఠనం చేయాలి
2) కఠిన పదాలను పరిచయం చేయడం
3) పాఠాలను బాహ్యంగా చదివించడం
4) పాఠాలను మౌనంగా చదివించడం

7. ‘ధ్వని, భావం మధ్య అనురూపమైన సంబంధం ఉంటుందని, ప్రకృతి అంతా లయాత్మకమని, ప్రతి పదార్థం ప్రకంపనలను కలిగి ఉంటుందని, ఆ ప్రకంపనలకు అనుగుణంగానే వక్త నోట శబ్దాలు వెలువడుతాయి’ అని చెప్పే వాదం ఏది? (టెట్-2012)
1) బౌ-వౌ వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) ధాతు వాదం 4) స్వతస్సిద్ధ వాదం

8. శిక్షణ బదలాయింపు సూత్రాన్ని అనుసరించి ప్రధాన వాచక అధ్యయనం దేనికి తోడ్పడుతుంది? (టెట్-2012)
1) భాషా లక్ష్యాల సాధన ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం
2) మాతృభాష ద్వారా సాధించిన భాషా నైపుణ్యాలను ఇతర భాషల అధ్యయనానికి వినియోగించడం
3) భాషా నైపుణ్యాల అభివృద్ధి ద్వారా భాషా లక్ష్యాలను సాధించడం
4) భాషాభిరుచిని పెంపొందించడం ద్వారా విరామ కాలాన్ని సద్వినియోగం చేయడం

9. ‘భాషకు మూలం కొన్ని ధాతువులే’ అని ప్రతిపాదించినవారు?
1) గార్డి 2) ఎలెన్ గార్డినర్
3) యాస్కాచార్యుడు 4) కాత్యాయనుడు

సమాధానాలు

1) 2 2) 1 3) 4 4) 2 5) 3
6) 1 7) 2 8) 2 9) 3

మాదిరి ప్రశ్నలు

1. భాషను ‘మేథస్సు ప్రసరించే కాంతి’గా వర్ణించిన భాషావేత్త ఎవరు?
1) బెంజిమెన్ వార్ఫ్
2) ఎడ్వర్డ్ సఫైర్ 3) జాన్ స్టువర్ట్‌మిల్
4) ప్రొఫెసర్ విట్నీ

2. భాషను ‘బహుముఖ వ్యవస్థ’గా వర్ణించిన వారెవరు?
1) ఎడ్వర్డ్ సఫైర్ 2) ఫిర్త్
3) విలియం జేమ్స్ 4) హాకెట్

3. ‘ఉన్నత సంక్లిష్ట సూత్రజాలావలయం భాష’ అని ఏ గ్రంథంలో పేర్కొన్నారు?
1) లింగ్విస్టిక్ ఛేంజ్
2) మోడరన్ లింగ్విస్టిక్స్
3) లాంగ్వేజ్ ఈజ్ ది మోడరన్ వరల్డ్
4) ది సైన్స్ ఆఫ్ లాంగ్వేజ్

4. ‘ఏ గూటి చిలుక ఆ గూటి పలుకులు పలుకుతుంది’ అని తెలిపే భాషావాదం ఏది?
1) యోహెహో వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) స్వతస్సిద్ధ వాదం 4) అనుభవ వాదం

5. ఆధునిక భాషా శాస్త్రవేత్తలు సైతం అంగీకరిస్తున్న భాషోత్పత్తివాదం ఏది?
1) భగవద్దత్త వాదం
2) ధాతు వాదం 3) ప్రకంపనా వాదం
4) టట్‌టట్ వాదం

6. ‘డింగ్‌డాంగ్ వాదానికి’ మరో పేరు?
1) పూపూ వాదం 2) స్వతస్సిద్ధ వాదం
3) ప్రకంపనా వాదం
4) సంపాదనా వాదం

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) డింగ్‌డాంగ్ వాదం - మాక్స్ ముల్లర్
2) ధాతు వాదం - యాస్కాచార్యుడు
3) స్వతస్సిద్ధ వాదం - లిబ్నిజ్
4) పూపూ వాదం - కొండెకెల్

8. ‘మాతృభాష తల్లి పాలలాంటిది. పరభాష దాది పాలలాంటిది’ అని పేర్కొన్న వారెవరు?
1) మహాత్మాగాంధీ
2) కొమర్రాజు లక్ష్మణరావు
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

9. ‘పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధంలాంటిది’ అని తెలిపిన వారెవరు?
1) రైబర్న్
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

10. మాతృభాషకు ఉన్న పేర్లు?
1) ప్రాంతీయ భాష
2) దేశీయ భాష - స్థానిక భాష
3) ప్రథమ భాష - అధికార భాష
4) పైవన్నీ

11. ‘శిశువు సౌందర్య దృష్టినీ, ఆనందానుభూతినీ వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష’ అని నిర్వచించినవారు?
1) మహాత్మా గాంధీ
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) గొడవర్తి సూర్యనారాయణ
4) రైబర్న్

12. ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా స్వీకరించడానికి ఆయా రాష్ట్రాలకు అధికారం కల్పించిన రాజ్యాంగ అధికరణ ఏది?
1) 342 2) 345
3) 343 4) 346

13. అధికార భాషా సంఘం ఏ తేదీన ఏర్పడింది?
1) 1968 మార్చి 19
2) 1966 మార్చి 19
3) 1964 ఏప్రిల్ 10
4) 1966 ఏప్రిల్ 1

14. అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు ఎవరు?
1) అయ్యదేవర కాళేశ్వరరావు
2) వావిలాల గోపాల కృష్ణయ్య
3) వందేమాతరం రామచంద్రరావు
4) నండూరి రామకృష్ణమాచార్యులు

15. కింది వారిలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు కాని వారెవరు?
1) ఆచార్య పి. యశోదారెడ్డి
2) ఆచార్య సి. నారాయణరెడ్డి
3) ఆచార్య నాయని కృష్ణకుమారి
4) గజ్జెల మల్లారెడ్డి

16. తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎవరు?
1) డాక్టర్ ఎన్. గోపి
2) బి.ఎస్. రాములు
3) కాలువ మల్లయ్య
4) దేవులపల్లి ప్రభాకరరావు

17. కింది వాటిలో త్రిభాషా సూత్రంలో ద్వితీయ భాషగా హిందీని వ్యతిరేకించిన రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) కేరళ

18. తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ అధికార భాష ఏది?
1) హిందీ 2) ఉర్దూ
3) మరాఠీ 4) కన్నడ

19. ప్రథమ భాషగా తెలుగు బోధనలో ప్రధాన ఉద్దేశం?
1) అర్థ గ్రహణం 2) అభివ్యక్తి
3) గుణ వివేచన 4) పైవన్నీ

20. తెలుగును ద్వితీయ భాషగా ఏయే మాతృభాషల వారు అభ్యసిస్తున్నారు?
1) హిందీ, ఉర్దూ
2) తమిళం, కన్నడం
3) గుజరాతీ, ఒరియా, మరాఠీ
4) పైవన్నీ


21. ద్వితీయ భాషగా తెలుగు బోధన ఉద్దేశం?
1) తెలుగు భాష సంస్కృతిని తెలియజేయడం
2) దైనందిన కార్యక్రమాల్లో తెలుగును ఉపయోగించే నైపుణ్యాన్ని పెంపొందించడం
3) తమ భాషల్లోని భావాలను తెలుగులోకి, తెలుగులోని భావాలను తమ భాషల్లోకి పరివర్తన చేసే పరిజ్ఞానం పెంపొందించడం
4) పైవన్నీ

సమాధానాలు

1) 3 2) 2 3) 3 4) 4 5) 2
6) 3 7) 3 8) 2 9) 3 10) 4
11) 1 12) 2 13) 1 14) 2 15) 3
16) 4 17) 3 18) 2 19) 4 20) 4
21) 4

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపాముని 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణనాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి





కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL

SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE


పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!






ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

దారి కనుక్కోండి





ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

నిరుపేదలకే 'డబుల్' ఇళ్లు

- పనులను త్వరలో పూర్తి చేస్తాం
- మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిరుపేదలైన లబ్దిదారులకు మాత్రమే ఇస్తామని, క్షేత్రస్థాయి సర్వే చేసిన తర్వాతే లబ్ధిదారులను ఎంపిక చేస్తామని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం బాన్సువాడ మండలంలోని ఎర్రమన్నుకుచ్చలో రూ.2.52 కోట్లతో నిర్మిస్తున్న 50ఇళ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే తాడ్కోల్‌లో రూ.32 కోట్లతో నిర్మిస్తున్న 500 డబుల్‌బెడ్‌రూం ఇళ్లపనులు వేగవంతంగా సాగుతున్నాయన్నారు. ఇళ్ల మంజూరు విషయంలో మంత్రి చెప్పినా, నాయకులు చెప్పినా అధికారులు వినవద్దని, క్షేత్ర స్థాయిలో తహసీల్దార్, ఆర్డీవో, రెవెన్యూ సిబ్బంది పరిశీలన జరపాలన్నారు. తప్పుడు సమాచారంతో ఇళ్ల స్థలాలు పొందితే విచారణ చేపట్టి, వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇళ్లు, పెళ్లి నూరేళ్ల పంట అని పేర్కొన్నారు. లాటరీ పద్ధతిలో ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్, ఎంపీపీ రేష్మాబేగం ఎజాస్, జెడ్పీటీసీ జంగం విజయ గంగాధర్, సర్పంచ్ గంగుల గంగారాం, తహసీల్దార్ గోపి, పీఆర్ డీఈఈ విజయ్‌కుమార్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అలీముద్దీన్ బాబా, ఏఎంసీ చైర్మన్ నార్ల సురేష్, సొసైటీ చైర్మన్లు ఎర్వల కృష్ణారెడ్డి, బి.గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ అందె సుజాత, భూషన్‌రెడ్డి, నాయకులు పిట్ల శ్రీధర్, కొత్తకొండ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న మంత్రి పోచారం

24గంటల విద్యుత్ చరిత్రాత్మకం

విద్యుత్తు సరఫరాలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని, రైతులకు 24 గంటల విద్యుత్ చారిత్రాత్మకమని మంత్రి పోచారం అన్నారు. బుధవారం తాడ్కోల్ సొసైటీ ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రైతులకు 24గంటల పాటు విద్యుత్తు సరఫరా చేస్తున్నందున, యాసంగి పంటలకు ఢోకా లేదన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులోనూ పుష్కలంగా నీరున్నందున పంటలకు సరిపడా నీరందుతుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 2019 నుంచి నిజాంసాగర్ ఆయకట్టు కింది పంట పొలాలకు 3 పంటలకు నీరందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నార్ల సురేష్, సొసైటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, సర్పంచ్ గంగారాం, నాయకులు అంజిరెడ్డి, మహ్మద్ ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.

వేగంగా 'డబుల్' నిర్మాణాలు



నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్

కామారెడ్డి క్రైం(కామారెడ్డి): కామారెడ్డి మండలంలోని లింగాయిపల్లిలో నిర్మాణం చేపడుతున్న డబుల్‌బెడ్‌రూం పథకం ఇళ్ల నిర్మాణాలను బుధవారం కలెక్టర్ సత్యనారాయణ సందర్శించారు. చేపడుతున్న పనులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో రూ.2.51కోట్లతో 40 డబూల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. పనులు నాణ్యతతో చేపట్టాలని అధికారులకు సూచించారు.

వైకుంఠదామం సందర్శన..

జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ వైకుంఠదామాన్ని కలెక్టర్ సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. వైకుంఠదామంలో రూ.35లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా షెడ్, స్నానాల గదులు, రెండుబోర్లు, రూ.15లక్షలతో కాంపౌండ్ నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో ఉన్న స్మృతివనంలో రూ.15 లక్షలతో చేపట్టబోయే కాంపౌండ్ పనులను పరిశీలించారు. ఆర్డీవో శ్రీను, పంచాయతీ రాజ్ ఎస్ఈ సిద్ధిరాములు, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయరెడ్డి, ఎంఈ భూమేశ్వర్ తదితరులున్నారు.

సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణాల పరిశీలన..

పట్టణానికి సమీపంలోని అడ్లూర్ శివారులో నూతన కలెక్టరేట్ సమీకృత భవనాల నిర్మాణాలను కలెక్టర్ సత్యనారాయణ సందర్శించారు. పనులు వేగవంతంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిల్డింగ్స్ నేషనల్ హైవే ఇంజినీర్ ఇన్ ఛీఫ్ గణపతిరెడ్డి, ప్రాజెక్ట్ కన్సల్టెంట్ ఉషారెడ్డి ఉన్నారు.

26 నుంచి కొత్త పాస్ పుస్తకాల పంపిణీ

కలెక్టర్ సత్యనారాయణ



భిక్కనూరులో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

భిక్కనూరు: రైతులకు గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొత్తపాస్‌పుస్తకాలను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో భూ రికార్డుల ప్రక్షాళన నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వందశాతం భూమి రికార్డుల ప్రక్షాళన పూర్తయిందని, ఫౌతి కేసులను వెంటనే నమోదు చేశామన్నారు. రైతులకు పారదర్శకంగా రికార్డులు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఆయన వెంట ఆర్‌డిఓ శ్రీనివాస్, తహసిల్దార్ సుధాకర్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

భూరికార్డులను త్వరితగతిన పూర్తి చేయాలి

రాజంపేట (కామారెడ్డి): భూ ప్రక్షాళనకు సంబంధించి భూ రికార్డులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. ఆయన బుధవారం రాజంపేట తహసీల్దార్ కార్యాలయం సందర్శించారు. తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. ప్రస్తుతం మండల అప్‌డేషన్ ప్రాసెస్ నడుస్తుందన్నారు. రికార్డులను సంబంధించి అనెక్షరి వన్ టూ ఫై ఫార్మట్లు పూర్తయినట్లు పేర్కొన్నారు. వన్‌బీ, మాన్యువల్ పనులు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో భూ ప్రక్షాళన విజయవంతంగా పూర్తి చేసినందుకుగాను తహసీల్దార్ జగదీశ్వర్ అభినందించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, ఆర్ఐ రవి, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

త్వరలో డీజీపీ రాక

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): రాష్ట్ర డిప్యూటీ జనరల్ ఆఫ్ పోలీస్(డీజీపీ) మహేందర్‌రెడ్డి త్వరలో జిల్లాకు రానున్నారని పోలీస్ వర్గాలు తెలిపాయి. మహేందర్‌రెడ్డి డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి జిల్లాలో పర్యటించనుండటంతో ఆ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయం వెనుక ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని ఆయన పరిశీలించనున్నారు.



అమ్మో.. నీటితొట్టె..

- నీళ్లను తాకితే విద్యుదాఘాతం..
- పట్టించుకోని పంచాయతీ అధికారులు

ముగ్దుంపూర్ గ్రామంలోని ఓ కాలనీలోని పశువుల నీటితొట్టె నీటిని తాకితే కరెంట్ షాక్ కొడుతోంది. మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు పశువుల తొట్టె నిర్మించారు. ఆ పక్కనే సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌పార్మర్ ఉండగా దీనికి సంబంధించిన ఎర్తింగ్ వైరు మూలంగా నీటితొట్టెకు విద్యుత్ సరఫరా అవుతోంది. దాంతో పశువుల తొట్టెవైపు రైతులు తమ జీవాలను వెళ్లనీయడం లేదు. అంతేకాకుండా కాలనీవాసులు, గ్రామస్తులకు పశువుల తొట్టె అంటేనే భయం పట్టుకుంది. నెల రోజుల నుంచి పశువుల నీటి తొట్టె నీటికి కరెంట్ షాక్ కొతుడుతున్నా పంచాయతీ అధికారులు, ట్రాన్స్‌కో అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలియక చిన్నారులు తొట్టెవెపు వెళ్తే పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. - నిజాంసాగర్

రాష్ట్రంలో మనమే ఫస్ట్!

- రైతులకు ఖరీఫ్ ధాన్యం డబ్బుల చెల్లింపులో..
- 31,517 మందికి రూ.24 కోట్ల 30 లక్షలు

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన ధాన్యం విక్రయించిన రైతులకు డబ్బులు చెల్లించడంలో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా కలిపి దాదాపు 150 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన సివిల్ సప్లయీస్ అధికారులు 1,51,134 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి సేకరించారు. మొత్తం 31,517 రైతుల వద్ద ధాన్యాన్ని సేకరించిన అధికారులు మద్దతు ధర ప్రకారం రూ.24కోట్ల 30లక్షలు రైతులకు చెల్లించారు.

గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డి క్రైం: ఆసరా పింఛన్లు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సత్యనారాయణ, ఆయా మండలాల ఎంపీడీవోలకు సూచించారు. వృద్ధులకు పింఛన్ అందివ్వడంలో అలసత్వం చేయరాదన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ జనహిత భవన్‌లో బుధవారం ఆయాశాఖల అధికారులతో స్వచ్ఛభారత్, జాతీయ ఓటర్ల దినోత్సవం, గణతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా మిగిలిన లింగంపేట, మాచారెడ్డి, బిచ్కుంద, సదాశివనగర్, గాంధారి మండలాల్లోని కొన్ని గ్రామాల్లో ఓడీఎఫ్ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మిలీనియం ఓటర్లుగా గుర్తించిన వారికి సన్మానం, గుర్తింపు పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వారి వివరాలను సీఈఓ వెబ్‌సైట్‌లో పొందుపర్చాలన్నారు. జనవరి 18, 21, 24 తేదిల్లో వ్యాసరచన, వ్యక్తిత్వ పోటీలను నియోజకవర్గ, జిల్లా స్థాయిలో నిర్వహిస్తామన్నారు. ఈనెల 25న ముగ్గుల పోటీలు నిర్వహించాలన్నారు. 18, 21 తేదిల్లో యువ ఓటర్ల దినోత్సవంగా కార్యక్రమాలు జరుపాలన్నారు. 2కే, 3కే, 5కే రన్ కార్యక్రమాలు స్వచ్ఛంద సంస్థలతో కలిసి నిర్వహించుకోవాలన్నారు. గణతంత్ర్య దినోత్సవ సందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ సత్తయ్య, ఎస్పి శ్వేత, డిఆర్‌డిఏ పీడీ చంద్రమోహన్‌రెడ్డి, సీపీఓ శ్రీనివాస్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

హలో సాక్షి..
బాన్సువాడ : 99519 07862,
బాన్సువాడ టౌన్ : 94402 11363,
బీర్కూర్ : 97053 46569

సాక్షి
కామారెడ్డి
గురువారం | జనవరి | 4 | 2018





బిచ్కుంద: మండల కేంద్రంలోని 7వ వార్డు టీచర్స్ కాలనీలో 20 ఏళ్ల నుంచి మురికి కాలువలు నిర్మించ లేదు. మురికి నీరు రోడ్డు పైనే పారుతోంది.. పంచాయతీ అధికారులు స్పందించి మురికి కాలువలు నిర్మించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9951907862
9705346578

సావిత్రిబాయి పూలేకు నివాళి

బాన్సువాడ/నిజాంసాగర్/ బిచ్కుంద / మద్నూర్/ పిట్లం : భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతి బుధవారం బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో, విద్యార్థి సంఘాలు, వివిధ యువజన సంఘాలు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.



బాన్సువాడ: సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద విద్యార్థుల నివాళి



నిజాంసాగర్: వడ్డేపల్లిలో విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న హెచ్‌ఎం సమత



బిచ్కుంద: మాట్లాడుతున్న ఎంపీపీ లలిత



పిట్లం: నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు



మద్నూర్: కేజీబీవీలో..

న్యూస్ బాక్స్

కేసీఆర్ కిట్‌పై అవగాహన



నస్రుల్లాబాద్: నెమ్లీ గ్రామంలో గల వెల్‌నెస్ సెంటర్ కం సబ్ సెంటర్‌లో బుధవారం గ్రామ స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆరోగ్య సూపర్‌వైజర్ కృష్ణ వేణి కేసీఆర్ కిట్‌పై అవగాహన కల్పించారు. అమ్మాయి పుడితే రూ.13 వేలు, అబ్బాయి పుడితే రూ.12 వేలు నాలుగు విడుతలలో అందుతాయన్నారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ శ్రీలత, ఆరోగ్య కార్యకర్త స్రవంతి, సులోచన, ఆశా వర్కర్ సురేఖ పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్: ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో బుధవారం గ్రామ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆరోగ్య కార్యకర్త ఆస్మ గర్భిణులు, బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరోగ్య లక్ష్మి పథకాన్ని అందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ పథకం కింద అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి రోజు పాలు గుడ్డు తీసుకోవాలన్నారు. కమిటీ అధ్యక్షులు అంజమ్మ, అంగన్‌వాడీ టీచర్ గౌరవ్వ, గంగామణీ, ఆశకార్యకర్తలు కవిత, లావణ్య, గ్రామ సంఘం సభ్యులు వనజ తదితరులు పాల్గొన్నారు.

'గుట్కా విక్రయించొద్దు'



బిచ్కుంద: మండల కేంద్రంలో కిరాణ దుకాణాల్లో గుట్కా ప్యాకెట్లు అమ్మవద్దని బుధవారం ఎస్సై నాగరాజు దుకాణాలలో తనిఖీలు చేపట్టారు. నిషేధించిన గుట్కాలను విక్రయించడం నేరమని యజమానులను సూచించారు. నాసిరకం సరుకులు, నూనె విక్రయిస్తే సమాచారం ఇవ్వాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని కోరారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

విద్యార్థులకు స్వెటర్ల పంపిణీ



మద్నూర్: రుద్ర ఫౌండేషన్ సేవలు అభినందనీయమని బాన్సువాడ ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. మంగళవారం ఆయన డోంగ్లీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన స్వెట్టర్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రుద్ర ఫౌండేషన్ ఆద్వర్యంలో పాఠశాలకు చెందిన 72 మందికి నిరుపేద విద్యార్థులకు స్వెటర్లు పంపిణీ చేశారు. స్థితిమంతులు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రుద్ర ఫౌండేషన్ అధ్యక్షురాలు కవితా శివరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక



పిట్లం: బొల్లక్ పల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాఠశాల యాజమాన్య కమిటీ(ఎస్ఎంసీ)సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాలలో గతంలో పని చేసిన పాఠశాల ఎస్ఎమ్‌సి చైర్మన్ కూమారుడు వేరే పాఠశాలకు వెళ్లడంతో సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నరు. చైర్మన్‌గా అవుసుల సత్యనారాయణ, వైస్ చైర్మన్‌గా రుక్మిణిని ఎన్నుకోవడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు ఇందిరా మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు ప్రతి నెలాకమిటీ సమావేశాలకు హాజరుకావాలని కోరారు.కమిటీ విధులు,బాధ్యతలు సభ్యులకు ఆప్రాంత సీఆర్‌పీ గోపాల్ వివరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది సుధాకర్, రమేశ్, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం..

బిచ్కుంద: మున్నూరు కాపు సంఘం మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు మామిళ్ల అంజయ్య ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడ్డం అరవింద్, రైతు అధ్యక్షుడిగా హాజి బాల్‌రాజ్, యూత్ అధ్యక్షుడిగా వాజిద్‌నగర్ మొగులయ్యను ఎన్నుకున్నారు. మహిళా అధ్యక్షుడిగా సాయిని గాయత్రి ఇతరులను సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దడ్గి నాగ్‌నాథ్, జిల్లా రైతు మహిళా అధ్యక్షురాలు పద్మజ, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు అయ్యప్ప స్వాములు



మద్నూర్: అయ్యప్ప స్వాములు మంగళవారం స్థానిక సలబత్‌పూర్ హనుమాన్ మందిరంలో పూజలు నిర్వహించారు. గురుస్వాములు లక్ష్మణ్, అనిల్, రాజు ప్రత్యేక పూజలు చేసి స్వాములకు ఇరుముడులు కట్టి నెత్తిన పెట్టారు. శబరిమలలో దీక్ష విరమణ చేయనున్నట్లు వారు తెలిపారు. గ్రామస్థులు మంగళహారతులు పట్టి వీడ్కోలు పలికారు.


నేత్ర వైద్య శిబిరం



పిట్లం: మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో బుధవారం లయన్స్ క్లబ్ శాఖ వారు నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు మల్లేశం 43 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 15 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. వీరిని ఆపరేషన్‌నిమిత్తం బోధన్‌కంటి ఆసుపత్రికి తరలించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సంతోష్, లయన్స్ క్లబ్ సభ్యులు లక్ష్మీనారాయణ, సంగప్ప, వేణు, వైద్యాధికారులు నాగయ్య, నరేందర్, శివకుమార్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

మద్నూర్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని, లేదంటే రానున్న ఎన్నికల్లో మాదిగలు తమ సత్తా చాటుతారని ఎమ్మార్పీఎస్ జుక్కల్ ఇన్‌చార్జి బాలాజీ కర్రెవార్ అన్నారు. మంగళవారం తహసీల్ కార్యాలయం ఎదుట ఎస్సీ వర్గీకరణ కోసం నిరసన తెలిపి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో విజయ్, నాందేవ్, సోపాన్, సురేష్, మాదవ్‌రావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



హలో సాక్షి..

నిజాంసాగర్ : 97053 46578,
జుక్కల్ : 94924 77702,
బిచ్కుంద : 97053 46574
మద్నూర్ : 97053 46572,
పిట్లం : 9912740786

వెండితెర

బాన్సువాడ

ఎంసీప : మహేశ్వరి
2కంట్రీస్ : వెంకటేశ్వర
11.15, 2.15, 6.15, 9.15

జుక్కల్

జవాన్ : పరమేశ్వరి(బిచ్కుంద)
జవాన్ : వెంకటేశ్వర(పిట్లం)
11.15, 2.15, 6.15, 9.15

నామమాత్రంగా గ్రామసభలు

నస్రుల్లాబాద్: మండలంలో గ్రామ పంచాయతి పరిధిలోని అభివృద్ది లను మెరుగు గురించి ప్రతి మూడు నెలలకు ఒక సారి జరిగే గ్రామసభలు చప్పగా సాగాయి. గ్రామ ప్రజలు అధికారుల కోసం నిరీక్షించి వెను తిరిగివెళ్లారు. గ్రామస్తులందరు వెళ్లాక మెల్లగా వచ్చి గ్రామ పంచాయతి సిబ్బంది పంచాయతీ ఆదాయ వ్యయాలను చదివి వినింపించారు. నస్రుల్లాబాద్ స్థానిక గ్రామ పంచాయతి భవనంలో సర్పంచ్ అరిగె సాయిలు, ఎంపిటిసీ కంది మల్లేష్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో అధికారులంతా సమయ పాలన పాటించిన ప్రజల లేక పోవడం విశేషం. నెమ్లీ గ్రామ కార్యదర్శి సునిత , సూపర్ వైజర్ శ్రీలత సమక్షంలో పంచాయతి ఆదాయ వ్యయాలు చదివి వినిపించారు. మైలారం గ్రామంలోని గ్రామ సభ సర్పంచ్ సాయిరాం అధ్యక్షతన జరిగింది. బొప్పాస్ పల్లి గ్రామ సభలో ఫీల్డ్ అసిస్టెంట్‌పై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. సూపర్ వైజర్ కృష్ణవేణి, అంగన్వాడి సూపర్ వైజర్ శ్రీలత, ఏఎన్ఎంలు ఆస్మా,స్రవంతి, సులోచన, అంగన్వాడి టీచర్లు గౌరవ్వ, గంగామణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్

మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

జుక్కల్: గుల్లా, కౌలాస్, వజ్రఖండి, విఠల్‌వాడి, బస్వాపూర్ గ్రామాలలో బుధవారం గ్రామ సభలను నిర్వహించారు. సంవత్సర కాలంగా గ్రామ పంచాయతీలో చేపట్టిప అభివృద్ధి పనులను, నిధుల వివరాలను గ్రామ సభలో వెల్లడించారు. ప్రతీ ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని కోరారు. సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమస్యలపై అధికారుల నిలదీత

నిజాంసాగర్: సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ గ్రామ సభలో పంచాయతీ అధికారులను గ్రామస్థులు నిలదీశారు. బుధవారం గోర్గల్, మల్లూర్, తున్కిపల్లి, కొమలంచ, సింగితం, ఆరేడ్, ముగ్ధుంపూర్ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ముగ్ధుంపూర్, మల్లూర్ గ్రామ సభల్లో పంచాయతి అధికారులు పనితీరుపై గ్రామస్తులు మండిపడ్డారు. తమ సమస్యలను తీర్చే వరకు గ్రామ సభ జరుపవద్దని ముగ్ధుంపూర్‌లో గ్రామసభను వాయిదా వేయించారు. వృద్దులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు మూడు నెలల నుంచి పింఛన్లు అందడం లేదన్నారు. పింఛన్ల కోసం బాన్సువాడ, నెమ్లి గ్రామాలకు వెళ్తున్నా, అక్కడ ఇవ్వడంలేదని లబ్ధిదారులు వాపోయారు. ముగ్ధుంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.18 లక్షలు మంజూరు చేసింది. ఐహెచ్ఎల్ నిర్మాణం కోసం వచ్చిన డబ్బులను పంచాయతీ అధికారులు డ్రాచేసినా, మరుగుదొడ్లు నిర్మించిన తమకు బిల్లులు ఇవ్వలేదని పలువురు లబ్ధిదారులు నిరసన వ్యక్తం చేశారు.



అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

మండల స్థాయి అధికారులు వచ్చేవరకు వాయిదా వేయాలని పట్టుబట్టడంతో సభనువాయిదా వేశారు. మల్లూర్‌లో మరుగుదొడ్ల బిల్లుతోపాటు సమస్యలపై గ్రామస్థులను నిలదీశారు. ఆయా గ్రామాల సర్పంచులు పట్లోళ్ల లక్ష్మి, లిలితా బాయి, పుప్పాల లచ్చవ్వ, సాదుల సత్యనారాయణ, ఆనంద పల్లి వీరమణి, సవాయిసింగ్, ఎంపీటీసీ సభ్యులు లింగాల వసంత, కలకొండ శైలజ, పంచాయతీకార్యదర్శులు రఘుపతి రెడ్డి, భరద్వాజ్, క్యాకప్ప, సుదాకర్, సంద్యారాణి ఉన్నారు.

శబరిమల బయలుదేరిన స్వాములు



బీర్కూర్ : అయ్యప్ప మాలాధారణ గావించి అత్యంత 41 రోజుల పాటు దీక్ష చేపట్టిన స్వాములు దీక్ష విరమణ కోసం మంగళవారం ఇరుముడితో శబరిమల బయలుదేరారు. వీరికి మండల కేంద్రంలోని హనుమాన్ మందిరంలో గురుస్వాములు ప్రత్యేక పూజలు చేసి నెత్తిన ఇరుముడి పెట్టారు. ప్రత్యేక పూజలు చేశారు. లింగం గురుస్వామి, క్రిష్ణారెడ్డి, మాదప్ప గురుస్వామి, సుధాకర్‌యాదవ్, ఆనంద్, సదానంత, కోటిస్వామి తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం చోరీ

నిజాంసాగర్: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఆవరణలో పార్కింగ్ చేసిన ఏపీ 25–ఎహెచ్ 5244 నంబర్ గల ద్విచక్రవాహనం బుధవారం మధ్యాహ్నం చోరీకి గురైంది. తున్కిపల్లి గ్రామానికి చెందిన మాగి మహేశ్ అనే వ్యక్తి తహసీల్ కార్యాలయానికి పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై వచ్చారు. కార్యాలయం ఆవరణలో ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి కార్యాలయంలోకి వెళ్లారు. పనులు పూర్తవడంతో బయటకు వచ్చేసరికి వాహనం కన్పించలేదు. చుట్టు పక్కల వెతికినా ఆచూకీ లేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

చెరువులో చేపల మృత్యువాత

నిజాంసాగర్: ముగ్ధుంపూర్ పెద్ద చెరువులో 15 రోజుల నుంచి చేపలు మృత్యువాత పడుతున్నాయి. గ్రామ శివారులోని పెద్ద చెరువులో మూడు నెలల కిందట ప్రభుత్వ పరంగా చేపలను విడుదల చేశారు. చెరువులో నీటి నిల్వలు పుష్కలంగా ఉన్నప్పటికి చేపలు మృతిచెందడంతో స్తానిక మత్స్య కార్మికులు ఆందోళన చెందుతున్నారు. మత్స్యశాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. అధికారులకు స్పందించాలని కోరుతున్నారు.

పాఠశాల తనిఖీ

నస్రుల్లాబాద్: మైలారం ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యాధికారి నాగేశ్వర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల సిబ్బందికి సమయ పాలన పాటించాలని అన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన చేశారు. భోజనం విద్యార్థులకు రుచికరంగా వండాలని వంట సిబ్బందికి ఆదేశించారు. ప్రతి రోజు రుచికరమైన భోజనం చేసున్నారా? లేదా అని విద్యార్థులకు ఆరా తీశారు. ప్రధానోపాధ్యాయులు మేకల విఠల్, సిబ్బంది సంజీవ్ ఉన్నారు.

విజయవంతం చేయండి

బీర్కూర్: ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహించే గ్రామసభలకు ప్రజలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీవో భరత్‌కుమార్ కోరారు. బుధవారం బరంగెడ్గి, అన్నారం, తిమ్మాపూర్, నస్రుల్లాబాద్ మండలంలోని మిర్జాపూర్, నాచుపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. 5న మండలంలోని అంకోల్, కిష్టాపూర్, భైరాపూర్, దామరంచ,దుర్కి గ్రామాల్లో, 6న బీర్కూర్, బొమ్మన్‌దేవుపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నిజాంసాగర్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దయ్యే వరకు ప్రభుత్వంతో పోరాటం చేస్తామని సీపీఎస్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు సురేందర్ అన్నారు. సీపీఎస్ రద్దు కోసం ఈ నెల 7న గజ్వేల్‌లో నిర్వహించ తలపెట్టిన అయుత ధర్మదీక్ష పోస్టర్లను బుధవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం వద్ద అధికారుల చేతులమీదుగా ఆవిష్కరించారు. తహసీల్దార్ నాగరాజుగౌడ్, ఎంఈవో బలిరాం రాథోడ్, పీఆర్టీయు మండల అద్యక్షుడు బాస్కర్‌గౌడ్, కార్యదర్శి సంతోష్ పీఆర్టీయు నాయకులు కలకొండ నారాయణ, జ్యోషిశ్రీదర్, పండరి, కృష్ణాగౌడ్, దుర్గయ్య, లక్ష్మణ్, సంతోష్, నగేష్, జనార్దన్ ఉన్నారు.

కామారెడ్డికి తరలిన నాయకులు



జుక్కల్: లాడేగాం గ్రామం నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు కామారెడ్డికి తరలివెళ్లారు. మంద కృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా కామారెడ్డిలో చేపడుతున్న కార్యక్రమానికి తరలివెళ్లినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు కొండయ్య పేర్కొన్నారు. డప్పులు, వాయిద్యాలతో తరలివెళ్లారు.

‘తెలంగాణ’ సంబరాలు విజయవంతం

బాన్సువాడ: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సహకారంతో నిర్వహించిన తెలంగాణ సాంస్కృతిక సంబరాలు విజయవంతమయ్యాయని మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఏఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 35 పాఠశాలల నుంచి విచ్చేసిన విద్యార్థులు వివిధ రకాల నృత్యాలతో అందరినీ ఆకట్టుకొన్నారు. సంబరాలకు సహకరించిన ఉపాధ్యాయులు, పార్టీ నాయకులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

విజేతలకు రూ.50వేల బహుమతి

సాంస్కృతిక సంబరాల్లో విజేతలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి రూ.50వేల బహుమతులను అందజేశారు. ప్రథమ స్థానంలో వాసవి విద్యాలయం నిలవగా, వీరికి రూ.20వేల నగదుతో పాటు మెమెంటో, ద్వితీయ స్థానంలో ఆక్స్‌ఫర్డ్ స్కూల్ నిలవగా రూ.15వేలు, తృతీయ స్థానంలో సింధూ స్కూల్ నిలవగా రూ.10వేలు, 4వ స్థానంలో హన్మాజిపేట ప్రభుత్వ పాఠశాల రాగా రూ.5వేల నగదును మంత్రి తనయుడు పోచారం సురేందర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ ఎర్వల కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, మహ్మద్ ఎజాస్, దాసరి శ్రీనివాస్, నార్ల రవీందర్, పోతురెడ్డి, అలీముద్దీన్ బాబా, వెంకన్న, డాకయ్య, నారాయణరెడ్డి పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం



మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులు

ఇంటర్వ్యూ

లక్ష్మణ్, ఉద్యానశాఖ అధికారి, బిచ్కుంద

అంశం : సబ్సిడీ పరికరాలు



- రైతులకు రాయితీపై పరికరాలు ఇస్తున్నారా?
- ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీపై స్ప్రింక్లర్లు, డ్రిప్పు ఇతర చిన్న, సన్నకార రైతులకు 90శాతంపై, మల్చింగ్ షీట్ 50 శాతంపై ఎస్సీ, ఎస్టీ రైతులకు అందిస్తున్నం. అవసరం ఉన్న రైతులు సంప్రదించవచ్చు.
- ఇతర ఏదైనా పరికరాలు రాయితీపై అందిస్తున్నారా?
- షేడ్‌నెట్ కోసం ఎస్సీ, ఎస్టీలకు 95 శాతం రాయితీ, తైవాన్ పంపులు, టార్ఫలిన్ కవర్లు 50 శాతం రాయితీపై అందిస్తున్నం.
- పండ్ల తోటలపై రాయితీ ఉందా?
- మామిడి, జామ, దానిమ్మ పండ్ల తోటలు పెంచేందుకు ముందకు వచ్చిన రైతులకు 40 శాతం రాయితీపై మొక్కలు అందిస్తున్నాం. గ్రామాల్లో అవగాహన కూడా కల్పిస్తున్నాం.



గాంధారి: మండల కేంద్రంలో పశువుల ఆస్పత్రి నుంచి బాల్‌రాజు గుడి వద్దకు వెళ్లే రోడ్డులో గుడి వద్ద సీసీ రోడ్డుకు అడ్డంగా మురికి నీరు పారుతోంది. ప్రజలు, గుడికి వెళ్లే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ పాలకవర్గం సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9705346576

సావిత్రిబాయి పూలేకు నివాళి

సదాశివనగర్/ఎల్లారెడ్డిరూరల్/ తాడ్వాయి: దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతి బుధవారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, విద్యార్థి సంఘాలు, వివిధ యువజన సంఘాలు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, సదాశివనగర్‌లో బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో, తాడ్వాయిలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు.



ఎల్లారెడ్డిరూరల్:చిత్ర పటానికి పూల మాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు



సదాశివనగర్: బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో..



తాడ్వాయిలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో..

న్యూస్ బాక్స్

విద్యార్థుల స్వయం పాలన

నాగిరెడ్డిపేట:



సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మల్తుమ్మెద ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహిచిన స్వయం పాలన దినోత్సవం ఉపాధ్యాయులు, విద్యార్థులను అలరించింది. పాఠశాల హెచ్‌ఎంగా ఆత్మ, పీఈటీగా శ్రీకాంత్, డీఈవోగా నాగరాజు, ఎంఈవోగా ప్రమిల, అటెండర్‌గా నరేశ్ వ్యవహరించారు. వీరితో పాటు మరో ఎడుగురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులు విద్యాబోధన చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్‌ఎం ఉమారాణి, పీఈటీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడిలోకి బడి బయటి పిల్లలు



లింగంపేట: ముస్తాపూర్ గ్రామ శివారులో ఇటుక బట్టీల తయారీ కార్మికుల పిల్లలను హెచ్‌ఎం వెంకటయ్య, సీఆర్‌పీ విజయ్ బుధవారం బడిలో చేర్పించారు. ఇటుకల తయారీ కోసం మహారాష్ట్ర నుంచి వలస వచ్చిన కూలీల పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఇటుక బట్టీల సమీపంలోని ముస్తాపూర్ ప్రాథమిక పాఠశాలలో 8 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

చివరి ఆయకట్టుకూ నీరందాలి



నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి

ఎల్లారెడ్డి: పోచారం ప్రాజెక్టు పరిధిలో చివరి ఆయకట్టు వరకూ నీరందేలా రైతులు సహకరించాలని ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం దేవునిపల్లి గ్రామ శివారులో పోచారం కెనాల్ నుంచి యాసంగి పంటలకు నీటిని విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తమ పంటలకు కావలిన నీటిని సద్వినియోగం చేసుకుని చివరి ఆయకట్టు రైతులకు నీరందేలా సహకరించాలని అన్నారు. పోచారం ప్రాజెక్టు పరధిలోని బీ జోన్‌కు ఈఏడాది 3,806 ఎకరాల పంటల సాగుకు నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. తహసీల్దార్లు వీఆర్‌ఏలను డిస్ట్రిబ్యూటరీల వద్ద కాపాలా ఉంచాలని సూచించారు.ఆర్డీవో దేవేందర్‌రెడ్డి, తహసీల్దార్ అంజయ్య, ఎంపీపీ నక్క గంగాధర్, జెడ్పీటీసీ సామేల్, ఏఎంసీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఎంపీటీసీలు శేకావత్, రవీందర్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ సాయిలు, టీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు విద్యాసాగర్, ప్యాలాల రాములు, పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ వెంకటేశం, నీటి పారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు, ఏఈ మోహన మురళి, నాయకులు ఉన్నారు.

పనులు వేగవంతం చేయండి

ఎల్లారెడ్డిరూరల్: షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. రూ.80 లక్షల మార్కెట్ కమిటీ నిధులతో జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులు ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని అన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

తాడ్వాయి: ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్ఫెడ్ డీఎం చంద్రశేకర్ అన్నారు. మండల కేంద్రంలోని సింగిల్ విండో ఆద్వర్యంలో బుధవారం మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మార్ఫెడ్ సిబ్బంది గుర్తించిన ఏగ్రేడ్ మక్కలనే క్వింటాలుకు రూ.1425 చొప్పున కొనుగోలు చేస్తారని, డబ్బులను వారంలోపు రైతులు ఖాతాలో జమ చేస్తారని అన్నారు. బీగ్రేడ్ మక్కలను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు అడిగారు. నెల వరకు పొడగించాలని డిమాండ్ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యాంరావు, సింగిల్ విండో చైర్మన్ సంజీవరెడ్డి, ప్రత్యేకాధికారి నగేష్, రైతులు భాస్కర్‌రెడ్డి, భాస్కర్‌రావు, వెంకట్‌రెడ్డి,బల్‌వంతురావు, గంగయ్య, మహిపాల్‌రెడ్డి, కార్యదర్శి సురేందర్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



లింగంపేట: నల్లమడుగు ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయుత ధర్మదీక్ష పోస్టర్లను హెచ్‌ఎం వేణుగోపాలస్వామి ఆవిష్కరించారు. టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర కార్యదర్శి వడ్ల సురేష్ మాట్లాడారు. గజ్వేల్‌లో జనవరి 7న తలపెట్టిన ఆయుత ధర్మ దీక్షకు ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు. సీపీఎస్‌ను రద్దుచేసే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, దయానంద్, రామారావు, కిరణ్, శ్రీనివాస్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

జోరందుకున్న చెరుకు క్రషింగ్

సదాశివనగర్: మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ జోరందుకుంది. ఈ సీజన్‌లో 3 లక్షల 50వేల టన్నుల క్రషింగ్ ఆడించాలని యాజమాన్యం లక్ష్యం పెట్టుకుంది. ఈ క్రమంలో మంగళవారం నాటికి లక్ష 47వేల190 టన్నుల క్రషింగ్ జరిగినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రసిడెంట్ వేణుగోపాల్‌రావు తెలిపారు. క్రషింగ్ పూర్తయ్యే వరకు రైతులు సహకరించాలని ఆయన కోరారు.


సాక్షి కామారెడ్డి
గురువారం | జనవరి | 4 | 2018

వెండితెర



ఎల్లారెడ్డి
లక్ష్మి టాకీస్: ఎంసీఏ
11.00, 2.00, 6.00, 9.00

అధికారులు తీరు మార్చుకోవాలి

లింగంపేట: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎంపీపీ ఆసియామోహిద్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు అధికారులు పర్సంటేజీలు తీసుకోవడం పట్ల మండిపడ్డారు. సీసీరోడ్లు, బీటీరోడ్లు, కల్వర్టులు, తాగునీటి ట్యాంకులు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు దశలవారిగా పూర్తి చేసిన వారికి ఎంబీలు, చెక్ మేజర్ చేయడానికి పీఆర్ఏఈ, డీఈలు 2 నుంచి 4 శాతం పర్సంటేజీలు ఇస్తేనే బిల్లులు ఇస్తున్నారని సర్పంచ్‌లు నిరసన వ్యక్తం చేశారు. అధికారులు పద్దతి మార్చుకుని ప్రజాప్రతినిధులకు సహకరించాలన్నారు. లింగంపేట బస్టాండులో మరుగుదొడ్లు, తాగునీరు ఏర్పాటు చేసి ఎక్స్‌ప్రెస్ బస్సును నడపాలని తీర్మానించారు. గ్రామాల్లో వీఆర్‌వోలు, వీఆర్ఏలు అందుబాటులో ఉండడం లేదని సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఆటో స్టాటర్లు తొలగించాలన్నారు. కామారెడ్డి కేకేవై రోడ్డు నుంచి లింగంపల్లి గ్రామం వరకు రూ.15 లక్షలు బీటీరోడ్డు మంజూరైనా 3 సంవత్సరాలుగా ఎందుకు పనులు ప్రారంభించడంలేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. రేషన్ దుకాణాల్లో 3 నెలలు తప్పనిసరిగా వేలి ముద్రలు బయోమెట్రిక్ ద్వారా ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో ఉపాధ్యాయులు సమపాలన పాటించకపోవడం పట్ల ఎంపీపీ మండిపడ్డారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సంగమేశ్వర్, ఎంపీడీవో శంకర్‌రెడ్డి, తహసిల్దార్ మోతీసింగ్, ఈవో పీఆర్‌డి వెంకటేశం, సర్పంచ్‌లు అఫ్రోజ్, బాల్‌రెడ్డి, మన్నె గంగయ్య, నర్వ జయమ్మ, నారాయణ, ఎంపీటీసీలు లక్ష్మి, నారాయణ, ఖాసీం, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న ప్రజాప్రతినిధులు

సీసీరోడ్లు వేయాలని తీర్మానం

నాగిరెడ్డిపేట: జప్తిజాన్కంపల్లిలో బుధవారం సర్పంచ్ సాయిలు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో తాగునీటి కోసం అవసరమైన బోరుబావులను తవ్వించాలని, పలు కాలనీల్లో సీసీరోడ్లను ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. బహిరంగ మల విసర్జన చేసేవారికి రూ. 1,000 చొప్పున జరిమానా విదించాలని గ్రామసభలో నిర్ణయించారు. గ్రామ సభలో పంచాయతి కార్యదర్శి సందీప్, ఎంపీటీసీ సభ్యురాలు కామిని దేవిశ్రీ, క్షేత్రసహాయకుడు రాములు, ఏఎన్ఎం సంధ్య, అంగన్‌వాడి కార్యకర్త సబిత పాల్గొన్నారు.

సదాశివనగర్: తుక్కోజివాడి, భూంపల్లి, మర్కల్, రామారెడ్డి మండలంలోని ఉప్పల్‌వాయి, పోసానిపేట్ గ్రామాల్లో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాలపై తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సునంద నవీన్‌కుమార్, లక్ష్మిబాయి భాస్కర్ రావ్, ఉదయ నర్సింహా రెడ్డి, అరవింద్ గౌడ్, రాజవ్వ, పంచాయితీ కార్యదర్శులు చంద్రకళ, పద్మ, నర్సయ్య పాల్గొన్నారు. సదాశివనగర్ మండలంలోని మల్లుపేట్, ధర్మారావ్‌పేట్, జనగాం గ్రామాల్లో, రామారెడ్డి మండలంలో గిద్ద, రంగంపేట్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. గ్రామాల్లో ప్రజలు అందుబాటులో ఉండి సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



జప్తిజాన్కంపల్లిలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం



సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

గాంధారి: బాలికలు సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు తానాజీరావు అన్నారు. స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ ముఖ్యఅథితిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయాగౌడ్, ఎంఈవో సేవులా, సర్పంచ్ సత్యం ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఐహెచ్‌ఎల్ పూర్తి కావాలి

లింగంపేట: బోనాల్ గ్రామంలో వంద శాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సర్పంచ్ కుర్మ లక్ష్మి అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. గ్రామంలో 95 శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయినట్లు ఆమె పేర్కొన్నారు. మిగిలిన వారు తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. గ్రామానికి సీసీరోడ్లు, మురికికాల్వలు, బోరు మోటారు, పశువుల తొట్లు నిర్మాణం కోసం రూ.9.17లక్షలతో పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో సాయిలు, ఉప సర్పంచ్ ప్రతాప్‌గౌడ్, కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

13 మందికి వైద్య పరీక్షలు

ఎల్లారెడ్డిరూరల్: పట్టణంలోని భవిత భవణంలో అంగ వైకల్యం గల చిన్నారులకు ఫిజియోథెరపీ వైద్య పరీక్షలను నిర్వహించారు. బుధవారం నిర్వహించిన క్యాంపులో అంగవైకల్యం గల చిన్నారులకు ఫిజియోథెరపి ద్వారా చిన్న వ్యాయామాలను చేయడం వలన అంగవైకల్యం దూరమవుతుందని ఫిజియోథెరపీ వైద్యులు రామస్వామి అన్నారు. ఎంఈవో వెంకటేశం, భవిత సిబ్బంది, వెంకటేశం, శివకుమార్ తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



సదాశివనగర్: కుప్రియాల్ గీతాంజలి హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాంటెండెంట్ సుధాకర్, ప్రిన్సిపాల్, విష్ణువర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆనంద్ తెలిపారు. పాఠశాలకు చెందిన కపూర్‌సింగ్ (8వ తరగతి) అండర్–14 విభాగంలో, శ్రీకర్ 10వ తరగతి అండర్ –17 విభాగంలో జాతీయస్థాయికి ఎంపికయ్యారు. కపూర్‌సింగ్ ఈనెల 20న కర్ణాటకలో జరిగే జాతీయస్థాయి త్రోబాల్ పోటీల్లో పాల్గొనను న్నారు. శ్రీకర్ చత్తీస్‌ఘడ్‌లో జరిగే త్రోబాల్ పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు. విద్యార్థులను, ఉపాధ్యాయులు అభినందించారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నాగిరెడ్డిపేట: సీపీఎస్ విదానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విదానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న తలపెట్టిన దీక్షకు సంబందించి వాల్‌పోస్టర్లను బుధవారం సీపీఎస్ ఉద్యోగులు మండల పరిషత్ కార్యాలయంతో పాటు ఎంఈవో కార్యాలయం ఎదుట ఆవిష్కరించారు.సీపీఎస్ ఉద్యోగుల సంఘం మండల నాయకులు రాఘవేందర్, నరేశ్‌రెడ్డి, మోహన్, లింబాద్రి, దశరథ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

సదాశివనగర్: మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో బుధవారం ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 2018 సంవత్సరానికి చెందిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌సీ, ఎస్‌టీ ఉపాధ్యాయ సంఘం బాలయ్య, ప్రధాన కార్యదర్శి శేఖర్, చింతల లింగం, పుల్యానాయక్ పాల్గొన్నారు.

Zone Guide

ఉద్యోగ అవకాశాలు..

లింగంపేట: నిరుద్యోగ యువతీ, యువకులకు డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీ సంస్థలో పనిచేయుటకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఏపీఎం శ్రీనివాస్ తెలిపారు. సెల్ఫ్ మేనేజ్‌మెంట్ ట్రైనీ హైదరాబాదులో ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ కోర్సుల్లో 60 శాతం మార్కులతో పాసై ఉండాలన్నారు. 2017లో ఉత్తీర్ణులైన వారు అర్హులని ఆయన పేర్కొన్నారు. 1.1.1998 నుండి 25.1.2000 మధ్య జన్మించి ఉండాలన్నారు. ఈ నెల 4న ఉదయం 9 గంటలకు కరీంనగర్‌లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు.

పనులు వేగవంతం చేయాలి



ఎల్లారెడ్డి: కిచెన్‌షెడ్ నిర్మాణం పనులను వేగవంతం చేయాలని ఎంఈవో వెంకటేశం అన్నారు. బుధవారం మోడల్ స్కూల్‌లో జరుగుతున్న కిచెన్ షెడ్ నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. 13 పాఠశాలలకు కిచెన్ షెడ్లు మంజూరయ్యాయని ఆయన అన్నారు. వీటిలో 11 కిచెన్ షెడ్లు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. ఆయనవెంట ప్రిన్సిపాల్ సాయిబాబా తదితరులు ఉన్నారు.

జీపీ పనులు ప్రారంభం

లింగంపేట: మండల కేంద్రంలో జీపీ నిర్మాణం పనులను బుధవారం సర్పంచ్ అఫ్రోజ్ ప్రారంభించారు.భవనం కోసం రూ.13 లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు. పాతభవనం శిథిలావస్థకు చేరడంతో కూల్చివేసి అదే స్థానంలో నూతన భవనం నిర్మిస్తున్నట్లుపేర్కొన్నారు.

ఇంటర్వ్యూ

శ్రీధర్, జీపీ కార్యదర్శి
పోతంగల్
అంశం : జీపీ సమస్యలు



గాంధారి:

- గ్రామ పంచాయతీ పరిధిలో జనాభా ఎంత?
- గ్రామ పంచాయతీ పరిధిలో 4620 మంది జనాభా ఉంది.
- తాగునీటి వసతి ఎలా ఉంది?
- ప్రస్తుతానికి తాగునీటి వసతి బాగానే ఉంది. వేసవిలో ఎస్సీ కాలనీ బోరు బావులు ఎత్తిపోయి ఇబ్బంది ఎదురవుతుంది.
- పంచాయతీ పరిధిలో ఎన్ని వాటర్ ట్యాంకులున్నాయి?
- పంచాయతీ పరిధిలో ఐదు వాటర్ ట్యాంకులున్నాయి.
- ట్యాంకుల్లో బ్లీచింగ్ చేస్తున్నారా?
- అన్ని ట్యాంకుల్లో బ్లీచింగ్ చేస్తున్నాము. ముగ్గురు వాటర్ మెన్‌లున్నారు. అందరికీ బ్లీచింగ్ పౌడర్ ఇచ్చాం.
- అన్ని వీదుల్లో మురికికాలువలు, సీసీ రోడ్లులున్నాయా?
- లేదు. మురికి కాలువలు, సీసీ రోడ్లు అన్ని వీధుల్లో లేవు.
- పంచాయతీ పరిధిలో ఎన్ని వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉన్నది?
- పంచాయతీ పరిదిలో 492 మరుగు దొడ్లు నిర్మించాల్సి ఉన్నది. అందులో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో 167, ఎస్‌బీఎం పథకంలో 325 మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉన్నది.
- నిర్మాణాలు పూర్తయ్యాయా?
- కొన్ని మరుగుదొడ్లు నిర్మాణాలు పూర్తయ్యాయి. మరికొన్ని నిర్మాణాల్లో ఉన్నాయి.
- వంద శాతం నిర్మాణాలు ఎప్పటి వరకు పూర్తి చేస్తారు?
- ఈ నెల 26 వరకు నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. అప్పటి వరకు పూర్తి చేస్తాం.

సర్కారు స్కూళ్లకు ఇంటర్నెట్


■ కామారెడ్డి జిల్లాలో 191 బడుల ఎంపిక ■ మెరుగైన విద్యాబోధనకు అవకాశం ■ తీరనున్న వివరాల నమోదు సమస్య



బీర్కూర్: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పటికే డిజిటల్ క్లాసులను ప్రారంభించిన రాష్ట్రం ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి ఉచిత ఇంటర్నెట్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. దీంట్లో భాగంగా ఎంపిక చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు జియో నెట్‌వర్క్‌కు సంబంధించిన ఫ్రీ వైఫై సేవలను అందుబాటులోకి తెచ్చింది. జిల్లా విద్యాశాఖ అధికారులు ఆయా పాఠశాలలకు పంపిణీ చేయడానికి గాను జియోసిమ్, వైఫై రూటర్లను మండల విద్యావనరుల కేంద్రాలకు చేరవేశారు. దీంతో పాఠశాలలో ఆధునిక విద్యాబోధన అందుబాటులో రావడంతో పాటు ఉపాధ్యాయులకు పనిభారం తప్పనుంది.

జిల్లాలో 191 పాఠశాలలకు..

కామారెడ్డి జిల్లాలోని 19 మండలాల్లో మొత్తం 732 ప్రాథమిక పాఠశాలలు, 222 ప్రాథమికోన్నత పాఠశాలలు, 302 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటితో పాటు 6 మోడల్ స్కూళ్లు, 19 కేజీబీవీలు ఉన్నాయి. అయితే మొదటి విడతగా జిల్లాలోని 302 ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య ఆధారంగా 191 పాఠశాలలను ఎంపిక చేశారు. రూ. 2 వేల విలువైన వైఫై యంత్రాలు డీఈవో కార్యాలయం నుంచి ఎంఈవో కార్యాలయాలకు చేరాయి.


ఎంఈవో ఆఫీసులో రూటర్ బాక్సులు

వివరాలన్నీ ఇంటర్నెట్‌లో నిక్షిప్తం

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్ సేవలతో పాలన సులభం కానుంది. వివరాలన్నీ ఇంటర్నెట్‌లో నిక్షిప్తం చేయనున్నారు. పాఠశాలల్లో బోగస్ విద్యార్థుల గుర్తింపునకు విద్యాశాఖ చైల్డ్ ఇన్‌ఫో, శాలసిద్ధి, కులగణన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తోంది. విద్యార్థుల ఆధార్, సమగ్ర కుటుంబ సమాచారం నమోదు చేయడంలో ప్రధానోపాధ్యాయులు వ్యయప్రయాసలకు గురవుతున్నారు. పాఠశాలల్లో ఇంటర్నెట్ లేకపోవడంతో ప్రయివేట్ ఇంటర్నెట్ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో పనిభారం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయుల జీతభత్యాలు, శిక్షణ తరగతులు, ఫలితాలు, ఇతర ఫైళ్లు ఉన్నతాధికారులకు పంపడంలో ఎన్నో సమస్యలను అధికారులు ఎదుర్కొంటున్నారు. జియో వైఫైతో వీటన్నింటికి పరిష్కారం లభించనుంది.

ఇక డిజిటల్ తరగతులు

గతంలో డిజిటల్ తరగతులు ప్రారంభించినప్పటికీ ఇంటర్నెట్ కనెక్షన్ లేకపోవడంతో ఆశించిన మేరకు విద్యాబోధన జరగలేదు. డీటీహెచ్ ద్వారా మన టీవీ ద్వారా బోధన అందించడంతో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ప్రతి ఒక్కరికి డిజిటల్ ద్వారా బోధన అందించాలనే సదుద్దేశంతో స్కూళ్లలో ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉచిత ఇంటర్నెట్‌తో విద్యార్థులకు డిజిటల్ తరగతులు మరింత చేరువకానున్నాయి. ప్రధానోపాధ్యాయుడు కార్యాలయ నిర్వాహణతో పాటు, ఉపాధ్యాయులు అవసరమైన విద్యా సమాచారం కోసం సెల్‌ఫోన్ ద్వారా ఇంటర్నెట్ సేవలను వినియోగించుకోవచ్చు. నిరంతరం సమగ్ర మూల్యాంకనంలో భాగంగా విద్యార్థులు పరికరాలు, ప్రాజెక్టులు రూపొందించవచ్చు.

గ్రామీణ విద్యార్థులకు వరం



ప్రభుత్వ పాఠశాలలో ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరంలా మారనుంది. పట్టణ ప్రాంత విద్యార్థులతో పోటీగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆధునిక విద్యను అందిపుచ్చుకుంటారు. ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం.

–నాగేశ్వరరావు, ఇన్‌చార్జి మండల విద్యాధికారి, బీర్కూర్

తొలివిడతగా 191 పాఠశాలల్లో..



ప్రభుత్వం తొలి విడతగా జిల్లాలోని 191 పాఠశాలలకు ఉచిత జియో నెట్‌వర్క్‌ను అందుబాటులోకి తెస్తోంది. జియో సిమ్, రూటర్లను మండల విద్యావనరుల కేంద్రాలకు చేరవేశాం. జనవరి మొదటి వారం నుంచి సేవలు అందుబాటులోకి వస్తాయి. ప్రభుత్వ సర్క్యులర్‌లు, ఇతర విద్యాశాఖ సమాచారాన్ని ఇక క్షణాల్లో సర్క్యులేట్ చేసుకునే అవకాశం కలుగుతుంది.

– మదన్‌మోహన్, జిల్లావిద్యాశాఖాధికారి, కామారెడ్డి

అంధుల ఆశాదీపం 'బ్రెయిలీ'



నేడు ప్రపంచ బ్రెయిలీ లిపి దినోత్సవం

కామారెడ్డిటౌన్: అంధులకు అక్షరాలు అందించిన మహనీయుడు లూయీ బ్రెయిలీ. తను చదువుకునేందుకు ఎదుర్కొన్న ఇబ్బందులు మరొకరు ఎదుర్కోవద్దనే ఉద్దేశంతో అంధుల కోసం లిపిని కనుగొన్నాడు. చూపు కనబడకున్నా చేతివేళ్లతో తాకుతూ స్పర్శ కలిగే, రాయగలిగే విధంగా అర్థమయ్యేరీతిలో ఒక భాషను కనుగొని ఎంతో మంది అంధులు చదువుకునేందుకు కృషిచేశాడు. 1809 జనవరి 4న పారిస్‌లోని క్రూవే గ్రామంలో జన్మించారు. అందుకే నేడు ప్రపంచ బ్రెయిలీ దినోత్సవంగా జరుపుకుంటారు. అంధులకు అర్థమయ్యేలా ప్రత్యేకమైన భాషను రూపొందించి అందించిన విద్యావేత్త, సృష్టికర్త జయంతిని జరుపుకుంటారు. లూయీ బ్రెయిలీ తన 4వ యేటా ప్రమాదానికి గురై అంధుడయ్యారు. పారిస్‌లోని వాలైంటైన్ అంధుల పాఠశాలకు చదువుకోడానికి వెళ్లి అక్కడ అప్పటికే అమలులో ఉన్న 'లైన్ టైపు' పద్ధతిలో చదువుకుని 17 సంవత్సరాల వయస్సులో అసాధారణ ప్రతిభతో అదే పాఠశాలకు ప్రొఫెసర్‌గా నియమించబడ్డారు. పగలు విద్యార్థులకు బోధిస్తూ రాత్రులు అంధులు తేలికగా చదవగలిగే, రాయగలిగే భాషను కనుగొన్నారు. ఈ లిపి భాషలో నున్నగా కాకుండా చుక్కలు చుక్కలుగా వుండాలని భావించి గీతగా కాకుండా చుక్కలుగా వెంటే తేలికగా అర్థం చేసుకోవచ్చని నిశ్చయానికి వచ్చి ఆ భాషను తయారు చేసిన ఘనత బ్రెయిలీకి దక్కింది. అవసరమైన రీతిలో వాటిని పేర్చుతూ అక్షరాలను, పదాలను, అంకెలను సంగీత చిహ్నాలను రూపొందించారు. ఈ నిరంతర శ్రమ వల్ల క్షయ వ్యాధికి గురై 1852 జనవరి 6న మరణించారు. ఆయన కనుగొన్న లిపిలో ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది అంధులు చదువుకోగలుగుతున్నారు. మన మొబైల్స్, కాలిక్యులేటర్స్, ఏటీఎంలు ఇలా ఎన్నో వస్తువులపై బ్రెయిలీ లిపి ఉండడం మనం గమనిస్తాం. అంధుల కోసం ఆయన చేసిన కృషిని ఎన్నటికీ మరువలేం.



సంతసం

■ ఆత్మీయతను పంచే అంగళ్లు!
■ ఆధునిక కాలంలోనూ తగ్గని ఆదరణ
■ కూరగాయలు, నిత్యావసరాల కొనుగోళ్లు
■ బాసాన్ల నుంచి బట్టల దాకా అమ్మకాలు

రవాణా సౌకర్యాలు అంతగా లేని రోజుల్లో చాలా మంది అంగళ్లకు వెళితే తమవారు కలుస్తారని అంగడి కోసం ఎదురుచూసేవాళ్లు. అంగట్లో తమ వారి కోసం కళ్లు వెతుకులాడేవి. కనిపించగానే పరుగున దగ్గరికి వెళ్లి ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు తెలుసుకునేవారు. చాలా రోజులకు కనిపిస్తే కంటతడి కూడా పెట్టేవాళ్లు. అందుకే అంగళ్లలో ఆత్మీయత కనిపిస్తుందని చెప్పేవారు. అయితే యాంత్రిక జీవనం, ఆధునికత చొచ్చుకు వచ్చిన తరువాత ఊరూరా సూపర్‌మార్కెట్‌లు, షాపింగ్‌మాల్స్ వస్తున్న రోజులివి. ఇంతటి ఆధునిక వెలుగుల మధ్యన 'అంగళ్లు' కనుమరుగవుతాయని అందరూ అనుకుంటారు. కానీ జిల్లాలో అంగళ్లకు ఏమాత్రం ఆదరణ తగ్గలేదు. ఇందుకు ఉదాహరణ కామారెడ్డి జిల్లాలో మారుమూలన ఉన్న 'పిట్లం' మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం సాగే అంగడి. అక్కడ కూరగాయల నుంచి నిత్యావసరాలదాకా అన్ని వస్తువులు దొరుకుతున్నాయి. స్టీల్ సామాగ్రి నుంచి కట్టుకునే బట్టల దాకా, కోళ్లు, గొర్రెలు, మేకలే కాదు చేపలు, ఎండు చేపలు, రొయ్యలు కూడా ఆ మార్కెట్‌లో అమ్ముతున్నారు. ఇంటి అవసరాలకు కావాల్సిన ప్రతి వస్తువు అక్కడ లభ్యమవుతాయి.

-సాక్షి, కామారెడ్డి:



అంగడికి దశాబ్దాల చరిత్ర

పిట్లం అంగడికి దశాబ్దాల చరిత్ర ఉంది. ఇక్కడ దొరకని వస్తువంటూ ఏదీ ఉండదు. పప్పులు పెద్దఎత్తున విక్రయిస్తారు. పిట్లం, జుక్కల్, నిజాంసాగర్ మండలాల నుంచే కాక సంగారెడ్డి జిల్లాలోని కంగ్టి, కల్హేర్ తదితర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు పిట్లం అంగడికి వస్తారు. ప్రతి అంగడి రోజు దాదాపు 10 వేల నుంచి 15 వేల మంది ప్రజలు వస్తారని అంచనా. ఉదయం పది గంటల నుంచే రాకపోకలు మొదలై చీకటి పడేదాక అంగడి కొనసాగుతోంది. ఇక్కడ అంగట్లో కొనుగోలు చేసే వస్తువులకే కాక, దుకాణాలు, హోటళ్లకూ మంచి గిరాకీ ఉంటోంది. రావడానికి, పోవడానికి గ్రామీణ ప్రాంతాలకు సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఆటోల్లోనే ఎక్కువగా వస్తుంటారు. కొన్ని గ్రామాలకు జీపులు నడుస్తాయి. రాకపోకలకు ఇబ్బంది ఉన్నప్పటికీ అంగడికి వెళ్లిరావడానికి మాత్రం తప్పకుండా ఆ రోజును కేటాయించుకుంటారు. దీంతో అంగడికి ఆదరణ ఏమాత్రం తగ్గలేదు.

పిట్లం అంగట్లో ఎక్కడ చూసినా గుంపులుగా కూర్చుని మాట్లాడుకుంటుంటే వాళ్లంతా ఇతర గ్రామాలకు చెందిన వారని, తమ ఆత్మీయులు కలవడంతో వారితో ఆనందాన్ని పంచుకుంటున్నారని స్పష్టమైంది. పూర్వకాలంలోలాగే ఆధునిక కాలంలోనూ ప్రజలు అంగట్లో తమ వారు కనిపిస్తే చాలు వారితో ముచ్చట్లలో మునిగిపోతున్నారు. వాళ్లతో కలిసి చాయ్ తాగడమో, బజ్జీలు కొనుక్కుని తింటూ ముచ్చటించుకోవడమో చేస్తుండడం కనిపిస్తుంటుంది.

అన్ని వస్తువులు అంగట్లోనే..

ఇంటికి అవసరమైన అన్ని వస్తువులు చాలా మంది అంగట్లోనే కొనుగోలు చేస్తుంటారు. ఉప్పు, పప్పులు, నూనె లు, సబ్బులు, చెప్పులు, బట్టలు, కూరగాయలు.. ఇలా ఒక్కటేమిటి మనిషి తన అవసరాలకు కావాల్సిన అన్ని వస్తువులను అక్కడే కొనడం ఆనవాయితీగా వస్తోంది. అంగడికి కొందరైతే దాదాపు 40 ఏళ్లుగా వస్తున్నట్లు చెబుతున్నారు. కొందరు తనకు బుద్ధితెలియని వయస్సు నుం చి తల్లిదండ్రులతో కలిసి అంగడికి వచ్చేవాళ్లమంటున్నా రు. వంట పాత్రలు కూడా అక్కడ అమ్ముతున్నారు. లేడీస్ ఎంపోరియంలకు వెళ్లే అవసరం లేకుండా బొట్టుబిల్లలు, దువ్వెనల నుంచి పౌడర్లు ఇలా అన్ని కాస్మోటిక్ వస్తువులు కూడా అక్కడ లభ్యమవుతున్నాయి. అంగట్లో తినుబండారాలు కూడా అమ్ముతారు. ఇంటికి వెళ్లేటపుడు పిల్లలకు మిరపకాయ బజ్జీలు, జిలేబీ వంటివి తీసుకెళ్తుంటారు.

వసతులే సమస్య

అంగడికి సరైన వసతులు లేకపోవడమే పెద్ద సమస్య. పిట్లం మం డల కేంద్రంలోని ప్రధాన రోడ్లపైనే అంగడి సా గుతోంది. రోడ్లపై ఇరువైపులా అమ్మేవాళ్లు కూర్చుంటారు. నాలుగైదు రోడ్లలో దారిపొడవునా విక్రయిస్తారు. కొద్ది స్థలం మాత్రమే అంగడికి ఉంది. మిగ తా షాపులన్నీ రోడ్లపైనే ఉంటాయి. రోడ్లపై జనంతో నడవడానికి కూడా ఇ బ్బందికరంగా ఉంటుంది. అంగడికి సరిపడా స్థలం కేటాయిస్తే అంగళ్లకు మరింత ఆదరణ పెరిగే అవకాశం ఉంది.

అంగట్లో ఆత్మీయుల ముచ్చట్లు



చెప్పల అమ్మకాలు


షర్ట్ సైజును చూసుకుంటున్న యువకుడు


చింతపండు విక్రయిస్తున్న వ్యాపారి

ఇరవై ఏండ్ల సంది వస్తున్న..



కూరగాయలు, పప్పుదినుసులు అన్నీ అంగట్లనే కొంటం. నేనైతే ఇరవై ఏండ్ల సంది అంగడికి వస్తున్న. ప్రతివారం అంగడికి వచ్చి వారం దినాల మందం సామాన్లు కొంటం. ఏదన్న పని ఉంటే తప్ప ప్రతి వారం అంగడికి వస్తున్న. ఈడ అంగట్ల అన్ని దొరుకుతయి. మాకు అంగట్ల కొనడమే ఇష్టం. అందుకే ప్రతి వస్తువు ఈడనే కొంటున్నం. ఏ ఇబ్బంది లేదు.

–సాయవ్వ, మొగులూరు

అన్ని వస్తువులు దొర్కుతయి



అంగడికి అస్తే అన్ని సామాన్లు దొర్కుతయి. ధరలు కూడా తక్కువగ ఉంటయి. గందుకే అంగడికి వస్తుంటం. నేను ఏండ్ల సంది వస్తున్న. పప్పులు, కూరగాయలు, ఇంకా ఇంటికి అవసరం ఉన్న అన్ని సామాన్లు ఈడనే కొంటున్నం. మాకైతే మంచిగనే అనిపిస్తది. సుట్టాలు మస్తుమంది కలుస్తరు. ఆళ్లతో మాట్లాడుతం. అందుకే ప్రతీ అంగడికి వస్తున్న.

–శంకర్, కంబాపూర్

నలభై ఏండ్ల సంది..



పిట్లం అంగడికి నలభై ఏండ్ల సంది వస్తున్న. కూరగాయలు, అల్లమెల్లిగడ్డ, పప్పులు, బియ్యం, జొన్నలు కూడా ఈడనే కొంటున్నం. అంగడంగడికీ వస్తుంట. ఏదన్న పని ఉంటే ఇంట్ల ఎవలన్న వస్తరు. అంగడిల వారం, పది దినాల మందం కూరగాయలు, సామాన్లు కొనుక్కని పోతం. అంగడికి అస్తే గంట రెండు గంటలు తిరిగి అన్ని సామాన్లు కొనుక్కుంటం.

–భూమవ్వ, మెగులూరు

ఆకుకూరలు అమ్ముతున్న



మా ఊళ్లె అందరం ఆకు కూరలు పండిస్తం. ప్రతీ అంగడికి ఆకు కూరలు తీసుకువచ్చి అమ్ముతం. నేను 24 ఏండ్ల సంది వస్తున్న. ప్రతి అంగడి రోజు ఆకుకూరలు తీసువస్త. ఇంతకుముందు కన్నా ఇప్పుడు ఆకు కూరలు ఎక్కువగా అమ్ముడుపోతున్నయి. పబ్లిక్ గూడ అంగడికి ఎక్కువగనే అస్తున్నరు. ధరలు పెరుగుతయి, తగ్గుతయి గని పబ్లికైతే వస్తున్నరు.

–గంగారాం, రైతు, వాజిద్‌నగర్

వారంల నాలుగు అంగళ్లు తిరుగుత



వారంల నాలుగు రోజులు అంగళ్లు తిరుగుత. పిట్లం అంగడికైతే ఏండ్ల సంది వస్తున్న. నా చిన్ననాటి నుంచి అంగడికి వచ్చి అమ్ముతున్నం. చాతనైనన్ని రోజులు దందా చేస్త. దందా నడిచినన్ని రోజులు అంగడికి వస్తా. పిట్లం అంగడి మంచిగ అనిపిస్తది. మస్తు జనాలు అస్తరు. ఈడ అన్ని రకాల వస్తువులు, కూరగాయలు దొరుకుతయి. అచ్చెటోల్లు యాడాదియాడాదికి పెరుగుతున్రు.

–సాజిద్, వ్యాపారి, జుక్కల్

ముప్పై ఏండ్ల సంది..



ఒక్కొక్కసారి ఇద్దరం అంగడికి అస్తం. ఒక్కొక్కపారి ఒకళ్లమే అస్తం. ఇంటికి అవసరమున్న సామాన్లన్నీ ఈడనే కొంటం. పండుగలు, పబ్బాలకు, లగ్గాలకు కూడ అన్ని అంగట్లనే కొంటం. ముప్పై ఏండ్ల సంది అంగడికి వస్తున్నం. మాకు అంగడి వస్తుందంటే పైసలు తయారు జేసుకుంటం. అంగడి రోజు ఏ పని వెట్టుకోం. ఆ దినం పొద్దుగల్ల ఇంత తిని పిట్లంకు చేరుకుని అన్ని కొనుక్కుంటం.

–సాయిలు, రామవ్వ, కంబాపూర్


పిట్లం అంగడిలో కూరగాయలు కొంటున్న ప్రజలు